REGD. No. M. 5441 ABHISARIKA SEPTEMBER 1949

రుచికరమైన పదార్థాలు!

నేతితో తయారు కాబడినవి!

మీ తృప్తే ఆశయంగా నడుపబడే

గోకుల్ భవన్

తెనాలి

(మార్కెట్ గుడి వద్ద)

బ్రాహ్మణ కాఫీ అండ్ భోజన హోటల్


★

తమ ఆదరాభిమానాలకు ఎదురుచూస్తోంది.

ఒక్కసారి దయచేస్తే మీకే తెలుస్తుంది.

WRAPPER PRINTED AT THE B. N. K. PRESS, MADRAS-1








## ఈ సంచికలో

హావలాక్ ఎల్లీస్, కేరా, నూర్యారావు, గిరి, చౌడేశ్వరీదేవి
పి. శ్రీనివాసరావు, మేరీస్టాప్స్, గిరీంద్రశేఖర్ బోస్,
మొదలైనవారి రచనలూ, సందేహాలకు సమాధానాలూ,
విన్నారా, మొదలైన వైజ్ఞానిక విషయాలూ,
ఎన్నో బొమ్మలూ, అవి, ఇవీ
ఇంకా ఎన్నో !


శరత్ చంద్రుని

# శ్రీకాంత



శ్రీకాంత—శరత్ బాబు రచన
లోకంలోని అనేక భాషల్లోకి
అనువదించబడ్డ నవల.

మూలంలోని నాలుగు భాగాలూ
ఒకే పుస్తక రూపాన—
అందమైన ముద్రణతో—
చక్కని లింప్ బౌండుతో—
పదిరూపాయలు.

## సవిత : శరత్ నవల

360 పేజీలు మూడు రూపాయలు.

ఒక కాపీ శ్రీకాంత కొన్నవారికి సవిత
ఒక కాపీ ఉచితంగా అన్నిఖర్చులూ
భరించి పంపుతాం.

శరత్ ఇతర రచనలూ, యువ ప్రచురణలూ, ధనికొండ, చక్రపాణి, చలం, కుటుంబరావు మొదలైనవారి రచనలూ మావద్ద దొరుకుతవి. పుస్తకవిక్రేతలకూ, లైబ్రరీలకు మంచి కమీషన్.

నేడే మా పెద్ద క్యాటలాగుకు రాయండి.

శేషు అండ్ కో., తెనాలి

# అభిసారిక

సచిత్ర విచిత్ర మాస పత్రిక.

... సంపాదకుడు: ధనికొండ హనుమంతరావు ...

సెప్టెంబరు 49

సంపుటి 1 | ~~ఆగష్టు~~ 1949 | సంచిక 3


మీ అందరి సహకారంవల్లా పత్రిక దిగ్విజయంగా సాగుతోందనీ, ఇకముందుకూడా మీ యీ ఆదరణతో వృద్ధిలోకి వస్తుందనీ నమ్ముతున్నాం.

మీరు కార్యాలయానికి రాసే ఉత్తరాల్లో మీపూర్తి చిరునామాను ఇవ్వవలసిన బాధ్యతను మరిచి పోకండి. చిరునామాలు లేని ఉత్తరాలకు చెత్తబుట్టే తగినస్థానం.

బరోడానుంచి ఒకానొక పాఠకుడు ఆగష్టు సంచికలోని 'సందేహాలకు సమాధానాలు' శీర్షికలోని 3-వ ప్రశ్నను గూర్చిన జవాబులో మేము నగ్నత్వాన్ని ప్రబోధిస్తున్నట్టుగా భ్రమిస్తూ ఉత్తరం రాశాడు. పూర్తిచిరునామా ఇవ్వని ఇలాటి ఉత్తరాలను మేము లెక్కచేయము కాని — యీ సందర్భంలో పాఠకులు ఇలాటి పొరపాట్లు ఎందుకు పడ






తారో, బరోడాపాఠకునివలెనే మరెవరన్నా అదేధోరణిలో ఉన్నారేమో ననే అనుమానంతో యీ విషయాన్ని ఇక్కడ ప్రస్తావిస్తున్నాము. నగ్నత్వావలంబనకు దాన్ని ఆచరించే సంఘాలవారు చెప్పేకారణాల్ని సూచించామేకాని, అవి మాస్వంత అభిప్రాయాలుకావు. 61-వ పేజీలోని మూడో పేరా మొదటి వాక్యంవల్ల ఆ కారణాలన్నీ మా అభిప్రాయాలు కావని స్పష్టంగా తెలియటంలేదా? కనుక పాఠకులు ఏ విషయాన్నయినా మాకు రాసేముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించటం మంచిది.

పాఠకుల కోర్కెలన్నీ నెరవేర్చటంకూడా కష్టమే! సైజు పెంచమని ఒకరు రాస్తే, వొద్దని ఇంకోరూ. పెంచేవాడు ఉండాలేకాని దిన పత్రిక సైజుకు మార్చమనేవారు ఉండకపోరు. వీటన్నిటినీమించి ఇక్కడ మాకష్టసుఖాలుకూడా చూసుకోవాల్సి వుంటుంది. కేవలం ప్రతిపాఠకుణ్ణీ మెప్పించటానికి ప్రయత్నిస్తే — ముసలివాడూ, కుర్రవాడూ, గాడిద కథను మేము మరోసారి రుజూ చేయవలసి వుంటుంది. సైజు సంగతి ఎలావున్నా మీకు కావలసిన విషయజ్ఞానం మాత్రం తగ్గదని హామీ ఇస్తున్నాము.

సందేహాలకు సమాధానాలు సాధ్యమైనంతవరకూ బొమ్మలతోనే జవాబులు వేస్తున్నాం. కథలకు బొమ్మలు గీయించటంకన్న ఇలాటి వైజ్ఞానిక విషయాలకే ఎక్కువ ప్రాధాన్యతను ఇవ్వటంవల్ల మీరుకూడా విషయాన్ని అర్థంచేసుకోగలుగుతారని మానమ్మకం. మీరేమంటారు?




[పో]తే స్త్రీ పట్ల ప్రకటించబడవలసిన సిగ్గుతెర అడ్డం ఉండనేవుంది; అందులోనూ అసాధారణ పరిస్థితిలో ఆసిగ్గుమరీ ఎక్కువవుతుంది సిగ్గుకు కారణమైన, ఇతరులతో తాను కలిగించే ఏవగింపుకు తనస్థితి కారణం కాగలదనే స్త్రీనమ్మకంకూడా, ఇక్కడ పనిచేయకపోదు. ఆచార వ్యవహారాలూ, మూఢనమ్మకాలూ, మతైక్యమైన పట్టింపులూ, బహిష్టయిన స్త్రీని దూరంగా ఉంచగలుగుతెవి. పిచ్చిదైన ఆడదాని విషయంలో యీ రకం పట్టింపులేవీ పనిచేయవు కనుక ఆమె తనకుకలిగిన భావాల్ని కలిగినట్లుగా ప్రకటించ గలుగుతుంది. బహిష్టయి మైలకావడం ప్రారంభించినప్పుడు ఆమె కామోద్రేకాన్ని ప్రకటించటం గమనించదగ్గ విషయం.

గిహిరంగ్ ఇలాఅంటాడు: ''ఆరోగ్యవంతురాండ్రయిన యువతుల్లో బహిష్టుసమయంలో కూడా అసామాన్యమైన కామవాంఛే వుంటుంది. కొంతమందిలో అది మైల అయే ఆ 3, 4 రోజులూ వుంటుంది. మరికొంతమందిలో వారి జీవితాంతంవరకూ కూడా ఉండొచ్చు. అలాటి స్త్రీలు ఎంతో ఇబ్బందిగా, విసుగ్గా బాధాకరంగా కనిపిస్తారు. కాలంగడిచేకొద్దీ యీ కామోద్రిక్తత సంఘ నిబంధనలను అనుసరించీ, ఇతర ఇబ్బందులను తలుచుకొంచీ ఇంకో రూపాన బైటపడేందుకు ప్రయత్నిస్తవి. ఇలాటివి సామాన్యంగా బహిష్టుసమయంలో మరీ ఎక్కువగా కనిపిస్తవి. మధ్యలో గర్భం రావుండా వుంటే - ఇలాటి స్త్రీ ప్రవర్తనను మనం నెలనెలా గమనించవొచ్చు. ఆ 3, 4 రోజులూ ఆమె ముక్కోపాన్నీ, విసుగునూ నిరూపిస్తుంటుంది. బహిష్టు సమయంలో మామూలు సమయంలోకన్న ఎక్కువగా శక్తివంతమైన చర్మపు పొరలు ఎక్కువ రక్తంతో నిండి ఉంటవి. అట్టి సమయంలో కలిగే కామవాంఛ తీరే అవకాశం లేనందువల్ల కామోద్రేకం ఎంతగానో పెరిగే అవకాశమన్నా లేకుండా పోతుంది; లే. అసలుకే నాశనమన్నా అవుతుంది. ఇలాటి సమయంలో మూఢనమ్మకాలు ఎక్కువగా పనిచేయటంవల్ల తాత్కాలికంగా ఆ ఉద్రేకాన్ని తొక్కివేసే





పరిస్థితే ఏర్పడుతోంది యీ సమయంలోనే స్త్రీని మైలపడ్డదానిగా, లేక అపరిశుభ్రంగా ఉన్నదానివలె ఆచారం పరిగణించటంవల్ల పురుషుడు ఆమెదగ్గరకు పోవడంకానీ, ఆమె పురుషుణ్ని వాంఛించటంకానీ జరగకుండానే ఆవాంఛ అప్పటి కప్పుడు మరుగుపడ గలుగుతూవుంది.

అనేక అనాగరిక జాతుల్లో బహిష్టుసమయంలో జరిగే సంభోగం పురుషునికి చాలా నష్టదాయకమనే నమ్మకంవుంది. బహిష్టుసమయంలోని సంభోగంవల్ల గర్భం రాదుకనుక, సంతాన నిరోధాన్ని అమలుజరిపే దంపతులు యీ సమయంలోనే తమ కామవాంఛను పూర్తిగా తీర్చుకొనే ఆచారం జర్మనీలోవుందని ప్లాస్ అంటున్నాడు. బహిష్టుసమయంలోజరిగే సంభోగంవల్ల నపుంసకులు, రాక్షస స్వరూపులు అయిన సంతానం కలుగుతుందనే నమ్మకంకూడా లోకంలోని మరికొన్ని భాగాల్లోవుంది.

మరికొంతమంది అభిప్రాయం ఏమిటంటే మొట్టమొదటి సంభోగాన్ని స్త్రీ ఈ సమయంలో జరుపుకుంటే ఆమెకు బాధాకరంగా ఉండదని. యీ సమయంలో స్త్రీ నిస్సహాయంగా ఉండటమేగాక, శరీరకంగా నిరాకరించేస్థితిలో ఉండదుకనుక, పురుషునికి ఇదొక సదవకాశంగా భావించటంకూడా కద్దు. శాస్త్రరీత్యాదీన్ని సమర్థించటం కష్టం; అలాటి సంభోగాన్ని వాంఛించే పురుషుణ్ని పశువుగా మాత్రం చెప్పవొచ్చు. స్టేగియర్ ఇలా అంటున్నాడు. ''ఏంజర్స్ పట్టణంలోని హోటల్ డ్యూకు సరదాగా వొచ్చిపోయే పల్లెటూరిస్త్రీలు బహిష్టుకు ముందుగా ఒకేసారి సంభోగించబడినందువల్ల గర్భవతులు కావటం సర్వసామాన్య విషయంగా తోస్తుంది. ఆరోజు ఒక పండుగ ఐనట్టయితే ఇక వేరే చెప్పవల సిందేముంది?''

బహిష్టుకు ముందుగానూ, తరువాతనూ ఒక్కోకసమయంలో మైల అవుతూన్నపుడూ స్త్రీలో కామోద్రేకం హెచ్చుపెరుగుతుందనే వాంట్లో నిజం లేక పోలేదు. సామాన్య పరిస్థితుల్లో విపరీత మైన కామోద్రేకానికి గురికాని స్త్రీలు కూడా, యీ సమయాల్లో అధికోద్రేకానికి గురికావటం, అది తీరే సహజ విధానం లేకపోవటంవల్ల హస్తప్రయోగాది దురభ్యాసాలకు గురికావటం అతిసామాన్యమై పోయింది. ఇలాటి దురభ్యాసాలకు గురికాని వారి కామోద్రేకం తమకు తాము తెలుసుకోలేనంత తక్కువగానో, లేక కామ సంబంధమైన ఇతరశక్తిహీనస్త్రీకి ఏజబ్బో వుండి వుండటం సామాన్యం.

ఎక్కువమంది శాస్త్రకారులు స్త్రీ బహిష్టుకూ కామోద్రేకానికీ చాలాదగ్గరి సంబంధం వుందనే సిద్ధాంతాన్ని బలపరుస్తున్నారు.

''స్త్రీ బహిష్టు పూర్తయాక ఆమెలో కామోద్రేకం అధిక మవుతుంది'' అంటాడు క్రాఫ్ట్ఎబ్బింగ్.

''బహిష్టుకు ముందూ, బహిష్టు సమయంలోనూ, అది పూర్తయాకా స్త్రీ కామోద్రేకం మిన్నుముట్టుతుంది'' అంటాడు ఏడ్లర్.

కోన్‌మన్ ఇలా అంటాడు. "స్త్రీ బహిష్టు పూర్తయాక సంభోగం ఎన్నుకోతగ్గది. బహిష్టుసమయంలో మైలకావటం కాస్తతగ్గాక, స్త్రీకి అవసరమైతే సంభోగించటం కూడా అవసరం"

గయాట్ ఇలా అంటాడు." స్త్రీ బహిష్టు స్నానం చేశాక మొదటి 8 రోజులూ కామోద్రిక్తతను నిరూపిస్తుంది."

హారీకాంప్ బెల్ ఇలా అంటాడు. "లండన్ ఆసుపత్రిలో రోగులుగావున్న పాటకపు జనంలోని స్త్రీలలో కామోద్రేకం ఎప్పుడు ఎక్కువగా ఉంటుందనే విషయాన్ని పరిశోధించాను. ఆ స్త్రీలభర్తల్ని అడిగే ప్రశ్నల్ని బట్టి తేలిన విషయం బహిష్టుకు ముందూ, బహిష్టు తరువాతా వారిలోని కామోద్రేకం ఎక్కువగా కనిపించిందని. మరి కొంతమందిలో మైలఅవుతూన్నప్పుడు యీఉద్రేకం గమనించ తగివుంది. మూడో వంతు స్త్రీలలో మాత్రమే ఇలాంటిదేమీ కనిపించదు. ఇక్కడ వొకవిషయాన్ని మనం గుర్తుంచు కోవాలి. వారందరూ పాటకపు జనం కనుక అంత పరీక్షగా యీ విషయాల్ని గ్రహించి ఉండరు. మిగతా రెండువంతుల జనంలోనూ, బహిష్టుకు ముందు ముగ్గురు స్త్రీలు కామోద్రిక్తతను నిరూపిస్తే, బహిష్టు తరువాత ఇద్దరు స్త్రీలు మోహావేశాన్ని నిరూపించారు. దీన్నిబట్టి స్త్రీ కామానికీ బహిష్టుకూ చాలాదగ్గరి సంబంధంవుందని మనం నమ్మవొచ్చు"

పై విషయాలకు విరుద్ధంగా లేడీడాక్టర్ మేరీపుట్‌మన్ ఇలా అంటోంది. "స్త్రీ బహిష్టుకూ ఆమెలో కలిగే కామోద్రిక్తతకూ, సంబంధమేమీ లేదు" యీ అభిప్రాయాన్ని బలపరుస్తూ లేడీ డాక్టర్ ఎలిజబెత్ బ్లాక్‌వెల్ ఇలా అంటోంది "పురుషుడికి కామోద్రేకాన్ని రెచ్చగొట్టే కలలు వొచ్చి ఇంద్రియస్ఖలనమవటం వల్ల కలిగే సౌఖ్యం లాటిది, ఎంతో బరువు తన మీదినుంచి దిగిపోయినట్టుగా కలిగే భావంలాటిదే- స్త్రీ బహిష్టయినప్పుడు కలుగుతుంది. ఎంతోకామం తీరి హాయిగా వుంటుంది. అందుకనే స్త్రీ యీసమయంలో సంభోగానికి విరుద్ధభావాన్ని ప్రకటిస్తుంది."

యీ పై రెండు అభిప్రాయాలూ బలపరిచేందుకు తగినన్ని పరిశోధనలు లేవు. అందుకని ఇవి శాస్త్రప్రామాణిక మైనవి కావు.

స్త్రీలకు బహిష్టు వలెనే పురుషులకూ-డా అలాటిదే ఏదన్నా వుందా ? యీ విషయం మీద కొన్ని శతాబ్దాలుగా అనేకమంది పరిశోధనలు జరిపి అలాటిది ఉన్నదనే విషయాన్ని నిశ్చయపరచారు. ప్రతినెలా ఒకేకాలమానంలో శారీరకమైచి మార్పులు పురుషుల్లోకూడా రావటాన్ని చాలామంది గుర్తించక పోలేదు.

ఐతే మొదటినుంచీ పురుషులు యీ విషయమై తగిన శ్రద్ధను వహించి గమనించి వుండలేదు. దీన్ని నిరూపించేందుకు లేక ప్రతిఘటించేందుకు మాత్రమే నిరాధారమైన కొన్ని చిహ్నాల్ని మాత్రమే పరీక్షిస్తూ వచ్చారు. సౌరమానాన్ని అనుసరింది





యీ శారీరక మార్పు ఉంటుందనీ, లోకచుక్కల్ని అనుసరించికూడా ఇది సంభవిస్తూంటుందనీ, నమ్మేవారు. పోతే శారీరకమైనమార్పుల్ని గమనించటంలో నాడికూడా ముఖ్యంగా చూడవలసి వుంటుది. నాడిని పరీక్షించటం 1450 వరకూ అమల్లోకిరాలేదు.

సుమారు 80 యేళ్ళక్రితం లేకాక్ అనే ఆయన శరీరంలో కలిగే వ్యాధులకు చికిత్స చేయవలసి వొస్తే శరీరంలో ఏదో శాస్త్రానికి అందని ఒక అపూర్వశక్తి వల్ల కలిగే మార్పుల్ని గమనించనిదే పరిపూర్ణమైన చికిత్స కష్టసాధ్యమనే విషయాన్ని వెల్లడి చేశాడు. మరీ లైంగికంగా చూస్తే యీ అంతశ్శక్తి ఒక విధమైన కామకళను హెచ్చుతగ్గుల్లో సూచిస్తూంటుందనేది గమనించవొచ్చు. దీన్ని నిరూపించేందుకు తగినంత బలమైన ఆధారాలు లేకపోయినా యీకిందివి కొంతవరకన్నా అంగీకారం కాకపోవు.

శాంక్టోరియస్ అనే ఇటలీ శరీరశాస్త్రజ్ఞుడు ప్రస్తుతం నవ్య ప్రపంచంలో వున్న అనేకరకాల వైద్య పద్ధతుల్ని కనిపెట్టడానికి పునాది వేశాడు. వివిధ శరీర భాగాలలో వున్న తేడాను యీ పనిముట్లు చెప్పగలవు. అతనే పురుషుడిలోకూడా ఒకనిశ్చిత కాలంలో లైంగికమైన మార్పులు ఉన్నవనే అభిప్రాయాన్ని సూచించిన వారిలో ప్రథముడని చెప్పవొచ్చు. అతను శరీరతూకానికీ, శరీరం విడిచిపెట్టే నిరుపయోగమైన పదార్థాలకూ గల సంబంధాన్ని జాగర్తగా పరీక్షించాడు. ప్రతినెలా పురుషునిలో ఒకటి రెండు పౌనుల బరువు అధికం కావటం, ఆసమయంలోనే ఎక్కువగా అల్పాచమానం కావటం, యీస్థితికి ముందుగా ఎక్కువ బడలికా శరీరభారం కనిపించటాన్ని అతను కనిపెట్టాడు. ఇది ప్రతినెలా జరగటం ఇందులోని విశేషం.

గాల్ అనే ఇంకో పురాతన శరీరశాస్త్రవేత్తకూడా ఇదేవిధమైన మాసఫలితాలు పురుషులపట్ల ఉన్నవనే విషయాన్ని ధృఢపరిచాడు. ఇది మంచి ఆరోగ్యవంతుల్లోకన్న నరాల బలహీనత్వంతో ఉన్న వారిపట్ల స్పష్టంగా తెలుస్తుందనీ, ఆ సమయంలో ముఖవర్చస్సులోనే మార్పురావటం, మందకొడిగా ఉండటం, కష్టంతో ఊపిరిపీల్చటం, అజీర్తిగా ఉండటం, అల్పాచమానంలో మార్పు కనిపించటం, విసుగ్గానూ కోపంగానూ ఉండటం గమనించవచ్చని ఆయన అన్నాడు. ఆస్థితిలో ఉన్నవాడికి చప్పన అభిప్రాయాలు కలగకపోవటం, మెదడు చురుకుగా పనిచేయకపోవటం, దిగులుగా విచారంగా ఉండటం, ఏదో మతిచాంచల్యాన్ని రూపించటం కలుగుతవి. యీస్థితి కొద్దిరోజులే వుంటుంది.

స్టీఫెన్‌సన్ అనే ఇంకో ఆయన యీవిధమైన బహిష్టులాటిది పురుషులకూ-డా వుందనీ, ఇది నెలనెలా వొస్తూంటుందనీ, ఇది శరీరంలోని జీవధాతువుల పరిణామ విశేషమని ధృఢపరిచాడు.

శాంక్టోరియస్ తన పరిశోధనా ఫలితాల్నీ, వివరాల్నీ వ్రాత పూర్వకంగా ఉంచలేదు. కెయిల్ అనే ఆంగ్లవైద్యుడు మాత్రం ఒకసంవత్సరంపాటు (1718) ఉద

యానా, సాయంత్రమూ శరీర తూకాన్ని వివరంగా రాసిపెట్టాడు. సుమారుగా నెల కొకసారి శరీరతూకం ఎక్కువటమంటూ వుంది; కాని ఇది ఒకే నిర్ణీతకాలంలో జరిగేదని నిర్ధారణగా చెప్పటం కష్టం. ప్రతినెలా పురుషుని రహస్యాంగం నుంచి కానీ, ఇతర అవయవాలనుంచికానీ రక్తస్రావం కొద్దిగా ఉండటమనేదాన్ని పూర్వీకులూ, ఆధునికులూ కూడా, కొంతమందిలో గమనించారు. ఇది బహిష్టు లాటిదేనని వారి నమ్మకం. ఒక్కోరకం వ్యాధి పురుషుడిలో నెలనెలా కానీ, పక్షంవారిగా కానీ తన ఉధృతాన్ని చూపటాన్ని లేకాక్ అనే ఆయన గమనించాడు; ఇలాటిదే కాకపోయినా ఏదోవొక నిర్ణీతకాలంలో ఉధృతం రావటంకానీ, బాగా తగ్గిరావటం కానీ - ఏదోవిధమైన మార్పును శరీరం సూచించటంకానీ వుందనీ, అది ఒక్కోవ్యక్తి శరీరతత్వంమీద ఆధారపడివుంటుందనీ లేకాక్ సిద్ధీకరించాడు. ఇది చంద్రకళలతో సంబంధాన్ని కలిగి వుంటుందనీ వారాన్ని ప్రమాణంగా తీసుకుంటే అది ఒకభాగంలోనో లేక వారాల లెక్కలోనో సంభవిస్తూంటుందనీ, అంతకన్న బాగా చెప్పవలసివొస్తే ఇలాటిది 3½ రోజుల పరిమితితో ఆలెక్కకు సరిపడేట్టుగా ఉంటుందనీ ఆయన నమ్మాడు.

ఆల్బ్రిచెట్ అనే ఆయన స్త్రీకి బహిష్టు లాటిదే పురుషుడికీ వుందనే సిద్ధాంతాన్ని బలపరుస్తూ యీ కింది కారణాల్ని చెపుతున్నాడు; (1) పురుషులు మూల బీజాలకు సంబంధించిన స్త్రీలు (2) అందరు పురుషుల్లోనూ, ఇతర స్తనజాతి జంతువుల్లోనూ మూల బీజాలకు పోలికవున్న పురుష గర్భాశయం (**Mullers ducts**) వుంటుంది. (3) **Hypospadic**గా వున్న పురుషు లందరూ బహిష్ఠవుతారు. మూల బీజసంబంధమైన బహిష్టు నెలనెలా పురుషుల్లో సంభవిస్తూంటుందనీ, ఇది 3, 4 రోజులు వుంటుందనీ ఆ సమయంలో వారు అల్పాచమానంలో తెల్లపదార్థాన్ని కోల్పోతారనీ ఆయన నమ్మాడు.

డాక్టర్ కాంప్‌బెల్ క్లార్క్ ఇలా అంటాడు :

"పిచ్చి ఆసుపత్రిలో కాపలా దార్లుగా ఉన్న వారిమీద నేను కొన్ని పరిశోధనలు జరిపాను. ఐదువారాలుగా వారి శరీరోష్ణతను గమనించాను. ప్రతినెలా శరీరోష్ణంలో తప్పకుండా గమనించదగ్గంతగా ఉష్ణం అధికమైంది. ఇది 3 రోజుల పాటు వుంటుంది. ఇది నెలకొకసారికానీ, ఐదేసి వారాలకొకసారి కానీ సంభవిస్తూంటుంది. అప్పుడప్పుడు నిర్ణీతకాలంలో కాకుండా, తక్కువ కాలవ్యవధిలోకూడా ఇలాటిది సంభవించటం కద్దుకాని, అది తాత్కాలికంగానే తగ్గిపోతూండేది. ఐతే యీ ఉష్ణాధికానికి లైంగిక సంబంధం వుందనికానీ, అది కామోద్రేకాన్ని సూచిస్తోందనీ కానీ నిర్ధారణగా చెప్పలేను."

హామాండ్ ఇలా అంటాడు : "నా స్నేహితుల్లో కొంతమందిలో నెలనెలా ఏదో అసాధారణతనూ, మార్పునూ నేను గమనించాను. ఇది తలనెప్పి రూపంలోనో అల్పాచమానంలో యూరిక్ ఏసిడ్‌ను ఎక్కువగా పోగొట్టుకోవటం వల్లనో, ఇతర





అసామాన్య దేహచిహ్నాలుగానో ఉంటుంది. ఇది మనం అనుకున్నంత అరుదుగా సంభవించేది మాత్రం కాదు. కొంచెం జాగ్రత్తగా పరీక్షిస్తే ఇది గమనించవొచ్చు"

హారీకాంప్‌బెల్ ఇలా అంటాడు; "పుట్టినది మొదలూ, చనిపొయ్యేవరకూ స్త్రీ పురుషుల్లో ఏదో ఒకానొక అసాధారణత నెలనెలా కనిపిస్తుంది. దీనికీ నాడికీ చాలాదగ్గరి సంబంధంవుంది. బహిష్టు ఇలాటి మార్పునే సూచిస్తుంది; అది ప్రమాదవశాత్తు సంభవించినట్టూ, అందుకనే దానికితగిన శాంతిని మనం కల్పించలేకపోయినట్టూ భావించవొచ్చు".

బహిష్టు తన బాహ్యచిహ్నాన్ని స్త్రీలో ప్రదర్శించకపోయినా, నెలనెలా ఏదోవిధమైన ఇతరమార్పులవల్ల ఇది కనిపిస్తుందనే విషయాన్ని మనం నమ్మగలుగుతే ఇలాటిది పురుషుల్లోకూడా సంభవమనే వాదానికి తగినంత ఆధారం వుంటుంది. ఎయిటియస్ అనే ఆయన గర్భిణీ స్త్రీలోకూడా నెలనెలా బహిష్టులాటి మార్పు జరుగుతూ వుంటుందన్నాడు. బఫన్ అనే ఆధునిక శాస్త్రజ్ఞుడు కూడా యీ విషయాన్ని బలపరుస్తున్నాడు. లేకాక్ కూడా ఇది నిజమేనంటున్నాడు. గర్భంతో ఉన్నందువల్ల బహిష్టు బాహ్యరూపం కనిపించదు అనేదాంట్లో నిజలేందని ఫ్లీయస్ అంటాడు; దీనికి రుజూగా, గర్భంతోఉండికూడా బహిష్టయేస్త్రీలుఉన్నారు; గర్భంతో ఉన్నంతకాలమూ నెలనెలా ఏదోవొక శరీరకమైన మార్పు కనిపించటం, ముక్కుద్వారా రక్తస్రావం ఉండటమూ చాలామందిలో కనిపిస్తుందని చెపుతున్నారు. బియర్డ్ అనే ఆయన గర్భంతోవున్నా ఇలాగే నెలనెలా సంభవించేమార్పుల్ని గమనించి అది గుడ్డలో చుట్టబడ్డ గడియారంవలె లయనుకూడా సూచిస్తుందన్నాడు. స్త్రీకి 60 సంIIలు వచ్చేదాకా ఇలాటి చిహ్నాలే స్పష్టంగా కనిపిస్తవని హారీకాంప్‌బెల్ చెపుతున్నాడు.

పురుషుల్లోకలిగే కామవాంఛ తీవ్రతలాంటిది స్త్రీలో బహిష్టుసమయంలోనో అలాటి ఇతర మార్పులు కలిగేసమయంలోనో ఉన్నదో లేదో పైనచెప్పిన శాస్త్రజ్ఞులు గమనించి ఉండలేదు. బహుశా అది అమాయకత్వం వల్లనో, తెలుసుకునేందుకు తగిన అవకాశంలేకనో నిర్లక్ష్యంగా వొదిలివేయబడి ఉండొచ్చు. ఆధునిక శాస్త్రజ్ఞులు అనేక మంది నెలకొకసారి పురుషుల్లో కామవాంఛ తీవ్రంగాకనిపిస్తుందనీ ఆ సంగతి వారికే తెలియక పోవటంవల్లా తగినంత రాత పూర్వకమైన రికార్డులు లేనందువల్లా, చాలాకాలంగా గుర్తించబడని విషయంగా ఉండిపోయిందనీ నమ్ముతున్నారు.

క్లౌస్టన్ అనే ఆయన నెలనెలా అధికమయే యీ కామోద్రిక్తత పురుషులకు ఉన్నదనే విషయాన్ని ఘంటా పదంగా చెప్పాడు. యీ శరీరకమైన మార్పు సెక్స్ అంగాల్లో తప్పక కనిపించటాన్ని ఆయన గమనించక పోలేదు. 49 సం. ల వయస్సున్న ఒక పిచ్చి పురుషుణ్ని గూర్చి మరికొన్ని పరిశోధనలు జరుపబడినవి. 26 సంవత్సరాలుగా ఆయనకు ప్రతి 4 వారాల వ్యవధిలోనూ మెదడు వొక పెద్ద ఉద్రేకానికి గురికావటం, ఆవిపరీత పరిస్థితి వొకరోజుల్లా ఉండటమూ జరగటం

సర్వ సామాన్యమై పోయింది. వొక్కో సమయంలో అది అంతర్భూతంగానే ఉండి పోయేది. ఇంకోసమయంలో అది ఎన్నో పిచ్చి పనుల్ని చేయించటం ద్వారా ప్రకటితమయేది. యీస్థితి రాకపూర్వం తలలో పెద్ద పోటూ, వెన్నులో బాధా, మనిషి కుంగి పోవటం సంభవించేది. అతని రహస్యాంగ భాగాలన్నీ బాగా ఉబ్బేవి. ఆస్థితిలో ఏనిద్రలోనో స్ఖలనమైతే ఎంతోబరువుతగ్గి, యీ అసాధారణ పరిస్థితి శాంతించేది. ఆవిధంగా అది శాంతించే వరకూ యీ బాధనుంచి ఆయనకు విముక్తి ఉండేదికాదు. మనిషికి ఇవ్వదగినంత బ్రోమైడ్ కానీ, పోటాసియమ్ ఐడైడ్ (యీ రెండు మందులూ కామోద్రేకాన్ని తగ్గించి, కొంతవరకూ మనిషిని మత్తుగా ఉంచుతవి.) కానీ ఇవ్వటం, లేక చాలాదూరం నడవటంవల్ల యీ అశాంతికొంతవరకూ చల్లారేది. ఉధృతంగా వొచ్చినప్పుడు వారం రోజులపాటు ఎంతోకుంగుదల మనిషిలో కనిపించేది. "యీ విధమైన శరీరక మానసిక మార్పులకు ఒక లయలాటిది ఉన్నదనే విషయాన్ని నేను గ్రహించాను. యీ మార్పులు ప్రతిసారీ ఒకే మాదిరిగా ఉండేవి; ఉన్నమార్పల్లా దాని ఉధృతంలోనూ, అది బాధించే కాలపరిమితిలో మాత్రమే ! ఇక స్త్రీలలో—ఇలాటి మార్పులకు వారి బహిష్టు సమయానికి, వారు ఎదరయే కాలానికీ చాలా దగ్గర సంబంధంవుంది. స్త్రీలతో పోలుస్తే యీ కాలవ్యవధి అంతసరిగ్గా సరిపోదు. పరీక్షించబడ్డ 338 పిచ్చి, వ్యసనంతో బాధపడే వారికేసుల్లోనూ—నూటికి 46 మంది స్త్రీలలో సరైన కాలవ్యవధితో పెద్దమార్పురావటమూ, నూటికీ 50 మంది పురుషుల్లో యీ కాలవ్యవధితోడి సంబంధంతో మార్పురావటమూ గమనించబడింది. ఇది నెలసరిగానో, లేక ఋతువు సరిగానో, సాలుసరిగానో, లేక ఏదోవొక కాలపరిమితిలోనో రావటం పురుషుల్లో కన్నా స్త్రీలలో బాగా సరిపోతుంది. ఇది వ్యసనంతో బాధపడేవారికన్న, పిచ్చితో బాధపడేవారిలో ఎక్కువగా వర్తిస్తుంది. రోగి యవ్వనంలో ఉంటే యీమార్పు—ఇంకా స్పష్టంగా శాంతించటంగానో, తిరిగి రావటంగానో కనిపిస్తుంది. పిచ్చి ఒకవిధమైన ముదురుపాకంలో ఉండగా దీన్ని గమనించవొచ్చు" అంటాడు క్లౌస్టన్.

కానొల్లీనార్మన్ ఇలా అంటాడు : "సెక్స్అంగాలలోని ఉత్సుకత స్త్రీ పురుషుల్లో ఒక నిర్ణీత కాలవ్యవధిలో ఉండటం ప్రాథమిక సూత్రంగా మనం నమ్మవొచ్చు."

క్రాఫ్ట్ ఎబ్బింగ్ నరాలబలహీనత్వంతో బాధపడే 24 సం. వయస్సున్న ఒక రోగి విషయంలో ప్రతినాలుగు వారాలకూ సంభవించే కామోద్రిక్తత, అల్పాచమానంతో సంబంధమున్న ఒకానొక విచిత్రానుభూతికి (urolagnia) శాంతి పరచవలసిన అవసరంతో కూడిన లైంగిక వికారానికి గురికావటం గమనించాడు.

నైకీఅనే ఆయన ఇంకో పురుషుడిలో ప్రతినాలుగు వారాలకూ ముక్కునుంచి రక్తం రావటాన్ని రికార్డుచేశాడు.





మోల్ అనే ఆయన ఇతర పరిస్థితుల్లో మామూలుగా వుండే ఒకపురుషుడిలో ప్రతినాలుగు వారాలకూ స్వలింగ సంయోగాభిలాష కలగటాన్ని కనిపెట్టాడు.

నిర్ణీతకాల వ్యవధితో కామోద్రేకాన్ని పురుషులుకూడా పొందుతారా అనే విషయాన్ని ఫెర్రీ అనే ఆయన జాగ్రత్తగా పరీక్షించాడు. రక్తపుపోటుతో (Blood Pressure) సంబంధంవున్న మామూలు పక్షవాతపురోగిలో ఉండి ఉండి కామోద్రేకలక్షణాలు కనిపించటం ఆయన గమనించాడు. నిద్రను దూరంగా నెట్టి వేయగలిగినంత కామోద్రేకానికి ప్రతి 28 రోజులకొకసారి గురికావటం, 42 సంవత్సరాలున్న ఆరోగ్యంగా ఇతర సమయాల్లో హాయిగా నిద్రపోవటం - కామోద్రేకాన్ని నిరూపించకపోవటం, మార్పును బాగా స్పష్టంచేస్తున్నవి.

ఇంకో రోగి విషయం-సద్వంశంలో జన్మించి, మంచి ఆరోగ్య లక్షణాలున్న పురుషుడిలో, యవ్వన ప్రారంభదశనుంచీ ఒక నిర్ణీతకాలంలో కామోద్రేకాన్ని నిరూపించటం గమనించబడ్డది. ఆ సమయంలో అతని సెక్స్ అంగాల్లో మార్పు రావటం, కామోద్రేకాన్ని కలిగించే అనేక భావాలు అతనిలో పనిచేయటం, అల్పాచమానంతో సంబంధంవుండే కాముకక్రియకోసం తహతహలాడటం - యీపరిస్థితి 2, 3 రోజులు ఉండటం జరుగుతూండేది. స్త్రీ బహిష్టు వలెనే ఇది నెలానెలా సంభవిస్తూ, అప్పుడప్పుడు 14 రోజుల కొకసారికూడా అంతతీవ్రంగా కాకుండా, తన చిహ్నాల్ని సూచిస్తూ ఉండేది. అతని 36-41 సం. ల మధ్య యీమాధ్యమిక వికారం ఆగిపోయింది. 45 సం. కల్లా నెలనెలా కనిపించే లైంగిక వికారంకూడా మాయమైంది. ఐతే ఇంకో విధానంలో ఇది కనిపించసాగింది - ఆసమయంలో అతను ఎక్కువసార్లు అల్పాచమానానికి వెళ్ళవలసి వొచ్చేది.

మరో మగరోగి విషయంలోకూడా యవ్వనారంభంనుంచీ, జీవితమధ్యంవరకూ ప్రతి 28 రోజులకూ రొమ్ముల కిందిభాగం వాయటమూ, కామవికారంతో కూడిన కలలు రావటమూ - ఇది 1, 2 రోజులు ఉండటం జరిగేది.

ఇలాటిది సాధారణ మానవుల్లో కాకుండా, రోగుల విషయంలో ఎంతో స్పష్టంగా తెలుస్తుంది. దీనికి కారణం లేకపోలేదు. మామూలు సాధారణజీవితంలో మనిషి శరీరకంగానూ, మానసికంగానూ ఆరోగ్యవంతంగా ఉంటాడు; నరాల్లో కలిగే బలహీనతా, మార్పులూ బుర్రలో పుట్టే రకరకాల ఆలోచనలూ వీటన్నిటినీ తొక్కిపట్టేందుకు సాంఘిక నిబంధనలూ, నిషేధాలూ, ప్రభుత్వ ఆజ్ఞలూ ఇంకా ఇతర ప్రతిబంధకాలూ అడ్డువొస్తవి. రోగిగా ఉన్నప్పుడు శరీరంలోనూ, బుర్రలోనూ కలిగే మార్పుల్ని తగినంత శక్తితో ప్రతిఘటించలేని పరిస్థితి ఏర్పడటంవల్ల ప్రతిభావమూ, మార్పూ స్పష్టంగా గమనించేందుకు తగినంత అవకాశం వుంటుంది. 18-వ శతాబ్దంలో ఇరాస్మస్ డార్విన్ అనేఆయన "రోగాల నియమితకాలాలు" అనే పుస్తకంలో, నియమితకాలాను గుణ్యంగా వ్యాధి తీవ్రత ఆటుపోటులకు గురవు

తుందనీ, ఇది చంద్రికళలకూ, సూర్యకళలకూ సంబంధాన్ని కలిగివుంటుందనీ వివరించాడు. ఆనాటినుంచీ అనేకమంది శాస్త్రజ్ఞులు - వ్యాధిగ్రస్తులైన వారిలో — (మకీ నరాల బలహీనత్వంతోనో, మనోవ్యాధితోనో బాధపడేవారు) పురుషుల్లో కూడా స్త్రీ బహిష్టువలె నెలనెలా కనిపించే ఉధృతం వుండటాన్ని స్పష్టంగా చూడటం వల్ల, యీవిషయమై గాఢమైన నమ్మకాన్ని కలిగి ఉన్నారు.

ఇక్కడ ఇంకో విషయాన్ని మనం గమనించవొచ్చు; శరీరంలోకల్లా ఎక్కువ లయను సూచిస్తూ జీవితారంభంనుంచీ, జీవితాంతంవరకూ వరాలన్నిటినీ తన ఆధీనంలో ఉంచుకోగలిగిన గుండెకాయయొక్కపని — యీ నెలసరి మార్పులను స్పష్టంగా కనబరుస్తుంది. ఇలాటిదాన్నే పెర్రీకోస్ట్ అనేఆయన నాడిలోని మార్పుగా గమనించాడు.

దీన్ని రూపించే ఒకరోగి విషయంకూడా ఇక్కడ అప్రస్తుతంకాదు; ఒక పెద్దమనిషి ఆయన చావుకు ముందుగా కొన్ని సంవత్సరాలపాటు గుండె జబ్బుతో బాధపడేవాడు; అప్పుడప్పుడు ఊపిరితిత్తుల్లో నిమ్ము జేరి కఫసంబంధమైన వాపు కూడా వొస్తుండేది. అతనికి ఉబ్బసంకూడా కనిపిస్తుండేది. ఆయన భార్యచాలా తెలివిగలదీ, చదువుకున్నదీ కావటంవల్ల తనభర్త ఆరోగ్యవిషయంలో నోట్సురాసి వుంచింది. యీ మార్పులు ఒకనియమిత కాలానుసారంగా రావటాన్ని ఆమె గ్రహించింది. అది సరిగ్గా సరిపోకపోయినా సుమారుగా నెలకొకసారి రావటంకద్దు. యీ పెద్ద ఉధృతానికి తోడుగా, అది శాంతించిన 10 రోజులకు ఇంకో చిన్న తెర వొచ్చేది. బహుశా యీమార్పులో నియమిత కాలం అనేది పనిచేస్తూవుందని ఆయనకూడా తెలుసునేమో! తన అనారోగ్యానికి ముందు ఆయన ఒకసారిచెప్పుతూ "ప్రతినెలా ఏదోవొక నియమిత కాలంలో స్త్రీకివలె నాలో అధికమైన ఉద్రేకం కలుగుతూ వుంటుంది." అన్నాడు.

నరాలకు సంబంధించిన అనేకవ్యాధులు నియమిత కాలానుసారంగా రావటం చాలా సామాన్యవిషయం. పిచ్చికి నియమితకాలం ఉండటం అనాదిగా తెలిసినవిషయమే! ఇది పురుషుల్లో కన్న స్త్రీలలో మరీఎక్కువగా సరిపోతుంది. నత్తికికూడా కాలనియమంవుంది. ఒక సందర్భంలో ఇది 6 వారాలకొకసారి ఉధృతంగా వొస్తుండేది. పార్శ్వపు తలనొప్పికికూడా నియమితకాలంవుంది. ఐతే యీ నియమితకాలం బుతుసంబంధమైన నియమితకాలానికి సరిగ్గా సరిపోదు.

ఏమైనా స్త్రీలకు బుతువువలెనే పురుషుల్లోకూడా లైంగికమైన ఉధృతాలు ఉంటవనే విషయాన్ని అనేక రకాలుగా బుజువుచేసేందుకు శాస్త్రజ్ఞులు ప్రయత్నించారు. జాలియస్ నెల్సన్ అనే ఆయన తనకువొచ్చిన స్వప్నాలన్నిటినీ రికార్డు చేశాడు. రెండు సంవత్సరాలుగా, తన స్వప్నాలకూ, నిద్రలో కలిగిన ఇంద్రియస్ఖలనాలకూ గల నియమితకాలాన్ని 28 రోజులుగా గుర్తించాడు. స్వప్నంలో కలిగే





మోహవికారాలకన్న, ఇంద్రియ స్ఖలనంలో ఒక నియమితకాలం ఇంకా బాగాసరిపోయింది.

యీ నియమిత కాలం అందరి పట్లా ఒక్క మాదిరిగానే లేకపోవచ్చు. నెల్సన్‌కు 28 రోజుల నియమిత కాలం తృప్తికరంగా వుంది. పెర్రీకోస్ట్ చంద్ర మానానికి సరిపడేటట్టుగా 29½ రోజుల నియమిత కాలాన్ని రూఢిపరుస్తున్నాడు. ఫ్లీయస్ — పురుషుడికి 23 రోజుల నియమిత కాలాన్నీ, స్త్రీకి 28 రోజుల నియమిత కాలాన్నీ ఒప్పుకుంటున్నాడు. యీ 23 రోజుల నియమితకాలం శాస్త్రకొత్త సిద్ధాంతంగా కనిపిస్తుంది. బియర్ట్ అనే ఆయన కూడా యీసిద్ధాంతాన్ని బలపరుస్తున్నాడు. ఆయన ఇలా అంటున్నాడు. "వొక బహిష్టు ఆఖరైనప్పటినుంచీ తిరిగి బహిష్టు మొదలయేంతవరకూ, లోలోపల గుడ్డుకు సంబంధించినంత వరకూ శరీరకమైన మార్పుకు 23½ రోజుల (Ovulation unit) ప్రమాణం ఉన్నది. ఇలాటి రెండు ప్రమాణాలు కలిసి ఒక్కటేపరిమాణంగా మనం భావించినట్టయితే, ఒకగర్భం నుంచి శిశువు బైటపడేకాలం. — ఇంతకు ముందు మనం అనుకున్న పరిమాణానికి కొన్ని రెట్లలో ఉంటుంది." దీనివిషయంలో తగినంతబలమైన వాదనలేక పోవటంవల్ల మరికొన్ని పరిశోధనల్ని జరపవలసి వుంది.

యీ విధమైన శరీరక మార్పులకు నియమిత కాలం ఉన్నదనే విషయంమీద 17-29 సం. ల మధ్య వొక వ్యక్తికి కలిగిన కామోద్రేకాలూ, స్వప్నస్ఖలనాలూ రికార్డు చేయబడినవి. నైతికంగా దెబ్బతినకుండా ఆవ్యక్తి విద్యార్థిగానూ, తరువాత ఉపాధ్యాయుడుగానూ ఉన్నాడు. కామోద్రేకం మీద ఆధారంచేసుకొని చూస్తే పురుషుల్లోకూడా స్త్రీలలో వలె బుతుసంబంధమైన కాలనియమం వొకటి ఉన్నది అని స్పష్టమౌతుంది. ఇది నెలనెలా సంభవిస్తుంది. ఇందులో 19, 0, 21 రోజుల్లో తప్పక స్వప్న స్ఖలనం ఉండేది. యీ విధంగా వరసాగ్గా ఏ మూడు రోజుల్లోనూ ఇలా సంభవించేది కాదు. 16 వ రోజున తప్పకుండా కొంత కుంగుదల, మనిషి మందకొడిగా ఉండటమూ జరిగేది. మనం 19,20,21 రోజుల్ని పురుషుని బుతుసంబంధమైన నియమితకాలంగా చూస్తే దానికి 4 రోజులు ముందుగా యీ మగత ఏర్పడుతుందని చెప్పవొచ్చు. ఇలాటిమార్పే స్త్రీలలోకూడా ఉండటం ఒక విశేషం. యీ 12 సం. ల రికార్డునూ చెరిసగంగా పరీక్షిస్తే — బుతుసంబంధమైన నియమితకాలాన్ని సరిసమానంగా అవి చూపటంలేదు. ఒక నియమిత కాలాన్ని సూచించినప్పటికీ, అది బుతుసంబంధమైనదానికి సరిగ్గా సరిపోక పోవటంవల్లనూ, ఇంకో ఇతరనియమితకాలం కూడా సరిగ్గా సరిపోకపోవడం వల్లనూ యీ పరీక్షవిషయంలో తగినంత ధృఢత్వం ఏర్పడటంలేదు.

అందుకని ఈరికార్డు బొత్తిగా పనికిమాలినదనేందుకు వీల్లేదు. అది నెలమీద సరిపోక పోయినా, పక్షంమీదా, అంతకన్న బాగా వారాలమీదా బాగా సరి

పోతూవుంది. మొదట్లో యీ పక్షపు కాల నియమం సరితూగింది; 7,8 నెలలకు వెళ్ళేప్పటికి యీ ఉధృతం మరో రెండు రోజులు అవతలికి జరిగింది. ఇక్కడ రోజుల్ని జతలు జతలుగా సరిదిద్దుకుంటే తిరిగి పక్షపు నియమితకాలం సరితూగుతోంది. అంటే వారపు నియమిత కాలానికి ఇదిబాగా సరిపోతుంది. యీ ఉధృతం శనివారంనాడు కానీ, ఆదివారంనాడు కానీ చూడనవుతుంది. బాగా తగ్గుదల మంగళ, బుధ, గురు, శుక్రవారాల్లో కనిపిస్తుంది. దీన్నిబట్టి యీ కాలనియమం నెలమీద సరిపడాలంటే 28 రోజులకైతే ఒక 'లయ'ను సూచిస్తుంది. ఇది అతిశయోక్తిగా తోచవచ్చు కాని యీ విధమైన కామవికారం విషయంలో ఇలాటిది అతి సామాన్యం. మోల్ అనే ఆయన ఒక యువకునిలో ప్రతిశుక్రవారం రాత్రీ స్వప్నస్ఖలనాన్ని గమనించాడు.

వారమంతా కష్టించి పనిచేసే అనేక మందిలో శనివారంనాడూ, అంతకన్న ఎక్కువగా ఆదివారం సాయంత్రం తమ ఊహలన్నీ కామోద్రేకాన్ని రెచ్చగొట్టే విగా ఉంటవనీ, తమలో కామోద్రేకం ఎక్కువవుతుందనీ, హస్తప్రయోగాది పనుల్ని చేయాలనే కుతూహలం అధికమౌతుందనీ చెపుతున్నారు.

గురేరి అనే ఆయన చేసిన పరిశోధనల ఫలితంగా శుక్ర, శని, ఆది, సోమ వారాల్లో తక్కువ ఆత్మహత్యలు జరిగినవి; మంగళ, బుధ, గురు వారాల్లో (బుధవారంనాడు తగ్గుదలతో) ఎక్కువ ఆత్మహత్యలు జరిగినవి. దీన్నిబట్టి ప్రాణాల్ని పరిత్యజించాలనే ఊహకూ, కామోద్రిక్తతకూ కొంత సంబంధం వుందనే అనుమానం కలగకపోదు.

బవేరియాలోని ఫ్యాక్టరీ ఇనస్పెక్టర్ల రిపోర్టులనుబట్టి వారారంభంలోనూ వారాంతంలోనూ కూలీలు ఎక్కువ ప్రమాదాలకు గురికావటం రుజువైంది. ఐతే ఇక్కడ మనమొక విషయాన్ని గుర్తుంచుకోవాలి. వారారంభమంటే నెలవుదినాన్ని సంతోషపూర్వకంగా ఉపయోగించుకొన్న వెంటనే ఆరంభమయే దినం కావటం వల్లా, వారాంతంలో అలసి ఉండటంవల్లా యీప్రమాదాలసంఖ్య ఎక్కువైవుండొచ్చు ఏమైనా యీరకమైన సాంఘిక పరిస్థితిలో యీ కామోద్రేకానికి సంబంధం లేక పోలేదు.

పిల్లల్లోకూడా ఇలాటి వారపు కాలనియమంతో సంబంధమున్న మార్పులు గమనించ బడినవి. సంఘం తాలూకు నియమాలూ, సాంఘిక చట్టాలూ, సాంఘిక జీవనం నరాలమీద పెద్దమార్పును తెస్తుందనే విషయంలో ఎంతైనా నిజంవుంది.

ఇక్కడ లోగడ లేకాక్ సూచించిన విషయాన్ని జ్ఞాపకంచేయటం అవసరం: "స్త్రీలవలెనే పురుషుల్లో కూడా ఋతుసంబంధమైన శరీరకమార్పు ప్రతి నాలుగు వారాల్లోనూ వొస్తూంటుంది; 3½ రోజులు ప్రమాణంగా తీసుకుంటే యీ నియమిత కాలం సరిపోతుంది."

మన పూర్వీకులు నమ్మినట్టు చంద్రకళలను అనుసరించి మానవులూ జంతువులు కామోద్రేకాన్ని ప్రతినెలా పొందుతవనే సత్యాన్ని లేకాక్ సిద్ధాంతం కూల





తోస్తుంది, ఐతే ఇది చాంద్రమాన మాసంకన్న ఎక్కువలాగా వారిసరి నియమిత కాలానికి సరిపోతుంది.

యీ వారసరి కాలనియమాన్ని ఎడ్వర్డ్‌స్మిత్ అనే ఆయన కూడా ధృఢ పరుస్తున్నాడు. ప్రతి ఆదివారం రోజునా అనేకమందిలో ఆయన నాడి, ఉచ్ఛ్వాస నిశ్వాసాలూ, శరీరోష్ణత, కార్బానిక్ ఏసిడ్ గాస్‌ను వొదిలిపెట్టటమూ, శరీర తూకాల్లో పెరుగుదలను స్పష్టంగా గమనించాడు. కెమ్‌సోప్ అనే ఆయన విద్యార్థులు సోమ, మంగళవారాల్లో బాగా పని చేస్తారని చెపుతున్నాడు.

యీ విషయంమీద పెర్రీకోస్ట్ అనే ఆయన ఎన్నో పరిశోధనలు జరిపి యీ విధంగా రాస్తున్నాడు:

"స్త్రీ పురుషుల్లో ఏళ్లతరబడిగా నాడిని పరీక్షించినట్లయితే చాంద్రమాన మాసంతో చూస్తే ఒక నియమిత కాలంలో ఉధృతాన్ని సూచిస్తుంది. చాంద్రమాన మాస ప్రమాణం తీసుకునేప్పుడు, ఆప్రత్యేక స్త్రీయొక్క ఋతుమాసాన్ని, నియమిత కాలాన్ని బట్టిపోవాలి. వొక్కో-స్త్రీ చాంద్రమానమాసానికి తక్కువ కాలంలోనో లేక 30 రోజుల నెల ప్రమాణంలోనో, లేక అంతకన్న ఎక్కువకాల నియమంతోనో బహిష్టు కావటం అసాధారణ విశేషం కాదు. ఐతే యీ నియమిత కాలంలో సంభవించే ఉధృతం విషయంలో స్త్రీకీ పురుషుడికీ భేదంలేక పోలేదు. స్త్రీలో వలె పురుషుడిలో కూడా యీ నెలసరి ఉధృతం సరిపోతుందనే మన నమ్మకం దెబ్బతినక పోదు. దాన్ని విస్మరిస్తే ఒకవిధంగా ఇది నెలసరి లెక్కకు దాదాపుగా సరిపోకపోదు.

ఇప్పుడు మన ప్రశ్నను, పురుషులో కామోద్రిక్తత అధికమయేనియమిత కాలాన్ని నిర్ణయించటానికి మార్చుకుందాం.

ఇక్కడ బ్రహ్మచర్యాన్ని శాస్త్రరీత్యా పరీక్షిస్తే అది అస్వాభావికమైనది కనుక అది శారీరకంగానూ, మానసికంగానూ, ఒక అసాధారణతను సూచిస్తుంది. ఇలాటి వ్యక్తిలో కామోద్రిక్తతకలిగినప్పుడు అది స్వాభావసిద్ధమైన విధానంలో శాంతించే అవకాశం లేనందువల్ల, శరీరంలో ఒకవిధమైన బాధ, ఒత్తిడి, నరాలబిగువు రూపాన బైటపడుతుంది. ఏదోవొక రూపాన ఆబాధకూ ఉపశమనం కలగాలి; అంటే ఎలాగైనా ఇంద్రియం స్ఖలనమై పోవాలి. శరీరసంబంధమైన ఇతర ప్రకృతి ఆజ్ఞల్ని శిరసావహించే జీవజంతువుల్లో ప్రకృతిసహజమైన సంభోగం ఉంటేనేతప్ప ఇంకో రకమైన ఇంద్రియస్ఖలనం ఉండదు. ఇది వొక్క మానవుడిలోనే ఉంటుంది కనుక, జీవశాస్త్రరీత్యా దీన్నొక వ్యాధివలె మనం భావించవొచ్చు.

కనుక యీ డొచ్చినా వివాహంకానివాళ్ళ విషయంలోనూ, ఇతర ప్రకృతి సహజమైన మార్గంలో కామోద్రిక్తత చల్లారని వారివిషయంలోనూ ఇంద్రియస్ఖలనం సామాన్యంగా స్వప్నంలో కావటం అతిసాధారణ విషయమై పోయింది. ఇలాటి స్వప్నాల్ని 'wet dreams' అంటారు. ఐతే కామోద్రేకాన్ని బాగా రెచ్చగొట్టని కలలవిషయంలోకూడా యీస్ఖలనంఉండే అవకాశంవుంది.

8,10 సంవత్సరాలుగా నాకు కలిగిన స్వప్నాల్ని రికార్డుచేసి వీటినిగూర్చి చర్చించ గలిగే స్థితిలోకి వొచ్చాను.

నా మొట్టమొదటి స్వప్నస్థలనం నా 15-వ ఏటకలిగింది. అప్పుడే నాకో పెద్ద అనుమానం కలిగింది. బహుశా నాకు బోధించబడే విద్యలో కొంత అసత్యంకూడా ఉండి ఉండొచ్చు; యవ్వన దశారంభంలో ఇలాటి తెలివితోకూడిన కొన్ని విషయాలు మానవుడికి తడుతూ వుంటవి కాబోలు !

యీ పరీక్ష నేను నా 20-33- సం.ల మధ్య జరిగింది. నాఎత్తు 5 అ. 9 అం. విశాలమైనఛాతీ; బరువు 143 పౌనులు. నాయీ ఎత్తు మనిషికన్న నేను 7 పౌనులు తక్కువ ఉన్నానని అనుకుంటాను. నాకళ్ళు ఆకుపచ్చ గోధుమ కలిసిన వర్ణంలో ఉన్నవి. జుట్టుముదురు గోధుమరంగు. నేను ఆంగ్లేయుణ్ణయినా నాముఖవర్చస్సులో ఒకరకం భేదం ఉన్నట్టుగా ఇతరులకు తోస్తుంది. మంచి వేడికి నేను తట్టుకోగలను; అధికోష్ణంలో నాకొకవిధమైన ఆనందంకూడా కలుగుతుంది. కాని సముద్రపుగాలినీ, చలినీ తట్టుకోలేను. ఏదైనా శరీరవ్యాయామంచేస్తే అధి‍ం‍‍గా చెమటపోస్తుంది. పోతే నాతత్వం ఉద్రేకానికి లొంగేబాపతే; కొంతనరాల బలహీనత్వంకూడాలేకపోలేదు.


యీ 'లయ'ను గూర్చి చర్చించేముందు ఏ సంవత్సరంలో ఎన్నిసార్లు స్వప్న స్థలన మయిందీ యీకింద వివరిస్తున్నాను.

| సంవత్సరము | ఎన్ని సార్లు స్వప్న స్థలనమయినది |
|---|---|
| 1886 లో | 30 సార్లు (ఏప్రిల్ మొదలు డిసెంబరువరకు) |
| 1887 లో | 40 ,, జనవరి - డిసెంబరు |
| 1888 లో | 37 ,, ,, |
| 1889 లో | 18 ,, (సరైన రికార్డులు ఉంచబడలేదు) |
| 1890 లో | 0 ,, (రికార్డు చేయలేదు) |
| 1891 లో | 19 ,, (జూన్ నుంచి - డిసెంబరువరకు) |
| 1892 లో | 35 ,, జనవరి - డిసెంబరు |
| 1893 లో | 40 ,, ,, |
| 1894 లో | 38 ,, ,, |
| 1895 లో | 36 ,, ,, |
| 1896 లో | 36 ,, ,, |
| 1897 లో | 35 ,, ,, |

1886, 1889, 1891 మినహాయిస్తే సరాసరిన సంవత్సరానికి 37 సార్లు స్వప్న స్థలనమయినట్టు చెప్పవొచ్చు.

( ఇంకావుంది )






జానమ్మ తన జీవితంలో పెద్ద పొరపాటు చేసిందని ఆమెతో చదువుకున్న మిత్రులంతా అభిప్రాయపడ్డారు. తన చదువుకు, విజ్ఞానానికి తగిన వాడిని పెళ్లి చేసుకోకుండా, ఒక సామాన్య వ్యక్తిని వివాహమాడటం, అందరినీ ఆశ్చర్య పరిచింది.

పరీక్ష ప్యాసై జానమ్మ సరాసరి తన స్వగ్రామం చేరుకుంది. పల్లెటూరిలో ప్రాక్టీసువల్ల పెద్దగా డబ్బు సంపాదిద్దామని ఆమె అభిప్రాయం ఎన్నటికీకాదు. నిజానికి ఆమెకు సరిగ్గా వైద్య సహాయం లేని పల్లెప్రజలు పడే కష్టాలు తెలియక పోలేదు. ఆమె తల్లీ దండ్రీ కూడా మందూ మాకూ లేకుండా దిక్కుమాలిన చావుకు గురయారు. అప్పటినుంచీ ఆమెలో, బీదప్రజల క్షేమానికి ఉపయోగపడే చదువు చదువుకోవాలనే కోర్కెగాఢంగా నాటుకు పోయింది. అందుకనే పరీక్షప్యాసై తన స్వంతవూరువచ్చింది.

చిన్నతనంలో తల్లీ తండ్రీ పోయిన జానమ్మను ఉన్న కొద్దిపాటి బంధువు లయినా, దగ్గరకు తీసిన పాపానపోలేదు. ఉండికూడా లేనివారితోనే సమానమయ్యారు. జానమ్మ తనకున్న కొద్ది ఆస్థినీ అమ్మి చదువుకుంది.

ఎంతోకాలానికి స్వగ్రామానికి తిర్గి వచ్చిన జానమ్మకు గ్రామస్థులంతా హృదయపూర్వకంగా స్వాగతం యిచ్చారు. జానమ్మ తన మనసులోని ఉద్దేశ్యాన్ని బయట పెట్టింది. అంతా "ఇంతకంటె ఇంకేం కావాలి" అన్నారు.

అందరి సహకారంతో చిన్న హాస్పిటల్ వెలిసింది. జానమ్మ చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలందరికీ కూడా యిష్టురాలయింది. ఎటువంటి రోగమయినా ఆమె చెయ్యితగిలితేనే కుదిరిపోతుందని అందరికీ నమ్మకం ఏర్పడిపోయింది. నిజానికి ఆ రోగాలుకూడా యిట్టే మాయమయేవి. పల్లెప్రజలందరికీ ఆమెఒక దేవత.

వారి హృదయాలలో ఆమెకు స్థిరస్థానం దొరికింది.

గ్రామంలో తగినపలుకుబడి, దానితో బాటు చిన్నయిల్లు, కొంత ఆస్థికూడా సంపాదించింది. ఆమెతో పరిచయమున్న పెద్దలంతా పదేపదే ఆమెను హెచ్చరించేవారు... పెళ్ళి చేసుకోమని. జానమ్మ నవ్వి ఊరుకునేది. ఆనవ్వు వాళ్ళనుమరింత ప్రోత్సాహాన్ని కలుగచేసి "అమ్మాయ్ ...నువ్వొక యింటి దానివైతే చూసి ఆనందిస్తాం...ఇక మాకు నిశ్చింత" అనటానికి కూడా అస్కారాన్ని ఇచ్చింది.

జానమ్మతో చదువుకున్నమిత్రులంతా పూర్తిగా ఆమె మీద ఆశను వదులుకోలేక పోయారు. ఎప్పుడూ వారివద్దనుంచి ఉత్తరాలు వస్తూండేవి.

"నువ్వు ఏ విషయం తేల్చి చెప్పండే ...మేము జీవితం స్థిరపరచుకోదలచలేదు. ఎప్పుడూ నీ ఆజ్ఞకు బదులమే" ...యీ ధోరణిలో ఉండేవి ఉత్తరాలన్నీ...

వాళ్ళ మనస్సుకు నొప్పి కలుగకుండా, పూర్తిగా ఆశవదులుకునేట్టు పరిస్థితులు రాకుండా, సునిశితంగా జానమ్మ జవాబు యిచ్చేది. కాని చివరకు జానమ్మ వారిని ఆశ్చర్య చకితులను చేసింది. తనపెళ్ళికి ఆహ్వానం పంపుతూ...సత్యానందాన్ని గురించి స్నేహితులకు ముక్తసరిగా పరిచయం చేసింది.

"నాచిన్నప్పటి స్నేహితుడు... సత్యానందం. మీ అంతటి విద్యావంతుడు కాకపోయినా, చదువు, విజ్ఞానం లేని వ్యక్తికాదు. అతనితో నాజీవితం సుఖమయం కాగలదనే పూర్తినమ్మకంఉంది. మీరంతా మా వివాహానికి రావలసిందిగా హృదయ పూర్వకంగా ఆహ్వానిస్తున్నా..." మిత్రులంతా, ఆశ్చర్యపోయారు ...కాని ఆమె పొగబడుతున్నదని, చెప్పటానికి సాహసించ లేక పోయారు.

స్వయంగా సత్యానందానికి కూడా యిలా జరుగుతుందని ఊహించటానికి కూడా ఆస్కారం లేకపోయింది. చిన్నతనంలో తను ఆమె మీద అధికారం చలాయించిన రోజులు అతనికి జ్ఞాపకం ఉన్నాయి. కాని ఆమె చదువుకు ఊరు వదలి వెళ్ళిన తరువాత చేతులు దులుపుకున్నాడు, ఇక ఆమెపై తనకు ఎటువంటి ఆశాలేదనుకున్నాడు కూడా... జానమ్మ లేడీ డాక్టర్...తన చదువు మధ్యలోనే ఆగిపోయింది. చిన్న మాస్టర్ గిరీ వెలిగిస్తున్నాడు...

జానమ్మ మొదటి సారిగా గ్రామానికి వచ్చినపుడు, ఆహ్వానించిన వారిలో సత్యానందంకూడా ఒకడు. కనీసంతనతో మాట్లాడుతుందనికూడా అతను ఊహించలేదు. తనకు ఆమెకు మధ్య పెద్ద అగాధం ఉంది. జానమ్మకూడా తను విద్యాధికురాలని గర్వపడలేదు. అందరినీఅప్యాయంగా పలకరించింది. సత్యానందంతో కూడా, చిన్నతనపు జానమ్మలాగే మాట్లాడింది. జానమ్మను ఆహ్వానించటానికి వచ్చిన గ్రామస్థులంతా వెళ్ళిన తర్వాత ఆమె సత్యానందాన్ని ఆపుచేసి "నీతో మాట్లాడాలి" అంది.

సత్యానందం ఉండి పోయాడు.

"నేను జ్ఞాపకం ఉన్నానా" అంది జానమ్మ.





"లేకేం...నిన్నెలా మరచిపోగలను" అన్నాడు సత్యానందం...

"ఆ మాత్రం దయ ఉంచావ్... అంతేచాలు" జానమ్మ మనసారా నవ్వింది. సత్యానందానికి తనుఊహించిన మార్పు ఆమెలో ఏకోశానాకనపడలేదు.

సత్యానందం ఆమెకు ప్రతివిషయం లోనూ చేదోడు వాదోడుగా ఉండేవాడు. హాస్పిటల్ ను స్థాపించే విషయమై ఊరి పెద్దలతో మాట్లాడటంలోను, యితర పనులలోను ఆమెకు పూర్తిగా సహకారం చేసాడు. సమసి పోయిందనుకున్న పూర్వపు స్నేహం యిద్దరిలోనూ పూర్తిగా తిరిగి స్థావరాన్ని ఏర్పరుచుకుంది. ఐనా తనను పెళ్ళిచేసుకోనమని ఆమెను అడగటానికి సత్యానందానికి ధైర్యం లేకపోయింది. తనకంటె ఆమె విద్యాధికురాలన్న భావం అతనికి పిరికితనాన్ని ప్రసాదించింది.

సత్యానందం కలలోకూడా వూహించని విషయం ఆనాడు జరిగింది. ఇద్దరూ కూర్చొని కులాసాగా మాట్లాడుకుంటూ కాఫీ త్రాగుతున్నారు. ఆమె ఏవోకబుర్లు చెపుతోంది. అతను నవ్వుతున్నాడు... మాటల సందర్భంలోజానమ్మ "మనిద్దరం పెళ్ళి చేసుకుందాం... ఏమంటావ్" అంది...

సత్యానందం మాట్లాడలేక పోయాడు, ఆశ్చర్యంతో...అతని నోటినుంచి మాట పెగలనే లేదు...తను ఏదైతే అసంభవమనుకున్నాడో...అది యీనాడు సంభవమవటం అతనికి వింతగా తోచింది...

"ఏం...యిష్టంలేదా" అందిజానమ్మ నవ్వుతూ...

"నేను అదృష్టవంతుణ్ణి... అంతకంటే నా..." అన్నాడు సత్యానందం...

నెమ్మదిగా యీ సంగతి వూరువూరంతా ప్రాకిపోయింది... "చిన్నతనపు స్నేహం...మంచి దాంపత్యం"అన్నారు పెద్దలంతా...

"సత్యానందం అదృష్టవంతుడు..." తోటి మిత్రులంతా కొద్దో గొప్పో అసూయ పడ్డారు అతనికి అబ్బిన అదృష్టాన్ని తలచుకుంటూ...

జానమ్మ సత్యానందాల వివాహం మామూలుగానే జరిగిపోయింది. కాని ఆమె మిత్రులు ఎవ్వరుకూడా వివాహానికి రాలేదు. జానమ్మ ఆవిషయమై అంతగా పట్టించుకోలేదు...

ప్రాక్టీసు బాగానేవుంది. తమ యిద్దరి జీవితం నిశ్చింతగా కొనసాగిపోతుంది. ఆపరిస్థితుల్లో ఫలితంలేని మాస్టరు పని సత్యానందం చేయటం జానమ్మకు నచ్చలేదు. ఆమె యిష్టాను సారంగా సత్యానందం తన ఉద్యోగానికి రాజీనామా యిచ్చి యింటిపట్టునే ఉంటున్నాడు. ఏవో పుస్తకాలు చదువుకుంటూ కాలక్షేపం చేయటం అతనికి హాయిగా తోచింది.

పల్లెప్రజలంతా డాక్టరమ్మ మీద అమిత అభిమానం చూపేవారు. సత్యానందం కూడా యిది వరకటికంటె ప్రేమ పాత్రుడయాడు ఊరివారందరికీ... కాని అతనికి స్వంతంగా ఉన్న పేరు తెరచాటుకు పోయింది. "డాక్టరమ్మ పెనిమిటి" అనేవారు.

నిజానికి అసలు సత్యానందానికి వ్యక్తిత్వం అంటూ లేదు. అతని స్వభావమే

అంత. ఏదైనా ఉన్నా అది జానమ్మను పెళ్ళిచేసుకోవటంతో పూర్తిగా నశించి పోయింది. కొత్తవారికి తనను పరిచయం చేస్తూ, కొంతమంది "డాక్టరమ్మభర్త" అనటం విన్నాడు... "ఇతను సత్యానందం" అని ఎవ్వరూ అన్న పాపాన పోలేదు.

సత్యానందం మనస్సు కొంతవరకూ బాధపడింది. ఐనా జానమ్మ తనను పెళ్ళి చేసుకున్నదని యీర్ష్యపడే వాళ్ళనుచూసి తను వారికంటె అదృష్ట వంతుడనని తృప్తి పడ్డాడు...

## 2

డాక్టరమ్మ సాంసారిక జీవితం కొంత కాలం వరకు సాఫీగానే నడిచిపోయింది. తనకు తీరుబడి ఉన్నపుడల్లా, సత్యానందంతో కులాసాగా కాలక్షేపం చేసేది జానమ్మ. రోజూరోజంతా రోగులను చూడటం, వారికి మందులు యివ్వటం తోనే జానమ్మకు సరిపోయేది. ఇంట్లో వంటకు, యితర పనులకు ఒక మామ్మను చేరదీసింది. ఆమామ్మకయినా యితరత్రా ఎవ్వరూలేరు. చిన్నవాడు మనుమడితో, ఆ ఊరిలోనే ఉంటూండేది. డాక్టరమ్మ యింట్లో పనులుచేసి, సాయంకాలానికి మామ్మ తన యింటికి వెళ్ళిపోయేది.

జానమ్మకు ప్రాక్టీసు ఎక్కువైపోయింది. పొరుగు గ్రామాలకుకూడా వెళ్ళవలసి రావటంతో, ఆమెకు విశ్రాంతి తీసుకోవటానికికూడా సమయం దొరికేదికాదు. ఆమెది సున్నిత హృదయం. ఎవరికి ఏ కష్టం వచ్చినా, సహించలేకపోయేది. ఆ ఆపద తనకు వచ్చినట్టుగా బాధపడేది జానమ్మ.

పుస్తకాలతో కూడా కాలక్షేపం చెయ్యటం యిక అసాధ్యంగా తోచింది. సత్యానందానికి. విసుగుపుట్టిశూన్యంలోకి చూడటం తప్ప అతనికి వేరేపనిలేక పోయింది. జానమ్మ ఎప్పుడూ యింట్లో ఉండేదికాదు. మామ్మయినా తన పనులు తాను చేసుకుని, యింటికివెళ్ళిపోయేది...

జానమ్మ సాయంకాలానికి యింటికి వచ్చింది. ఆమెవచ్చేసరికే చాలా ప్రొద్దు పోయింది. సత్యానందం భోజనంచేసాడు. అతనికి యీ జీవితం అసహ్యంగా తోచింది. జానమ్మ తిండితినివచ్చి మాట్లాడకుండా పడుకుంది. ఎంతో అలసిపోయిన దానిలాగా కనపడింది సత్యానందానికి...

తనకు యీ పరిస్థితి ఏమీ బాగుండ లేదని ఆమెతో చెప్పుదామనుకున్నాడు సత్యానందం. కాని అది మాత్రం చెప్ప లేక పోయాడు. ఏమనుకుంటుందోననే అతనికి మాటిమాటికీ సందేహం తోచింది. జానమ్మ నిశ్చింతంగా, వళ్ళుమరచి నిద్ర పోతుంది. నిద్ర సత్యానందానికి దూరమయింది. అతనికి ఆలోచనలు పరిపరి విధాల పోతున్నయ్...

ప్రక్కనే మంచంమీద పడుకున్న భార్యవైపు చూసాడు...వంపులు తిరిగిన ఆమె శరీర సౌష్టవం...అతనికి మరింత అందంగా తోచింది. మెల్లిగాలేచి ఆమె మీదకువంగి ముద్దుపెట్టుకున్నాడు. ఐనా జానమ్మకు మెళకువరాలేదు. నిద్రలో చిరునవ్వు నవ్వింది జానమ్మ...

సత్యానందానికి మనస్సు ఉర్రూతలూగింది. శక్తికొలదీ గాఢంగాకావలించుకున్నాడు. జానమ్మ ఉలిక్కిపడిలేచింది.





"ఏమిటిది?" అంది జానమ్మ... మెల్లిగా నవ్వి "పగలల్లా అలసిపోయివచ్చాను... నాకు కొంచెమన్నా విశ్రాంతి యివ్వవ్..." అంది తలనిమురుతూ...

సత్యానందానికి హృదయం చల్లబడి పోయింది. ఏమీమాట్లాడకుండానే లేచి వచ్చి తన మంచంమీద పడుకున్నాడు. తన భార్యను...యిష్టాను సారంగా ప్రవర్తించటానికి ధైర్యంలేకపోయింది. ఆమె అతన్ని నిరసిస్తుందని కాదు...కాని ఆమెను ఆసమయంలో, యిష్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించటం...అతనికిచేతకాక పోయింది...మొండితనాన్ని ప్రదర్శించ లేక పోయాడు...

ఏమీ జరుగనట్టుగానే జానమ్మ మామూలుగా నిద్రపోతూంది. సత్యానందం తనని తాను 'పిరికి పంద' అనితిట్టుకున్నాడు... ఆలోచనలతో వేడెక్కిన మెదడు అతనికి మగతనిద్రను ప్రసాదించింది...

తెల్లవారిన తర్వాత సత్యానందానికి ఆయింట్లో ఉండ బుద్ధి వెయ్యలేదు. జానమ్మ ప్రక్కఊరిలో కాన్పుకేసు చూడటానికి బయలుదేరి వెళ్లబోతోంది. రోజూ ఆమె తనరోగులను గురించిచెప్పే విషయాలుకూడా అతనికి యిష్టాన్ని కలిగించలేదు...

"నేను ఊరువెడుతున్నా" అన్నాడు.

"ఏమైనా...పని ఉందా" అంది జానమ్మ...

"వుంది...వెడుతున్నా" అన్నాడు.

"త్వరగా రాండి..." అని వెళ్లిపోయింది జానమ్మ. సత్యానందం స్టేషనుకు వెళ్లి తనకు కనబడిన రైలుఎక్కాడు. ఒకచోటికి వెళ్ళాలని వుద్దేశంలేదు...టిక్కెట్టు వున్నంతవరకూ ప్రయాణం చేసాడు...ఆ ఊరల్లా వుద్దేశ్యం లేకుండానే అలసి పోయేటంత వరకు తిరిగాడు...లోకంలో తనలాంటి వ్యక్తి ఎవరైనా వున్నాడా అని పరీక్షగా చూసేవాడు. జీవితంలోని యీ తరహా ఆంతరంగిక వ్యవహారాలు వ్యక్తులతో సన్నిహిత సంబంధంవుండి, వారు వెళ్లబోసుకుంటేనేగాని, యితరులకు తెలియటం సాధ్యం కాదన్న విషయం అతనికి తెలియకకాదు. ఐనా అతని మనస్సు అలా ఆందోళనపడింది.

మెల్లిగా విజయనగరం చేరుకున్నాడు సత్యానందం. అక్కడమాత్రం అతని హృదయం కొంతవరకు కుదుటబడింది. వారంరోజులు సులభంగా గడిచిపోయాయ్...తన దగ్గరవున్న డబ్బుకాస్తా ఆఖరు కావచ్చింది. తిరుగు రైలులో ఇంటికి చేరుకున్నాడు.

గేటు తీసుకుని లోపలికివచ్చి మెట్లు యెక్కాడు. నవనీతం యివతలికి వచ్చింది. ఆమెనుచూసి సత్యానందం కళ్ళువపుగించాడు. తెల్లటిచీరలో, ఆమె అందం అతన్ని ఆకర్షించింది. తీర్చిదిద్దిన ఆమె శరీరం...అతని కాళ్ళను ముందుకుకదలనివ్వలేదు...

"డాక్టరమ్మగారి కోసమేనా" అంది నవనీతం. సత్యానందం మాట్లాడలేదు. ఆమెవైపు తదేకదీక్షగా చూస్తున్నాడు...నవనీతం యీ అపరిచిత వ్యక్తి తనవైపు ఆ విధంగాచూడటం...ఆమె సిగ్గుతో తలవంచుకుంది.

"డాక్టరమ్మ లేరు...సాయంకాలానికి వస్తారు. అప్పుడురండి" అంది.

ఇంతలో మామ్మ వీధిగుమ్మంలోకివచ్చి సత్యానందాన్ని చూసింది. "అదేమిటి నాయనా...వీధిలోనే నిలబడిపోయావ్...లోపలికిరా... అమ్మాయి రామన్న గారింటికి వెళ్లింది. వారి అబ్బాయికి టైఫాయిడ్ ట...సాయంకాలానికి తిర్గి వస్తుంది." ఒక్కగుక్కలో చెప్పేసింది. మామ్మ మాటలు వినటంతో, సత్యానందం తిరిగి యీ ప్రపంచంలో పడ్డాడు.

"ఈ అమ్మాయి ఎవరు మామ్మా" అన్నాడు.

"అమ్మాయి పిలిపించింది నాయనా...నర్సుగావచ్చింది" అంది. నవనీతంతో "బాబుగారు...డాక్టరమ్మ పెనిమిటి" అంది అప్యాయంగా...

సత్యానందం లోపలికి వచ్చాడు. తన గదిలోకి పోయి బట్టలుమార్చుకుని వరండాలో కుర్చీలో కూర్చున్నాడు. మామ్మ కాఫీ తెస్తానని యింటిలోకి పోయింది.

"తెలియక అన్నాను...క్షమించాలి" అంది నవనీతం తలవంచుకుని...

"క్షమాపణ ఎందుకు...మీరేమన్నారని" సత్యానందం అన్నాడు...మామ్మ ఫ్లాస్కులో కాఫీ తెచ్చి సత్యానందందగ్గర పెట్టి "నాయనా...యింటికి చుట్టాలు వచ్చారుట...వెళ్లివస్తాను" అందిమామ్మ.

"వెళ్లిరా... మామ్మా" అన్నాడు సత్యానందం.

మామ్మ నవనీతంతో "అమ్మాయ్ బాబుగారికి ఏదన్నా అవసరమేమో...కనిపెట్టి వుండమ్మా" అనిచెప్పి వెళ్లింది. నవనీతం తలవూపింది...

సత్యానందంఫ్లాస్కు తీసుకోబోయాడు "నేను కప్పులో కాఫీ పోస్తాను...వుండండి" అంది నవనీతం...

"తమకు...శ్రమ..."

"నన్ను అంత మర్యాదగా పిలుస్తున్నారు...మామూలుగానే పిలవండి...ఏనా నాకు శ్రమయేమీలేదు" నవనీతం అంది. సత్యానందం ఆమె కలుపుగోలుతనానికి నవ్వుకున్నాడు...

"ఏమని పిలవమంటారు...?"

"మామూలుగా డాక్టరమ్మగారు పిలిచినట్టే" నవ్వుతూ "పేరుపెట్టి పిలవండి..." కాఫీగ్లాసులోపోసి ముందు పెట్టింది...

"మీరుకూడా తాగాలి" అన్నాడు.

"ముందు మీరు తాగండి...ఇంకా యింట్లో వుంది" అంది నవనీతం...

సత్యానందం పట్టుపట్టాడు. అతని పట్టుదలనుచూసి నవనీతం నవ్వుకుంది. తనూ కాఫీ తెచ్చుకుని కూర్చుంది.

నవనీతంను సంబంధించిన వివరాలు తెలుసుకోవాలని సత్యానందానికి కుతూహలంగా వుంది. కాని ఆమె ఏమను కుంటుందోనని అనుకున్నాడు. ఎన్నోవిషయాలు అడగాలనుకున్నాడు. కాని "మందులు నువ్వే యిస్తావా? పరీక్షలు ప్యాసైనావా?" మొదలైన చొప్పదంటు ప్రశ్నలు వేసాడు. కాఫీ తాగినగ్లాసులు తీసుకుని నవనీతం వెళ్ళిపోయింది. డిస్పెన్సరీలో మందులు తయారుచేస్తూ తన పనిలో లీనమై పోయింది.

సాయంకాలానికి జానమ్మ తిరిగి వచ్చింది. ఆమెవచ్చేసరికి సత్యానందం యింట్లోనే వున్నాడు.





"ఎప్పుడు వచ్చావ్" అంది.

"పొద్దున్న" అన్నాడు. మామ్మ ముగ్గురికీ వడ్డించింది. నవనీతం కూడా వారింట్లో సేవుంటోంది, రాత్రిపడుకున్నాక "నాకుపని ఊపిరి సలుపకుండా వుంది. పొరుగూళ్లకు తరుచు వెళ్లవలసి వస్తోంది. ఇంటికి ఎవరువచ్చినా మందుయిచ్చేదిక్కులేదు. అందుకనినవనీతాన్ని పిలిపించాను" అంది జానమ్మ.

సత్యానందం ముభావంగా తల వూపాడు. జానమ్మ మళ్ళీ అంది "చాలా మంచిది. చురుకైనపిల్ల...ఆమె వేరేవుండటం ఎందుకని మనింట్లోనే వుండమన్నాను."

"దానికేం... వుండవచ్చు... నీకు సాయంగా వుంటుంది" అన్నాడు సత్యానందం తనకు అంటీ అంటనట్టుగా...

రోజులు గడిచి పోతున్నాయ్... సత్యానందం యిది వరకల్లా ఏమీతోచక పోతే షికారుకని పోతూండేవాడు. సాధారణంగా నవనీతంతో బాతాఖానీ వేస్తున్నాడు. ఎవ్వరూలేని ఆయింట్లో సత్యానందం నవనీతంలు కాలక్షేపానికైనా ఒకరితో వొకరు పిచ్చాపాటీ మాట్లాడక తప్పేదికాదు. జానమ్మ సాధారణంగా యింట్లో వుండేదికాదు. రోగులను చూసిరావటంతోనే ఆమెకు సరిపోయేది.

సత్యానందంను నవనీతం పూర్తిగా అర్థం చేసుకుంది. తను డిస్పెన్సరీలో వుంటే...ఎదురుగది సత్యానందానిది...ఎప్పుడూ పుస్తకం చాటున...యేదో ఒక వంకతో తన వైపు సత్యానందం చూడటం ఆమె గమనించక పోలేదు.

నవనీతం సూక్ష్మగ్రాహి. ఈ యింటికి వచ్చిన కొద్దిరోజులలో డాక్టరమ్మ సత్యానందాల దాంపత్య జీవితాన్ని ఇట్టే పసికట్టింది. సత్యానందం స్థితిపై ఆమెకు పూర్తిగా జాలివేసింది.

సాయంకాలం షికార్లకు వెళ్లటం కూడా మానివేసాడు సత్యానందం. నవనీతంతో మాట్లాడటమే అతనికి హాయిగా తోచింది. తనంటే ఎంతో గౌరవంచూపుతోంది. తనకు యేది కావలసివచ్చినా అడగకుండానేఅన్నీ సమకూర్చేది. చిందరవందరగా వున్న తనగదిని ఒక స్థితిలోకి తెచ్చింది నవనీతమేనని గ్రహించాడు. తనకు వ్యక్తిత్వం అంటూ లేదన్న దృఢ అభిప్రాయం అతనిలో పాతుకుపోయింది. కాని నవనీతం గౌరవంగా, తనను ఒక మనిషిలా చూడటం ఆమెయందు అతనికి ఒక రకపు సన్నిహితత్వాన్ని యేర్పరిచింది.

ఆ రోజున సత్యానందం నిద్రలేవక మునుపే జానమ్మ కాఫీతాగి ఒకరోగిని చూసి రావటానికి వెళ్లిపోయింది. సత్యానందం నిద్రలేచాడు. ఆరోజున మామ్మ రాదని అతనికి తెలుసు. యెదురుగా బల్లమీద వున్న కాఫీచూసి ఆశ్చర్యపోయాడు. జానమ్మ పెట్టిందేమోననుకుని 'అంత అదృష్టమా' అనికూడా అనుకున్నాడు.

సత్యానందం నిద్రలేవటంచూసి నవనీతం వచ్చింది. "కాఫీబల్లమీద పెట్టాను. చల్లారి పోతుంది...తాగండి" అంది.

"జానమ్మ వెళ్ళిందా?" అన్నాడు.

"పదిగంటలకల్లా తిర్గివస్తానన్నారు" ఇద్దరూకూర్చుని కాఫీతాగుతున్నారు.

వుదయకాలపు యెండ అంత తీక్ష్ణంగాలేదు. వసారాలోకి సూర్యకిరణాలు పడుతున్నాయ్...

"నవనీతం... యింతకుముందు ఏ ఊరిలో వుండేదానివి..." అన్నాడు సత్యానందం...

"కాకినాడలో..." నవనీతం అంది. "అక్కడ నర్సుగా పనిచేస్తుండేదాన్ని ...ఆ డాక్టరు జానమ్మగారి స్నేహితురాలు. యెవరినైనా పంపమని ఉత్తరం వ్రాసిందట...నన్ను పంపించారు"

సత్యానందం శ్రద్ధగా వింటున్నాడు. ఆమె మొగంలో జీవితపు ఆఘాతాల చిహ్నాలు పూర్తిగా కనపడుతున్నాయ్. వయస్సులో చిన్నదైనా అనుభవం బాగా వున్నదని స్పష్టమైంది.

"నీకు బంధువులు యెవరూ లేరా నవనీతం?"

"లేకేం...ఒక్క చెల్లెలు వుంది. చదువుకుంటోంది. దాని బ్రతుకు అది బ్రతకగల్గితే నాకు అదేచాలు. ఆ పిల్ల తప్ప 'నా' అన్నవాళ్లు యింకెవ్వరూ లేరు... అమ్మా నాన్నా చిన్నప్పుడు ఈలోకం వదిలి పోయారు" అంది నవనీతం.

"చాలా కష్టాలు పడ్డావ్...నీదిచాలా విషాద జీవితం..." అన్నాడు.

నవనీతం నవ్వింది. "కష్టపడ్డాను కనుకనే...యెప్పుడు కొద్దోగొప్పో సుఖిస్తున్నా" అంది.

ఇంతలో యెవరో మందుకని వచ్చారు. నవనీతం లేచి వెళ్లిపోయింది. ఆమెవైపు సత్యానందం పూర్తిగా ఆకర్షింపబడ్డాడు. తన కష్టాలకు సానుభూతి పరుడు సత్యానందంపై నవనీతానికి అభిమానం ఏర్పడింది.

## 3

ఆ రోజున ప్రొద్దున్న నుంచీ వర్షం కురుస్తూనే వుంది. జానమ్మ యింటివద్ద పూర్తిగా విశ్రాంతి తీసుకోదలచింది. నవనీతం, సత్యానందం, జానమ్మ ముగ్గురూ కబుర్లలో మునిగిపోయారు. సత్యానందంలో ఈనాడు పూర్తిగా ఆనందం... తృప్తి కనపడుతున్నాయ్... మామ్మకు ఆ రోజున అనుకోకుండానే అవాంతరం కల్గింది. దూరపు బంధువులలో ఒకామె చనిపోయింది. పరామర్శకు, తన మనుమడ్ని తీసుకుని వెళ్లిపోయింది.

మామ్మ రాని రోజుల్లో యింటి పనులన్నీ నవనీతం చేసేది. అది ఒక భారంగాను, కష్టంగాను ఆమెకు ఎన్నడూ తోచలేదు. ఇంటిలో ఒక వ్యక్తిగా మసలుతున్న నవనీతానికి, అది తన బాధ్యత అని కూడా తోచింది. వంటప్రయత్నం చెయ్యటానికి నవనీతం యింటిలోకి వెళ్లింది.

"నవనీతం మంచిది... మన కుటుంబంలో పిల్లలా కలిసిపోయింది." అంది జానమ్మ సత్యానందంతో...

సత్యానందం నవ్వాడు. జానమ్మకు ఆమెమీదగల అభిప్రాయాన్ని తనుకూడా సమర్థించాడు. నవనీతం అతనికి నిజానికి ఆప్తురాలయింది. జానమ్మకంటె కూడా తను నవనీతంవైపు ఆకర్షింప బడటానికి గల కారణాలను సత్యానందం ఆలోచించ దలుచుకోలేదు.

ఇద్దరు మనుష్యులు వర్షంలో తడుస్తూ జానమ్మ యింటికి వచ్చారు. పూర్తిగా తడిసి ముద్దయి పోయారు.





"అమ్మా...రక్షించాలి. పిల్ల అమితంగా బాధ పడుతోంది...తొలికాన్పు ...నువ్వే మళ్లీ ఆమెకు ప్రాణం పొయ్యాలి." తడబడే మాటలతో, ఏడుస్తూ డాక్టరమ్మ రెండుకాళ్ళు పట్టుకున్నాడు.

"భయపడకు బాబూ...నేనువస్తాగా ...ఇల్లు ఎంతదూరంలో ఉంది." అంది జానమ్మ...

రెండవ మనిషి జవాబిచ్చాడు. "ఏడు మైళ్లు ఉంటుంది"...కష్టమనుకోకుండా వచ్చి పుణ్యం కట్టుకోతల్లీ."

"పాపం...ఆపద ఎవరికైనా వచ్చేదే ...నేవెళ్లివస్తా" అంది సత్యానందంతో ...నవనీతంను పిలిచింది. ఆమె గొడుగు మందుల సంచీ జానమ్మకు యిచ్చింది.

"మీరు భోజనం చెయ్యండి... నాకోసం ఎదురుచూడవద్దు... అక్కడే ఎక్కడన్నా యీపూటకు తిండితింటా ...వీలయితే సాయంకాలానికి తిరిగివస్తా" జానమ్మ వర్షంలోనే ఆ యిద్దరు గ్రామస్థులతో వెళ్లిపోయింది. సత్యానందం ఆమె వెళ్లిన దారివైపే కనపడినంతవరకు చూస్తూ కూర్చున్నాడు. నవనీతం యింటిలోపలికి వెళ్లిపోయింది.

సత్యానందం చదువుకుందామని ప్రక్కనే ఉన్న పుస్తకం తీసాడు. అతనికి యిష్టం లేక పోయింది. పుస్తకం మూసివేసి కుర్చీలో కళ్లుమూసుకుని పడుకున్నాడు. తనజీవితం యింతేనా అనుకున్నాడు. ఆనందంగా గడిచి పోతున్న కాలం, తిరిగి బాధాకర మయింది. వాళ్ల బాధ వాళ్ళది. తను యిష్టపడక పోయినా, జానమ్మ వెళ్లక మానదని అతనికి నిశ్చయంగా తెలుసు. అందుకనే తను ఏమీ చెప్పకుండా ఊరుకున్నాడు.

కొంతసేపటికి నవనీతం వచ్చింది. కుర్చీ దగ్గరగా నిలబడి నవ్వుతూ "భోజనానికి లేవండి బాబూ...తర్వాత నిద్రపోదురుగాని" అంది.

సత్యానందం కళ్లుతెరచి చూసాడు. అంతదగ్గరలో ఆమె అపూర్వ సుందరిగా కనిపించింది. ఎవరో కొత్తవ్యక్తికి తనంటే గల శ్రద్ధ అతనికి సంతృప్తిని కలుగచేసింది. మెల్లిగాలేచి వెళ్లాడు.

నవనీతం వడ్డించిన విస్తరి ముందు కూర్చున్నాడు. ఇంకా వర్షం కురుస్తూనే ఉంది. అతనికి తిండిపై దృష్టిపోవడం లేదు. తనకు సమీపంలో ఉన్న నవనీతం, వెర్రులెత్తించింది. ఎన్నాళ్లనుంచో అణగి ఉన్నకోర్కె, ఒక్కసారిగా విజృంభించింది.

"ఏమిటి ఆచూపు... ఎక్కడికీ పోను...తర్వాత చూడవచ్చు... ముందు భోజనం చెయ్యండి" అంది నవ్వుతూ... ఆమెనవ్వు సత్యానందానికి ఒకఆసరా... ధైర్యంతో తను ముందుకు పోవటానికి దోహదాన్ని కలుగచేసిందని చెప్పవచ్చు.

దగ్గరలోనే నిలబడి ఉన్న నవనీతం దూరంగా వెళ్లబోయింది. ఆమెపైట చెంగు పట్టుకున్నాడు...

"ఏమిటి మరీను... ఎవరన్నా చూస్తారు వదలండి"

జోరున వర్షంలో ఆయింటి దరిదాపులకు యితరులు రావటం అసంభవం... ఐనా నవనీతం అతనిని అడ్డుపరుస్తూనే... ఆకర్షిస్తోంది.

కూర్చున్నవాడల్లా సత్యానందంలేచి ఆమెను గట్టిగా కావిలించుకున్నాడు. తప్పించుకుందామని నవనీతంచేసే ప్రయత్నాలకు విలువ లేకపోయింది. ఆమె యవ్వనం పూర్తిగా అతనికిలొంగి, ఆత్మార్పణం కావించుకుంది.

సత్యానందం అలసి పోయి తిండి తిన కుండానే వచ్చి తన గదిలో కూర్చుండి పోయాడు.

తన మొరటు తనానికి నవనీతం క్షమించదని, యీ విషయం అల్లరి చేస్తుందేమోనని కూడా భయపడ్డాడు. సత్యానందానికి ధైర్యం పూర్తిగా నశించి పోయింది.

వెనుక నుంచి తన బుజాలపై యెవరో చేతులు వేసినట్టు తోచింది, సత్యానందానికి. కళ్ళు తెరచిచూశాడు...నవనీతంలో ఏకోశానా కోపంలేదు. చిరునవ్వు నవ్వుతో 'ఇకనైనా రండి...భోజనం చేద్దురుగాని' అంది.

సత్యానందం హృదయం తేలికపడింది అతని మొగంలో విషాద ఛాయలు మాయమయ్యాయ్... నవనీతం అతని చెయ్యి పట్టుకొని లోపలికి తీసుకు పోయింది.

* * *

ఏదైతే తనకు లేదనుకున్నాడో... దానిని నవనీతం సమకూర్చింది. జానమ్మ తనకు యివ్వలేని ప్రేమ ... శుశ్రూషలు నవనీతం నుంచి సత్యానందం పొంద గలిగాడు. ఈ యింట్లో జీవితం దుర్భరమని పించింది మొదట్లో...కాని ఆ యిల్లే యిప్పుడు స్వర్గంలా తోచింది.

జానమ్మకు ఏమీ సూచన మాత్రంగానైనా తెలియకుండా యిద్దరూ ప్రవర్తించేవారు. సత్యానందంలో యిదివరకటికంటె కొంత మార్పును గమనించింది జానమ్మ. సంతోషంగా, ఆరోగ్యంగా ఉన్న సత్యానందం జానమ్మకు ఏచింతా లేకుండా చేసాడు. అతను ఆరోగ్యంగా వుండటమే జానమ్మకు కావలసిన విషయం.

నవనీతం పూర్తిగా సత్యానందాన్ని అర్థం చేసుకుంది. ఎంత ప్రాక్టీసు వున్నా, ఆయనపట్ల జానమ్మ ప్రవర్తిస్తున్న పద్ధతి ఆమెను మొదట్లో విచారాన్ని కలుగ చేసినా...తను ఆలోటును పూర్తి చేసింది. సత్యానందమైనా వాంఛించ తగిన మనిషేనని నవనీతం నమ్మింది.

జానమ్మ మామూలుగానే రోగుల సేవలో మునిగి తేలుతూ యింటి పట్టునే వుండేదికాదు అసలు సత్యానందం నవనీతంల విషయమై ఆలోచించ టానికే ఆమెకు అవకాశం లభించలేదు. కాని ఒకరోజున నిజం తెలుసుకుంది.

సాయంకాలం వరకూ తిరిగి రాదనుకున్న జానమ్మ మధ్యాహ్నానికి యింటికి వచ్చింది. గుమ్మంలో అడుగు పెడుతూ చూసిన దృశ్యానికి ఆమె నిర్ఘాంత పోయింది. ఈవిధంగా జరుగు తుందని ఎన్నడూ ఊహించలేదు. నవనీతం సత్యానందం ఒడిలో వుంది. యితరధ్యాసే లేకుండా ఆమెను అతను ముద్దుపెట్టుకుంటున్నాడు.

"నవనీతం" అంది జానమ్మ. ఆమె కళ్లు ఎర్రగా మండిపోతున్నాయ్... నవనీతం ఎగిరి ఒక్కగంతు వేసింది. పిడుగుపడినా భరించ గల్గేదేమో కాని ...యీసన్నివేశానికి నవనీతం తట్టుకో లేక పోయింది.





డాక్టరమ్మవైపు చూడలేక నవనీతం తలవంచుకునే యింటినుంచి బయలుదేరి వెళ్లిపోయింది. "ఛీ...కృతఘ్నురాలా ..." అని డాక్టరమ్మ అన్నమాటలు ఆమెకు వినిపించాయ్... అవమానంతో కృంగిపోయి వెనక్కు తిరిగి చూడలేక పోయింది.

సత్యానందం కుర్చీలోనుంచి లేచాడు. నెమ్మదిగా తనూ గుమ్మం దాటాడు.

"యెక్కడికి" అంది జానమ్మ...

"నవనీతంతో బాటే" అన్నాడు.

యెవరితోనైతే తన జీవితం సుఖవంతం అవుతుందని అనుకున్నదో... ఆ వ్యక్తిని...చూసేసరికి జానమ్మకు మతి పోయింది. తన నమ్మిక, ఆశలు భగ్నం చేశాడు.

"ఇంకా సిగ్గులేకసా... వెళ్లటం" అంది.

వెడుతున్న సత్యానందం వెనక్కు తిరిగాడు. నిశ్చలంగా ఆమెవైపు ఒకసారి చూసి "పొరబడుతున్నావ్" అన్నాడు. "సిగ్గుపడవలసిన అగత్యం నాకులేదు... పెళ్లిచేసుకున్నావ్...కాని ఏరోజునన్నా నాకు ఏదికావాలో కనుక్కున్న పాపాన పోలేదు...ఎంతో ఆశతో దగ్గరకువచ్చిన రోజుల్లో...నన్ను నిరుత్సాహ పరచావ్ జానమ్మా...కుక్కపిల్లను పెంచినట్టుగా ...ఆప్యాయంగా పెంచావ్... కాని తేడాను గమనించలేక పోవటం విచారాన్ని కల్గిస్తోంది...ఇద్దరం పొరబడ్డాం ...నీదగ్గర పొందలేనిది...నవనీతం నాకు సమకూర్చింది."

సత్యానందం మళ్లీ మాట్లాడకుండా... నవనీతం వెళ్లిన దిక్కుగా తొందరగా నడిచివెళ్లిపోయాడు.

జానమ్మ ఏమీమాట్లాడలేకపోయింది.

"పొరబడ్డానా..." అని ఒకసారి తనలోతాను గొణుగుకుంది. రెండు కన్నీటి బిందువులు కిందపడ్డాయ్.





# విన్నారా?

మానవల్లో వలెనే అనేక వానరజాతుల్లోని ఆడకోతులు బహిష్టవుతూంటవి. ఒకేరితితో మూడోవొంతు ఆడకోతులు గర్భాన్ని ధరించినవి. కోతులమీద ఎన్నో పరిశోధనలు జరుపబడినవి. సరి సమానకాలంలో బహిష్టుకావటంవల్ల సరిగ్గా గర్భధారణకు ఏది అనువైనరోజు అనే విషయాన్ని శాస్త్రజ్ఞులు తేల్చి చెప్పగలిగారు. బహిష్టు పూర్తయాక 11-వ రోజు గర్భధారణకు ఎంతో అనువైనరోజు !

17-వ రోజు దాటాక జరిగే సంభోగంవల్ల – గుడ్డు పొదగబడే అవకాశం బొత్తిగా లేకుండా పోతుంది. 11-వ నాడు కలపటంవల్ల నూటికి 30 కోతులు ఒకే కలయికతో గర్భాన్ని ధరించవవి. 6-వ నాడు కలపటంవల్ల 69 కలయికల్లో నూటికి 4 కోతులు మాత్రమే గర్భాన్ని ధరించినవి.

* * * *

లండన్‌లో వివాహాలమీద పరిశోధనలుచేసే ఒకాయన తన అనుభవంలో—నూటికి 93 స్త్రీలుతమ వైవాహిక జీవితంలో అసంతృప్తి పడ్డట్టు చెపుతున్నాడు.

డాక్టర్ ఎడ్వర్డ్ గ్రిఫిత్ తన అనుభవంలో నూటికి 39 మంది గృహిణులు తమభర్తలవల్ల తృప్తిపడటంలేదని తేల్చాడు.





మరో వెయ్యిమంది దంపతుల విషయంలో చేసిన పరిశోధనలలో ప్రతి ముగ్గురు గృహిణులలోనూ ఒకామెకు దాంపత్యజీవితం ఎంతో అసంతృప్తికరంగా వున్నట్లు తేలింది.

ఇదంతా సరైన సెక్స్‌విజ్ఞానం లేకపోవటంవల్లనే జరుగుతోందనీ, నూటికి ముగ్గురు మాత్రమే యీ విజ్ఞానాన్ని కలిగి వున్నారనీ శాస్త్రజ్ఞులు ధృఢంగా విశ్వసిస్తున్నారు.

* * * *

మానసికమైన బాధ–నెలలు, సంవత్సరాల పర్యంతం బహిష్టును ఆప గలుగుతుంది. ఆ మానసిక బాధ తగ్గగానే కొంతమందికి తిరిగి బహిష్టు ప్రారంభమౌతుంది. మరి కొంతమందిలో అది లోతుగా పాతుకుపోవటంవల్ల—వయస్సు ముదిరిన ఆడదానివలె మరి బహిష్టు కనిపించదు.

ఎక్కువగా బహిష్టు కనిపించని స్త్రీలు, లేక చాలాకాలయాపనతో బైటవుండేవారు ఎవరా అని చూస్తే—సామాన్యంగా వివాహం నిషేధించబడ్డ నర్సులూ, భర్తలులేని విధవలూ, చదువు సంధ్యలకుగాను దూరదూరాన ఉండిపోవలసిన విద్యార్థినులూ, సరైన సెక్స్ విజ్ఞానం లేక, గర్భం వొస్తుందేమోనని భయపడే స్త్రీలు మొదలైన వారికి యీ బహిష్టు వక్రమార్గాన నడుస్తుంది.

తనకు ఎంతో ప్రియమైన భర్త, స్నేహితుడు లేక రక్తసంబంధమున్న బంధువు పోయినప్పుడు స్త్రీకి బహిష్టు ఆగి పోవొచ్చును. లేదా ఏదన్నా ప్రాణాపాయంనుంచి తప్పించుకొన్నప్పుడు, ఎంతో బాధతో కూడిన పోట్లాటల్లో పాల్గొన్నప్పుడు యీ ప్రమాదం సంభవించవొచ్చు. నరాలు ఎంతో బిగుసెక్కి ఒక్కసారిగా విడుదలకావటం వల్ల అవి దెబ్బతినటం జరిగి యీ పరిస్థితి ఏర్పడుతుంది. యీ బహిష్టు ఆగటం కొన్నికొన్ని జబ్బులవల్లకూడా రావొచ్చు. అదికాక ఇంకా

ఏ ఇతర కారణాలవల్లనైనా అది సంభవిస్తే మళ్ళీ యథాస్థితికి తీసుకు రాగలిగే అవకాశం వుంటుంది.

* * * *

హడ్సన్ నదిలో దొరికిన ఒకచేపకు ఆడచేపకూ, మొగ చేపకూ ఉండవలసిన రహస్యాంగాలు రెండూ ఉన్నవి. ఇలాటిది చాలా అరుదు. అమెరికాలోని ఫిషరీస్ కౌన్సిల్ వారు దాన్ని దాచి వుంచారు.

* * * *

ఆర్కాన్‌సాన్‌లోని క్లార్క్స్‌విల్లీలో 31 సం. ల వయసున్న గర్భిణి చనిపొయ్యాక—పిల్లను ప్రాణంతో బైటికి లాగారు.

తల్లిచావు తరువాత రెండురోజులకు బిడ్డ ప్రసవించ బడవలసి వుంది. ఆపరేషన్ మొదలు పెట్టబొయ్యేముందు 5, 6 నిమిషాలక్రితమే తల్లిప్రాణం విడిచిపెట్టి వుంటుందని డాక్టరు నాబ్ లెక్కకట్టాడు. తల్లి గుండెజబ్బువల్ల మరణించింది. కనుకనే బిడ్డ బతికే అవకాశం వుంది. బిడ్డకు అరగంటవరకూ కృత్రిమంగా ప్రాణవాయువును ఇస్తేనేకాని తేరుకోలేదు !

* * * *

చికాగో ప్రభుత్వం కొత్తచట్టాన్ని చేసింది. దీని ప్రకారం కాబొయేభార్యాభర్తలు సెక్స్‌పాఠాలనూ, సెక్స్‌సత్యాలనూ తెలుసుకునేందుకుగాను, బడికి వెళ్ళవలసివుంటుంది. అదయ్యాక పరీక్షలో (Marriage Intelligence Test) ప్యాస్ కావలసివుంది.అక్కడ చెప్ప బడేపాఠాల్లోకుటుంబానికి కావలసినసామాగ్రినుంచీ,కుటుంబఖర్చులూ, ఒకరితో వొకరు సరిపెట్టుకునే విధానము, సంతానం కలిగేపద్ధతీ సుఖసంసారవిధానమూ మొదలైనవి బోధించబడుతవి. ఇదిగాక, సుఖ వ్యాధులు, ఇతర శరీరలోపాలు కూడాపరీక్షచేస్తేనేకాని వివాహానికి లైసెన్సు ఇవ్వబడకుండా తగిన కట్టుబాట్లు చేయబడినవి.



# సందేహాలకు... సమాధానాలు.

ఈ శీర్షిక పాఠకుల సందేహాలను ఆహ్వానిస్తుంది. సెక్సుకూ శారీర శాస్త్రానికి సంబంధించిన సమస్యలు ఎన్నో సమాధానాలు లేకుండానే చాలా కాలంగా మానవుల మనసుల్లో ఉండిపోయినవి. వాటిని తీర్చేందుకే ఇక్కడ ప్రయత్నం జరుగుతుంది.

అనుభవశాలియైన ఒకడాక్టర్ శరీరతత్వ రీత్యానూ, మానవమన స్తత్వ శాస్త్రరీత్యానూ, యీ జవాబుల్ని ఇస్తున్నాడు. ఒక్కొక్క చోట జవాబు సూచన మాత్రంగానే ఉండిపోతుంది. ఇతరకార ణాలు ఎన్నో వున్నా, ఒకవ్యక్తి నమ్మగలిగే కారణం మాత్రమే ఇవ్వబడుతూవుంది. శాస్త్రస్వరూపం పరిపూర్ణ రూపం దాల్చేవరకూ ఇలాటిది తప్పదు.

పాఠకులు పంపే ప్రశ్న లన్నిటికీ జవాబులు ఇవ్వటం కష్టం సాధ్యమైనన్ని ప్రశ్నలకు జవాబులు ఇవ్వబడుతవి. మీరు త్వరపడి నందువల్ల లాభం లేదు. క్రమపద్ధతిలో ఇది జరుగవలసి వుంటుంది.

సం॥ అభిసారిక]

1. నూతన దంపతుల సమాగమంలో వధువు సంపర్కాన్ని సహించలేక బాధపడి బెదిరి పోయింది. ఆ భయంవల్లనే ఆమెభర్తకు విముఖురాలుగా ఉండి పోయింది. ఇది ఎందుకు సంభవిస్తుంది? ఇలాటిది పురుషుడికి మాత్రం కలగదా ? దీనికి విరుగుడు ఏమిటి ?

యీ దేశంలో స్త్రీ చాలా సిగ్గును విధిగా కనబరచవలసిన అవసరంవుంది. ఎంత చిన్న విషయానికైనా ఆమె సిగ్గుపడి పోతుంది, కనీసం అలానటిస్తుంది. అందుకని కొన్ని విషయాలు లోకంలో సర్వసామాన్య మైనవి కూడా ఆమె నుంచి దూరం చేయబడే ఉంటవి.

యీ 'సిగ్గు' అనేది ఒక విధమైన భయమని చెప్పవొచ్చు. ఇది ఎవరిపట్ల— అనే ప్రశ్న వొస్తే, వివాహిత ఆమె భర్తపట్ల కాపరం మొదలైన కొన్ని సంవత్సరాల దాకా యిది జరుగుతూనే వుంటుంది. అతనితో మాట్లాడమంటేనే భయం, ఎదటపడటం అంతకన్నా భయం. అందుకని చాటుగా మాటుగా తప్పుకు తిరగటమే సాంఘికాచారమైంది.

ఇక ప్రస్తుత సంఘంలో జరిగే ప్రథమ సమాగమ సమయానికి సామాన్యంగా కన్యకు 15 సం॥ల యీడుమించదు. ఆమెకు సరైన లోకజ్ఞానం ఉండదని చెప్పవొచ్చు. పోతే వరుడు—మొగాడు కనుక లోకంలోని యితర మనుషులతో తిరిగి వారి విజ్ఞానాన్ని అనుభవాన్ని కూడా తెలుసుకొని ఉంటాడు కనుక కొంతవరకు లోకజ్ఞానం వున్నవాడుగానే తీసుకోవచ్చు. తనవలెకాక వధువు అమాయకురాలనే జ్ఞానం వరుడికి వుండదు. కామోద్రేకాన్ని ఆపుకోలేక తొందరపడటంవల్ల వధువుకు బాధ కలగటం సంభవిస్తుంది.

భయపడే వ్యక్తి తాలూకు శరీరకమార్పుల్ని గమనిస్తే మనిషి కుంచుకుపోవటం, ప్రతి అంగమూ తన మామూలుస్థితికన్న దిగజారిపోవటం జరుగుతుంది. సిగ్గుతాలూకు మానసిక పరిణామాన్ని గమనిస్తే తనకన్నా అనేకరెట్లు అనుభవంవున్న వ్యక్తితోడి స్నేహానికి ఆమె బెరుకుపడుతూనే వుంటుంది. అలాటి వ్యక్తితో ప్రవర్తించేప్పుడు ఎంతో జాగర్తగా వుండాలి.

ముందు ఆమెలోని మానసిక పరిణామాన్ని పోగొట్టాలి. సృష్టిలో రెండు విశిష్టజాతులుగా వధూవరులు జన్మించినా—యిద్దరూ సమానమేననే విషయాన్ని ఆమెకు నచ్చచెప్పాలి; నమ్మించాలి. మానసిక పరిణామం రాగానే ఆమెలో 'దడదడ' కాస్త తగ్గుతుంది. మామూలు వ్యక్తివలె మాట్లాడే స్థితి వొస్తుంది.

ఆ తరువాత ఆమెలో శారీరక పరిణామాన్ని తెచ్చే బాధ్యత వరుడికివుంది. తనవలెనే ఆమెకూడా మనిషనీ, తనస్థికేరావాలనీ, ఆమెను ఉద్రిక్త పరచిందే రతిలో సౌఖ్యంలేదనీ పురుషుడు గుర్తుంచుకోవాలి. ఏ మాత్రం త్వరపడ్డా ఆ మొదటిరాత్రి అనుభవం ఆ దాంపత్యంలో చిరస్థాయిగా మేలునో కీడునో కలిగించకమానదు!

స్త్రీ రహస్యాంగంలో ఒకసన్నని పొర—దీన్నే కన్నెపొర (Hymen) అంటారు—ఉంటుంది. ప్రథమ సమాగమంలో అది తెగిపోతుంది. అప్పుడు కొంతబాధ వధువుకు కలుగుతుంది. ఆపొర కొంతమందికి మరీమందంగా ఉండటంవల్ల పురుషాంగం రాపిడికి ఎంతోబాధ కలగకమానదు. అలాటి సమయంలో రతి మానేయాలి. ఒక్కొక్కప్పుడు రక్తస్రావంకూడా వుంటుంది. ఇక్కడ తొందర పడటం వల్లనే వధువు విముఖురాలై—భర్తను ఒక దెయ్యంగా తనను పీడించే పురుషునిగా చూస్తుంది. ఆ దాంపత్యంలో సౌఖ్యంఉండదు. ఇలాటి విపత్తు సంభవిస్తే ఒక్కొక్కప్పుడు డాక్టర్ అవసరమౌతాడు; శస్త్రచికిత్సకూడా అవసరమౌతుంది.





ఇదే విధంగా పురుషాంగం తాలూకు Frenumవల్లకూడా మొదటికలయికలో రక్తం వొస్తుంది. ఇందుకు భయపడాల్సిన పనిలేదు. నూతన దంపతులకు తగినవిజ్ఞానం వుంటే యీ అవస్థపట్టదు.

## 2. మగవారిలో 'మగతనం' లేని వాళ్లు ఉన్నట్టే, స్త్రీలలో 'స్త్రీత్వం' లేని వాళ్లు కూడా ఉంటారా? అలాటివారిని ఎలా తెలుసుకోగలుగుతాము?

ఉంటారు. కొంతమందిలో కొంచెం శ్రద్ధగా, సూక్ష్మంగా పరిశీలిస్తే కాని యిది తెలియదు. మన నిత్యజీవితంలో 'ఆమె మొగరాయుడు' అనటం అప్పుడప్పుడు కొందరిపట్ల వింటూంటాము. అలాటి స్త్రీలో స్త్రీత్వం తక్కువనీ, ఆ తక్కువను 'మగతనం' పూరించిందనీ మనం అర్థం చేసుకోవాల్సి వుంటుంది.


యీ స్త్రీత్వం తగ్గటం అంటే ఏమిటి? సహజంగా స్త్రీ మృదువైన శరీరం కలిగి, సన్నని కంఠధ్వనిని కలిగివుంటుంది. వెంట్రుకలు, రొమ్ము విషయంలో పురుషునికి వ్యతిరేకమైన శరీరనిర్మాణాన్ని కలిగి వుంటుంది. నడకలో ఎంతో నాజూకు, పనులు చేయటంలో చాలా నిదానాన్ని సూచిస్తూంటుంది. స్త్రీత్వమే తగ్గితే యీ చిహ్నాలు కూడా గమనించ దగ్గంతగా తగ్గుతవి. ఇలాగే మగవానితాలూకు చిహ్నాలు తక్కువగా కనిపించే పురుషునిలో కూడా మగతనం సన్నగిలిందని చెప్పవొచ్చు.

స్త్రీలో స్త్రీత్వం తగ్గటానికి పెద్దకారణం ఆమె ఓవరీస్ సరిగా పనిచేయకపోవటం. ముఖ్యంగా స్త్రీ సంతానవతి కానప్పుడు యిది మరీ ఎక్కువగా బైటపడుతుంది. స్త్రీకిబాగా వయసు ముదురుతే పురుషునివలె వెంట్రుకలు రావటం సర్వ సామాన్యం; అంటే ఆమె స్త్రీత్వానికి దూరమవుతుందని చెప్పవొచ్చు.

స్త్రీత్వం తక్కువగావుండే స్త్రీకి పురుషుడంటే ఏవగింపు కలగటం, ఎప్పుడూ యితర స్త్రీలతోడి స్నేహాన్నే వాంఛించటం, సంతానమంటే, పిల్లలంటే అయిష్టత యేర్పడటం జరుగుతుంది. యీవార—ఆమె శక్తులన్నీ యితరపనులమీద లగ్నమౌతవి. మామూలు స్త్రీకన్న ఎక్కువ పనిచేయటం, పడివడిగా నడవటం, పెద్ద బరువుల్ని మోయటం మొదలైనవి. యీ లక్షణాల్ని బట్టి కనిపెట్టవొచ్చు.

## 3. పెరుగుదలలో మానవ పిండం కొన్ని కొన్ని జంతువుల తాలూకు పిండానికి పోలికల్ని కలిగి వుంటుందని మీ ఆగస్టు సంచికలో చెప్పారు. జంతువుల పురుష వీర్యకణాలకూ, మానవ వీర్యకణాలకూ పోలిక ఏమన్నావుందా ?

పై తరగతుల జంతుజాలంలో యీ పోలికలు తప్పకుండా కనిపిస్తవి. ఐతేమన దృష్టి వీటిని పట్టుకోలేదు. చాలా శక్తివంతమైన మైక్రాస్కోప్ సహాయంతో దీన్ని చూడొచ్చు.




ఈ పక్క బొమ్మలో మానవ వీర్యకణం 1300 రెట్లు పెద్దదిగాచూపబడింది. ఇందులో మొదటిదిపక్క భాగం ఎలా ఉండేదీ తెలియ చెపుతోంది. 2వది ముందు భాగాన్ని చూపుతోంది. దీనికి మూడుముఖ్య భాగాలు ఉన్నవి. అవి a - తల, b - దేహం c - తోక. ప్రతి కణానికీ ఈ మూడు భాగాలూ వుంటవి. ఇవి శరీరంనుంచి విడుదల కాగానే వాటంతటవి ఈదుతూ తమ ఇష్టాను సారంగా కదులుతూ ఉంటవి. తల అంగుళంలో 6,000 వ వంతు వుంటుంది. పదునుగా దూసుకు పోయేందుకు వీలుగావుంటుంది ఇదే విధంగా పై తరగతి జంతువుల తాలూకు వీర్య కణాల్ని మైక్రోస్కోప్ కింద చూసినట్టయితే - మానవ వీర్యకణం తాలూకు భాగాలు లాటివే వీటికీ వుంటవనీ, అదే మాదిరి ఇవీ తమంతట తాముగా కదలగలవనీ తెలుస్తుంది.







ఈ పై బొమ్మలో వెయ్యి రెట్లు పెద్దవిగా చూపబడిన 'ఎద్దు' తాలూకు వీర్య కణాలు చూపబడినవి. మానవ కణాలకూ, వీటికీ భేదం చప్పున కనుక్కోవటం చాలా కష్టం, అన్నీ ఒకమాదిరిగానే వుంటవి. ఐతే ఇవి ఆయా జాతుల్ని సృష్టించేందుకు మాత్రమే పనికి వొస్తవనే మాటను మనం మరచి పోకూడదు.

**4. పిచ్చుక మొదలైన కొన్ని ప్రాణులు ఒకేసారి ఇంచుమించుగా 25 సార్లు సురత క్రియ జరుపుతవి కదా- వాటికి వీర్యం ఎక్కువా ? ఊరపిచ్చుక లేహ్యం తినటం వల్ల ఆ పటుత్వం మానవులకూ కూడా వంట పడుతుందా ?**

పక్షి జాతుల్లో ఎక్కువసార్లు రమించటమనేది సర్వసాధారణం. అది వాటికి ప్రకృతి సహజమైనదని అనుకోవచ్చు. అది వీర్యవృద్ధికి సంబంధం లేని విషయం. ఎలాగంటే- అవి ఒకే సారి అనేక గుడ్లను ఇవ్వగలుగుతున్నవి- దానికి ముఖ్య కారణాల్లో ఎక్కువ సార్లు రమించటంకూడా ఒకటై ఉండొచ్చు.

ఊరపిచ్చుక లేహ్యం విషయం ఖచ్చితంగా చెప్పటం కష్టం; పూర్వీకుల వైద్య సాహిత్యంలో దానికొక ప్రాముఖ్యత ఉన్నప్పటికీ, రతి ఎక్కువగా మన సత్త్వంమీద ఆధారపడి వుంటుంది; అంతేకాని ఈ మందులూ మాకులూ మింగటంవల్ల అనుకునేటంతగా రతిక్రీడలో పాల్గొన గలగటం సత్యదూరమైన విషయం !

**5. సంభోగం జీవలక్షణమనీ, అది శరీరశాస్త్రానికీ, మానసిక శాస్త్రానికీ సంబంధించినదనీ, జీవులకు అత్యవసరమైనదనే విషయంలో మీరు ఎంతవరకూ ఏకీభవిస్తారు ?**

సంభోగం ఒక్క జీవలక్షణమేకాదు. సృష్టివిధి—సృష్టిఆజ్ఞ ! సృష్టిని పరిశీలిస్తే రెండు ముఖ్యవిషయాలు గమనించవొచ్చు; 1 తనపోషణ. 2 తనసంతతివృద్ధి. ఇది సజీవప్రాణులన్నిటిలోనూ చూడనవుతుంది.

తన సంతతిని విస్తరింప జేయవలసిన అవసరం ప్రతిప్రాణికీవుంది. అదిలేనినాడు, దానికి ప్రాణులు అయిష్టతను రూపించిననాడు ఈ ప్రపంచమంతా వేలవంగా, బాధగా ఉండటమేగాక త్వరితకాలంలోనే బీడు అవక తప్పదు.

ఐతే ఈ సృష్టిలోకి ఇన్నిరకాల జంతువులు ఎలా వొచ్చినవనే విషయాన్ని ఆలోచిస్తే ఆశ్చర్యం కలుగుతుంది. ప్రాణులు క్రమంగా తమ తమ రూపాల్ని మార్చుకుంటూ కొత్తరకం జంతుజాలాన్ని సృష్టించేందుకు ప్రయత్నించి విజయాన్ని సాధించి ఉంటవి. ఒక రకం కొత్త జంతువు మొదటిసారి సృష్టించ బడిందో—ఇక ప్రకృతే దాన్ని వృద్ధిచేసుకునే మార్గాల్ని అన్వేషిస్తుంది. ఈ రకం పరిణామాల వల్లనే క్రమంగా మానవజాతి వొచ్చింది. ఇక ముందుకూడా ఈ జాతి మారే అవకాశం వుంటుందని శాస్త్రజ్ఞులు అభిప్రాయ పడుతున్నారు.

పూర్వకాలంలో కొన్ని జంతు జాలాలు మనం కనివిని ఎరుగనివి వుండేవి; అవన్నీ తమ జాతిని వృద్ధిచేసుకునే బాధ్యతను మరిచిపోయో, ప్రకృతి బాధలకు తట్టుకోలేకనో—మరే ఇతర కారణాలవల్లనో నశించిపోయినవి. యీసంగతి మనం ఎలా రుజూ చేయగలమనే సందేహం మీలో చాలామందికి కలుగుతుంది. ఆయా జంతువుల తోలూకు ఎముకలు—అస్థిపంజరాల్ని బట్టి జాతువు స్వరూపం 'ఇలా' వుండేది కదానని శాస్త్రజ్ఞులు నిర్ణయించారు. ఆ జాతులు కాలప్రవాహంలో కలిసిపోయి, కొత్త జాతులు సృష్టించబడినవి. ఆ కనిపించని జాతులు తిరిగి సృష్టించ బడగలవో, లేవో చెప్పటం కష్టం.

ఇలాటి ప్రమాదం జరగకుండా ప్రతిజాతీ జాగ్రత్తపడుతూవుంది. దీన్ని వాక నియమంగా భావించటం ప్రతిమానవసంఘమూ పాటిస్తూవుంది. స్త్రీ సృష్టికారిణి! బిడ్డలులేని స్త్రీని 'గొడ్డుమోతు' అని ఇతర స్త్రీలు గేలిచేస్తారు. అలాటి స్త్రీ మానసికంగా ఎంతో బాధపడుతుంది; తోటి స్త్రీలంటే ఆమెను ఎంతో తలవొంపుగా వుంటుంది. దీనికి కారణం ఏమిటి? మానవసహజమైన సృష్టివిస్తరణను తాను చేయలేక పోయినందుకు (ఇందులో పురుషుని బాధ్యతను సంఘం ప్రశ్నించక పోవటం మరీ అన్యాయం!) తన మానవత్వమే నశించినట్టు బాధకలుగుతుంది. కనుక దీన్ని జీవ లక్షణ మనేందుకు సందేహమేమీ అక్కర్లేదు.


మానవుడు మిగతా జంతుజాలంకన్న ఎంతో తెలివైనవాడు. జీవితాన్ని సుఖవంతం చేసుకునేందుకు కొత్తపద్ధతులు ఎన్నింటినో కనిపెట్టాడు. ముఖ్యంగా ఆనందాన్ని అనుభవించడం తన జన్మ హక్కనే విషయాన్ని అడుగడుక్కూ బుజువు చేస్తాడు. యీ ఆనందం ఎన్నో రకాలు. వీటిల్లోకల్లా రతిక్రీడలో కలిగే ఆనందం మరీ ఎక్కువైనది. సృష్టివిధి, ఆజ్ఞ మొదలైన వాటికన్న ఎక్కువగా ఇందులోని ఆనందమే మానవుణ్ని (ఇతర ప్రాణుల్ని కూడాను!) రతికి ప్రేరేపిస్తుంది. ఎంతో బరువుగా భారంగా కనిపించే బతుకులో రతి ఎంతో రిలీఫ్‌ను ఇస్తుంది. ఒక్క శారీరకంగానే కాక, మానసికంగా కూడా ఎంతో ఆనందం కలుగుతుంది. పెరిగే మనిషికి ఇది అత్యవసరం. కాని, ఎక్కువగా ఆనందాన్ని కోరటం ఏ మానవుడికీ తగదు. సరికదా దానివల్ల ఆయుక్షీణమూ, ఆరోగ్య నాశనమూ కొని తెచ్చుకోవటమే అవుతుంది.

**6. మానవ వీర్యం ఎక్కడ బయలు దేరుతుంది? అది గుడ్డును జేరేదాకా దాని మార్గాన్ని సూచించండి రతి ప్రారంభించినప్పుడే అది తయారవుతుందా? లేక కొంతనిలవ వుంటుందా?**

యీ కింది బొమ్మలో వీర్యం ప్రయాణం చేసే మార్గం సూచించబడింది. వీర్యం రతి ప్రారంభించి నప్పుడు తయారు కాదు. రతిక్రీడలో అదికదిలి ప్రయాణం చేయటం మొదలు పెడుతుంది.








ఇది **Testies** లో నుంచి బవాల్వెడలి దానికి కాస్త పైభాగంలో నిలవ వుంటుంది. దీనికి సుమారు 2 వారాల కాలం కావలసి వుంటుంది. రతి జరుగుతూన్న కొద్దీ ఇది బొమ్మలోని **A** అనే భాగానికి చకచకా పాకి వొస్తుంది. వొచ్చే మార్గంలో అది అనేక ఇతర ద్రవపదార్థాలతో కలిసి కొంచెంకొంచెగా పలచబడుతుంది. పురుషాంగంనుంచి అది బయల్వెడలటం ఎంతో వేగంతో కూడుకొని వుంటుంది. బిగుసుకొన్న నరాలన్నీ ఒక్కసారిగా తమశక్తి నంతటినీ వెదల గ్రక్కుతూ వీర్యానికి వొకగొప్ప వేగాన్ని ఇస్తవి. **A** నుంచి **B** వరకూ అదిపురుషుని శరీరంలో ప్రయాణం చేసే విధానం చూపబడింది. దీనికి కొన్ని సెకనుల కాలం సరిపోతుంది.

B నుంచి C వరకూ స్త్రీ శరీరంలోని ప్రయాణం చూపబడింది. దీనికి కొన్ని గంటల కాలం పట్టవొచ్చును. అనేక లక్షల కణాల్లో ఏదో వొక్కటి మాత్రమే స్త్రీ అండాశయంలోని గుడ్డును ముందుగా జేరుతుంది. అదంతా ఛాన్సుమీద ఆధారపడి వుంటుంది. వీర్యకణం అంగళంలో 600 వ వంతు పరిమాణంలో వుంటుంది. దానంతట అదిగా నిమిషానికి $\frac{1}{8}$ అంగుళం దూరం కదలగలుగుతుంది.

## 7. కవలలు జన్మించేందుకు కారణం ఏమిటి ?

దీనికి కారణాల్ని చాలావరకు ఊహించి చెప్పవలసిందే కాని, ఇది మిద్ధమని చెప్పటం కష్టం. యీ అవకాశాలు ఇలా వుండొచ్చు.

పురుషవీర్యకణం (Sperumatozoon) లో క్రోమోజాములు వుంటవి. ఇవి 48 రెండు రెండుగా కలిసి (pairs) జతలుగావుంటవి. ఇవే శరీరఛాయనూ, వంశపారం పర్యా వొచ్చే గుణగణాల్ని శిశువులో నిర్ణయిస్తవి. ఒక్కొక్క సారి ఒకే వీర్యకణంలో రెండుసెట్ల క్రోమోజోములు వుండొచ్చు. ఆ వీర్యకణం ముందుగా స్త్రీ 'ఓవమ్'ను ప్రవేశించి నట్టయితే ఆ ఒకే గుడ్డలో రెండు పిండాల్ని సృష్టించి పెంచగలుగుతుంది. పక్క పేజీలోని మొదటి బొమ్మలోని వీర్యకణంలో తలలో రెండుసెట్ల క్రోమోజోములు కనిపిస్తవి.


ఇదే విధంగా స్త్రీ 'ఓవమ్'లో న్యూక్లై (Nuclei) అనే సజీవపదార్థం (క్రోమోజోముల్లో ఇవి ఒక భాగం) సెట్లుగా—క్రోమోజోముల వలెనే వుంటవి. వీర్యకణంలో రెండు సెట్ల క్రోమోజోములవలెనే—ఓవమ్‌లోకూడా రెండుసెట్ల న్యూక్లై ఉండి వుండొచ్చును. అప్పుడుకూడా ఒకే పిండంలో ఇద్దరు శిశువులకు అవకాశం వుంది. 2-వ బొమ్మలో యిది సూచించబడింది.

దీనికి అవకాశంవుంటే శిశువులు పెరిగేందుకు తగినంత తావుకానీ, తల్లికి తగి నంత ఆరోగ్యం కానీ లేనట్టయితే ఒక శిశువు రెండో శిశువును నాశనం చేసేస్తుంది. లేక యిద్దరూ పెరిగే అవకాశంవుంటే సామాన్యంగా సరిసమానంగా రెండు పిండాలూ పెరుగుతవి. యిది 3-వ బొమ్మలో సూచించబడింది.

స్త్రీకి రెండు వైపులా రెండు 'ఓవరీస్' వుంటవి. సామాన్యంగా ఒక్కొక్క ఓవరీ ప్రతినెలా ఒక్కొక్క గుడ్డును పెంచి స్త్రీ గర్భకోశానికి పంపుతుంది. ఒకనెల ఒక ఓవరీ యీ పనిచేస్తే, రెండో నెలలో రెండోది ఆపనిచేస్తుంది. గర్భకోశంలోకి యీ గుడ్డు రాకపూర్వమే దానిలోకి పురుషవీర్యకణం ప్రవేశించినట్టయితే అది పిండమై పెరుగుతుంది. లేదా బహిష్టు రూపాన బైటపడుతుంది. గుడ్డుపెట్టి పొదగటం జంతువుల్లో ఎలాటిదో—యిక్కడ యిదికూడా దాదాపు అలాటిదేనని చెప్పవొచ్చు.








ఒక్కోక్కసారి ప్రమాద వశాత్తు బాగా పెరిగిన రెండుగుడ్లను ఒకే ఓవరీ వొదిలి పెట్టవచ్చును. లేదా రెండు ఓవరీలూ రెండుగుడ్లనూ ఒకేసారి విడుదల చేయ వొచ్చును. రెండుగుడ్లూ రెండు పురుషవీర్య కణాలచేత పొదగబడినట్టయితే గర్భంలో కవలలకు అవకాశంవుంది. ఒకే ఓవరీ పక్వమైన రెండుగుడ్లను ఒకేసారి విడుదల చేయటం 4-వ బొమ్మలో సూచించ బడింది.

రెండు గుడ్లు పొదగబడటం వల్ల వొచ్చే కవలలు 5-వ బొమ్మలో కనిపిస్తారు వీరిలో పోలికలు తక్కువ. విడివిడిగా మాయ (placenta) వుంది.

6-వ బొమ్మలో ఒకేగుడ్డులో పెరిగే కవలలు కనిపిస్తారు. వీరిద్దరికీ ఒకేమాయ వుంది. యీ కవలలు సామాన్యంగా ఎంతో దగ్గర పోలికల్ని కలిగి వుంటారు. ఇద్దరూ ఒకే మాయనుంచి తమ ఆహారాన్ని తీసుకొని పెరుగుతారు.

యీ కిందిబొమ్మలో గర్భకోశంలోని కవలల పెరుగుదల చూపబడింది.







1-వ బొమ్మ—రెండు పిండాలు ఒకేసారి పెరిగేందుకు వీలైన గర్భకోశం. ఇవి రెండు గుడ్లతాలూకు పిండాలుకనుక, రెండు మాయలూ విడివిడిగా ఉన్నవి. రెండు వీర్యకణాలూ రెండు గుడ్లనూ పొదిగినవి.

2-వ బొమ్మ—ఒకే గుడ్డులో పెరిగే పోలికలున్న కవలలు—ఒకే గుడ్డుకనుక ఒకే మాయలో పెరుగుతున్నారు. దీనికి ఒకే వీర్యకణంచాలు. రెండుసెట్ల క్రోమో జోములున్న ఒకే వీర్యకణంవల్లనైనా ఇది జరిగి వుండొచ్చు; లేదా రెండు న్యూక్లియైలున్న ఒకే గుడ్డువల్లనైనా ఇది జరిగి వుండొచ్చు.

3-వ బొమ్మ కవలలు ఇలాగూ పెరగవచ్చును. విధిగా వారితలలు కిందికే వుండాలనే నియమంలేదు. వీరుకూడా ఒకేగుడ్డులోనుంచి వొస్తున్నారుకనుక, ఒకే మాయనుంచి తమ ఆహారాన్ని తీసుకుంటారు. ఇక్కడ రెండు వీర్యకణాలు ప్రమాద వశాత్తూ గుడ్డులోకి జొరబడటంవల్లకానీ, లేక ఒకేకణంలో రెండుసెట్ల క్రోమో జోములు వుండటంవల్ల కానీ యిది జరిగివుండొచ్చు.

4-వ బొమ్మ రెండు విడివిడి గదులున్న ఒకే గుడ్డులో పెరిగేకవలలు. వీర్య కణం ఒక్కటే రెంటికీ ప్రాణాన్ని ఇచ్చింది. యిద్దరికీ వేరువేరు మాయలున్నవి. యిలాటి వారిలో పోలికలు తక్కువగా వుంటవి.



# అపరాధం.




పువ్వులు వికసించి వుల్లాసంతో ఊగుతున్నై! ఉదయపు ఎండలో అవి ఎంత మనోహరంగా ప్రకాశిస్తున్నై! ఒకే ఒకరోజు జీవితానికి ఎందుకా మిడిసిపాటు అనుకొంది కామేశ్వరి. చెట్లన్నీ చిగిర్చాయి. నేలంతా పచ్చని శిల్కు తివాసీలావుంది. ఎటుచూచినా నూతన సత్వమే గోచరిస్తోంది. ఇదివసంతకాలమై వుంటుంది. అదుగో! దూరాన్న కోకిల కూత కూడా వినిపిస్తోంది! ఇంతకాలం నుండీ మూగవోయిన కోకిల కంఠానికి ఆపంచమస్వరం ఇపుడే ఎందుకు రావాలి అనుకొంది కామేశ్వరి. మామిడి చెట్టు కొమ్మమీద రెండు చిలుకలు చేరి రహస్యాలు చెప్పుకుంటున్నై. అవి ప్రణయ రహస్యాలు కావుగదా! కొంతసేపటికి కిలకిల నవ్వుకుంటూ చిలుకల జంట యెగిరి పోయింది ఏనూతన సీమల్లోకో! వాటికెంత స్వేచ్ఛ! తనకు ఈకూపంనుండి బయట పడడానికి అవకాశం లేదుకదా! ఆమె హృదయం కొత్త కోర్కెలతో నిండిపోసాగింది. అందులోనూ తను కలలో కూడా కోరకూడదని సమాజం నిషేధించిన కోర్కెలే ఆమె హృదయంలో ఇప్పుడు నాట్యం చెయ్య సాగినవి.

కామేశ్వరికి అందరివలెనే సుముహూర్తంలో వివాహం జరిగింది. అయినా ఆమెఖర్మ మిలా కాలింది. ఇక ఆమెకు ముసలి తల్లి తప్ప వెనక దిక్కు లేదు. సుఖంగా బతకడానికి ఆరెండు ప్రాణాలకూ వెనుక ఆస్కారం యేమీలేదు. వారి పూర్వపు సంపదలు ఏవున్నత ప్రదేశానికో ప్రవహించి పోయినవి. తన బ్రతుకు తను చూసుకుంటానని తల్లిని ఒప్పించి కామేశ్వరి పట్నంవచ్చి బడిలో చేరింది. అన్ని కోర్కెలకూ అతీతమై ఇంతవరకూ ప్రశాంతంగా వున్న ఆమెతలలో ఇపుడు యీ నూతన కోరికలు రేకెత్త సాగినవి.

పిల్లలు ఒకళ్ళమీద ఒకళ్ళు నీళ్ళుజల్లుకుంటూ మొక్కలకు నీళ్ళు పోస్తున్నారు. దీర్ఘమైన జడలు వయ్యారంగా ఊగుతున్నై. ప్రాతఃకాంతులలో ఆమొక్కల మధ్య వాళ్ళు వనదేవతలలా కనిపిస్తున్నారు. వాళ్లముఖాలు ఆనందంతో వెల్లివిరిస్తున్నవి. వాళ్ళను చూస్తూ అలా కూర్చుండి పోయింది కామేశ్వరి.

"ఇవేళ కొత్తగా కనిపిస్తున్నావేమే!"

ఉలిక్కిపడి అటుతిరిగి చూసింది కామేశ్వరి. లలిత స్నానం చేసి తడిబట్టలతో తన ప్రక్క నిలుచుని వుంది. సూర్యుని లేతకిరణాలు ఆమె ముంగురులపై బడి మెరుస్తున్నై.

"త్వరగా స్నానం చేసి పుస్తకాలు తియ్యి! మేట్రిన్ వస్తే కోప్పడుతుంది. కామేశ్వరి ఈ హెచ్చరికతో బాహ్యప్రపంచంలో పడింది. త్వరగా కాలకృత్యాలను ముగించుకొని చదవ డానికి ఉపక్రమించింది. కాని ఆమె ఆలోచనలు ఆగలేదు—తన జీవితం కంటకావృత మార్గంలో నడవవలసిందేనా? తోటి యువతులు కోరేకోర్కెలను తను కోరడానికి హక్కు లేదా? జీవితాన్ని పూలబాటగా చేసుకోవడం అసాధ్యం కాదు అని తనెక్కడో చదివింది. అయితే అది తనకైనా సాధ్యమవుతుందా? తనుకాలు కదపడానికి వీలు లేదు. ఒంటరిగా తిరగడాన్ని లోకం హర్షించదు. కారణం తను స్త్రీ. శాశ్వితంగా చెడిపోతారని దయదలచి సమాజం తనను, తనతోటి వాళ్ళనూ కట్టుబాట్లతో నడిపిస్తోంది. పాపం—ఎంతదయ! ఇలా దుర్భరమైన జీవితాన్ని నూరేళ్ళు గడిపే కంటె ఆ పూవుల జంటలా ఒక్కరోజు గడిపితే జన్మ సార్థకంకాదా? చెట్లను, జంతువులను, పక్షులకు అన్ని జీవాలకూ వాంఛలున్నై. ఆ వాంఛల్ని తీర్చుకోవడానికి వాటిని ఎవరైనా అడ్డు కొంటున్నారా?

"ఏమిటే దీర్ఘాలోచనలో మునిగిపోయావు. మన్మథుడిగాలి ఏమైనా సోకిందా ఏమిటి?" లలిత మాటను ఆమె ఆలోచనావాహినిఆగింది. మొఖంపైకెత్తి "ఏమిటే అక్కా!" అంది కామేశ్వరి.

"ఇవేళ ఉదయంనుంచీ దిగులుగాకనిపిస్తున్నావు. రోజూకంటే కొత్తగా అందంగా కనిపిస్తోంది నీముఖం. మరి విశేషమేమిటో!"

"వొంట్లో బాగాలేదక్కా! తలనొప్పిగావుంది."

లలిత దగ్గరగావచ్చి ఆమె వొంటిమీద చెయ్యవేసింది. "అబ్బ! ఎంత వేడిగా వుంది! కొంతసేపు లోనకువెళ్ళి విశ్రాంతి తీసుకో."

కామేశ్వరి గదిలోకి వెళ్ళి పడుకొంది. కాని ఆమెకావిశ్రాంతి? ఆమెను ప్రశాంతత విడిచి చాలా కాలమయింది. లలితే లేనట్లయితే తన జీవితం యింకా ఎంత బాధతో గడిచేదో! ఏపూర్వబంధాలో ఆమెను తనకంత సన్నిహితంగా చేసినవి! రోజంతా దిగులుగా గడిచింది. మసక చీకటిలో తన గదినుండి బైటకు వచ్చింది. పూదోటలో ఒక బెంచీమీద కూర్చుంది. దక్షిణదిశనుండి చల్లనిగాలివొచ్చి ఆమెను కౌగలించుకొని ముద్దాడుతోంది. కాలం ఎంత వృథాగా గడిచి పోతోంది! తన వాంఛలు ఏనాటికైనా సిద్ధించగలవా?

"ఏమే ఇవేళ భోజనం చెయ్యలేదు; బడికిరాలేదు. నిన్ను అంతబాధపెట్టే విషయమేదో చెప్పవేమి?"

కామేశ్వరి తల అటుతిప్పింది. లలిత ఆమె పక్కనే కూర్చునివుంది.

"ఏమీలేదక్కా! ఇవేళ కొంచెం జ్వరంగా వుంది!"

"నాదగ్గరకూడా నిజం దాస్తున్నావా కామేశ్వరీ?"

ఈ ప్రశ్నకు కామేశ్వరి ఆమెవైపు దీనంగా చూసింది, నాబాధలు నీకు తెలయవా అన్నట్లు.

లలిత కామేశ్వరి చేతిని తన చేతిలోకి తీసుకొని "వృథాగా ఎందుకు విచారిస్తావు కామేశ్వరీ? మనకు చక్కని భవిష్యత్తు వుంది. కాలం గడిచిపోతున్నదని బెంగా! నీకు పదహారు ఏళ్ళయినా నిండలేదు. నీ అంతటి అందమైనదాన్ని పరిగ్రహించడానికి ఏ యువకుడు ముందుకు రాడు? ఈ వెన్నెలలోఎంత అందంగా కనిపిస్తున్నావ్! ఇప్పుడు నేనే మగవాణ్ణయివుంటే ఏంచేద్దునో తెలుసా?" అంది.

"ఏంచేద్దువేం?" అంది కామేశ్వరి, కొంటెగా.

లలిత ఆమెను గట్టిగా తనహృదయానికి హత్తుకొని, చెక్కిలిపై మృదువుగా ముద్దుపెట్టుకొని "ఇలా చేద్దును" అని నవ్వుతూ పరుగెత్తింది.

## 2

కామేశ్వరికి ఇక అవాతావరణం దుర్భరమయింది. ఆమె తను పంజరంలో బంధింపబడ్డట్లుగా తలచసాగింది. ఆరోజు న్నూలు విడిచిపెట్టగానే బయట ప్రపంచంలోకి దారితీసింది. ఎక్కడకు వెడుతున్నదో తనకే తెలియదు. తిరిగిన దారినే రెండు మూడుసార్లు తిరిగింది. చివరకు సముద్ర తీరానికి చేరుకొంది. కుర్రవాళ్లు బీచిలో గెంతుతూ ఆడుతున్నారు. ఒకళ్ల మీద ఒకళ్లు ఇసుక చల్లుకుంటున్నారు. కొందరు దాగుడుమూత లాడుతున్నారు. ఒక యువతీ ఒకయువకుడూ మాట్లాడుతూ నవ్వుకుంటూ సముద్రతీరానే తడి ఇసకమీదనే నడిచి వెళుతున్నారు. ఒకరి భుజం ఒకరికి తగులుతోంది. కెరటాలు వాళ్ల కాళ్లనుతాకి వెనక్కి పారిపోతున్నై!

ఆదృశ్యం ఆమెకెంతో మనోహరంగా కనిపించింది. వాళ్లది, ఎంత ఆనందమయమైన జీవితం! మరి కొంచెం ముందుకు నడిచింది. జనం లేని చోటుచూసి బీచిలో కూర్చుంది. చల్లని సముద్రపుగాలికి ఆమెలో నూతనోత్సాహం అంకురించ సాగింది. దీర్ఘమైన కారాగారవాసం నుండి ఇపుడే విముక్తి పొందిన ఖైదీలా ఆమె ఆనందించసాగింది. సముద్రపు కెరటాలు ఉవ్వెత్తుగా లేచి మీదిమీదికి వస్తున్నై. దూరాన సముద్రం ఆకాశం ఒకదాన్నొకటి హత్తుకు పోయినై. చిన్నబోటు సముద్రపు అలలమీద ఉయ్యాల లూగుతోంది. మానసిక వ్యథలను మరిచిపోయి అలా ఎంతోసేపు కూర్చుండి పోయింది.

మొదట నిర్జనంగావున్న ఆచోటంతా యిపుడు జనంతో నిండిపోయింది. ఎందరో యువతీ యువకులు జంటలు జంటలుగా విహరిస్తున్నారు. ఇక్కడ ఎంతస్వేచ్ఛ! ఎంత ఆనందం! ఈప్రదేశం ఆమెకు భూతల స్వర్గంలా కనిపించసాగింది. — ఎందరో యువకులు తనవైపు తదేకదీక్షతో చూస్తూ వెళ్లడం





ఆమె గమనించింది. తనచుట్టూ ఒకసారి చూసింది. రకరకాల మనుషులు కులాసాగా మాట్లాడుతూ నవ్వుతూ కూర్చున్నారు.

తనకు అతిసమీపంలోనే ఎవరో ఒక యువకుడు తనవైపే చూస్తూ కూర్చున్నాడు. అతడు తన వైపు ఎందుకలా చూస్తాడాఅని ముఖంఅటుతిప్పికూర్చుంది. మరి కొంతసేపటికి అప్రయత్నంగా అతనివైపు చూసింది. అతను ఎంతో ఆశతో యింకా తనవైపే చూస్తున్నాడు. అతని చూపుల్లో ఏదో వైచిత్ర్యము ఆమెకు గోచరించింది. ఒకక్షణం అతని వైపే చూసింది. అతనిముఖంలో ఏదో ఆకర్షణ వుంది. — ఎన్నో గంటలు క్షణాలుగా గడచి పోయినై.

చీకట్లు నెమ్మదిగా లోకాన్ని అలుముకుంటున్నై. సముద్రపు హోరు వింతగా ధ్వనిస్తోంది. ఆమెలేచి బీచిరోడ్డున నడవసాగింది. మెర్క్యూరీలైట్ల నీలపుకాంతులు ఆమె మీదపడి ఆమె సౌందర్యాన్ని ద్విగుణీ కృతం చేస్తున్నాయ్. ఆమె కొంతదూరం నడిచి వెనక్కి తిరిగి చూసింది. ఆ యువకుడు తనతోనే వస్తున్నాడు. ఆమెకు అతని ప్రవర్తనవింతగాతోచింది. ఆ విశాలమైన మార్గంలో ఆమె యింకా ముందుకు పోతోంది. ఒకపెద్ద భవనానికి ముందు "సత్రం" అని వున్న బోర్డు ఆమె దృష్టిని ఆకర్షించింది. ఆమె ఆ భవనం లోనికి నడిచింది. భవనం నిండా ఎలక్ట్రిక్ దీపాలు వున్నై. ఎందరో పురుషులు—స్త్రీలు—కొందరు పడుకున్నారు; కొందరుకూర్చున్నారు — కొందరు పాడుతున్నారు. ఈకోలాహలం చూసే సరికి ఆమెకేంచెయ్యాల్లో పాలుపోలేదు.

"ఏమండీ గదికావాలా?" ఆమెవెనక్కి తిరిగి చూసింది. ఆ యువకుడు! ఎంత సాహసం! తన పూర్వోత్తర వయస్సులో వున్న ఆడపిల్లలతో అపరిచిత యువకులు మాట్లాడానికి సాహసిస్తారూ?

"మీకెందుకు శ్రమ. నేను చూసుకుంటాను లెండి." అని ఆమె వెనక్కి తిరిగి చూడకుండా ముందుకు నడవసాగింది. ఆత్మాభిమానం కొద్దీ ఆమె ముందుకు నడిచిందేకాని ఎవరిని అడగాలో ఎవరితో మాట్లాడాలో ఆమెకేం తెలుసు? అతని సహాయం తప్పనిసరిగా తీసుకోవలసి వచ్చింది. వెనక్కి తిరిగి చూసింది. కానీ ఆ యువకుడులేడు. తన ప్రవర్తనను అసహ్యించుకొని వెళ్లిపోయి వుంటాడను కొంది. చేతికి అందిన ఆధారాన్ని వృథాగా పోగొట్టుకున్నట్లుగా తలచింది. వరండాలో నిలబడి ఆలోచించ సాగింది. ఈరాత్రి తను ఎక్కడ తల దాచుకొంటుంది? తిరిగి హాస్టలుకు వెడితే! బయట వుంటానని వాళ్లదగ్గర సెలవు తీసుకున్న తరవాత తిరిగి ఏమని వెడుతుంది? ఇంతలో ఆ యువకుడు మరొక వ్యక్తితో ఆమె ముందు ప్రత్యక్షమయ్యాడు. ఎందుకో అతన్ని చూడగానే ఆమె హృదయం సంతోషంతో నిండిపోయింది.

"రండి గదిచూద్దాం" అన్నాడతను.

మౌనంగా ఆమె వారి వెనకనే నడిచి వెళ్ళింది. ఆ వ్యక్తి ఒక గది తాళంతీసి "మూడురోజుల వరకూ వుండొచ్చు" అని చెప్పి వెళ్లిపోయాడు. ఆయువకుడు తన పక్కనే నిలుచుని వున్నాడు. ఆమె లోనికి వెళ్ళడానికి సంశయిస్తోంది.

"ఇక నేను వెడతాను. రేపు ఉదయం కనిపిస్తాను. మీకే సహాయం కావలసినా సందేహించకండి. నేను యిక్కడ ఇంటర్ చదువుతున్నాను. నా పేరు రాజగోపాలం!" ఆమె సమాధానానికి ఎదురుచూడకుండా అతను వెళ్లిపోయాడు. అతని వింత ప్రవర్తనకు ఆమె చాలా ఆశ్చర్యపడసాగింది. తనెవరో అతనికి తెలియదు. తనను అతనొక ప్రశ్న అయినా వెయ్యలేదు. ఈ క్లిష్ట పరిస్థితులలో అతను తనకు అమూల్యమైన సహాయంచేశాడు. అర్థరాత్రివరకూ ఆలోచిస్తూ నేవుంది. ఎప్పుడు నిద్ర పట్టిందో ఆమెకే తెలియదు.

మర్నాటి ఉదయం రాజగోపాలం టిఫిను, ఫ్లాస్కుతో కాఫీ తీసుకొని ఆమె గది ప్రవేశించాడు. ఆమె చిరు నవ్వుతో అతనిని ఆహ్వానించింది. కాఫీ తాగుతూ 'అనవసరంగా మీ కెంతో శ్రమ కలిగించాను' అంది.

"నేను పడ్డశ్రమ ఏముంది? మీకు రూమ్ చూపించడమేనా?" రెండు నిమిషాలు ఆగి "హాస్టల్ లో మీ సామానేం లేదా?" అని ప్రశ్నించాడు. అతని ప్రశ్నకు ఆమెకు చాలా ఆశ్చర్యపడ్డది "నేను హాస్టల్ లో వుంటున్నట్లు మీ కెలా తెలుసు?"

"మీరు గుర్తెరుగరు కాని నేను మిమ్మల్ని చాలకాలంనుంచీ ఎరుగుదును"

లలిత మాటల్లో అసత్యం ఏమీ లేదని ఆమెకిప్పుడు నమ్మకం కలిగింది. ఆ సాయంత్రం ఆమె బడినుండి వచ్చేప్పుడు తన సూట్ కేసు బెడ్డింగు తీసుకొని బయలు దేరింది. రాజగోపాలం ఆమెకు దారిలోనే ఎదురయ్యాడు. బహుశా అతను తన కోసమే ఎదురు చూస్తూండి ఉండాలి. ఇద్దరూ సామాను సత్రపు గదిలో వేసి బీచికి నడిచారు. అతను ఆమెను నిర్జనంగా వున్న ఒక కొండ మూలకు తీసుకొని వెళ్ళాడు. ఇద్దరూ ఎన్నో విషయాలను గురించి చర్చించారు. ఈ నాడు ప్రజల్ని అధికంగా ఆకర్షించే రాజకీయాలు, పత్రికలు, సినిమాలు వీటిని గురించి అతను ఎంతో చక్కగా మాట్లాడాడు. ఆమెకు తెలియని విషయాలెన్నో చెప్పాడు. కామేశ్వరికి అతను చాలా తెలివైన వాడనే నమ్మకం కుదిరింది. అతని వాగ్ధోరణిలో కూడా ఏదో ఆకర్షణ శక్తి వుంది. కాలం ఇట్టే గడిచి పోయింది. లోకం చీకటితో నిండింది. సముద్రపు టలలు చీకట్లో తెల్లగా మెరుస్తూ కొండను ఢీకొని పెద్దధ్వని చేస్తున్నయి. ఇద్దరూ ఆ చీకటినుంచి బైటపడి సత్రం వైపు నడిచారు.

## 3

మూడు రోజులుగా గడిచి పోయినవి. రాజగోపాలం తానున్న వీధినే ఆమెకొక గది కుదిర్చాడు. ఉదయం ఒకసారి కలుసుకొనే వారు. తరువాత అతను కాలేజీకి వెళ్ళి పోయేవాడు, ఆమె బడికి వెళ్లేది సాయంత్రం బీచికి వెళ్ళేవారు. అతని సరళ ప్రవర్తన ఆమెను మరింతగా ఆకర్షించ సాగింది. అంతకంతకు వారిద్దరి మధ్యా సన్నిహితత్వం అధికమవసాగింది. తిరిగి వారంరోజులు కాల చక్రంలో దొర్లి పోయినవి.

ఆ సాయంత్రం బీచినుండి యిద్దరూ సినిమాకు వెళ్ళారు. అది హిందీచిత్రం నాయకి





వితంతువు. సాధారణ వితంతువు కాదు ఆమెకు ఒకకొడుకు కూడా వున్నాడు. అయినప్పటికీ ఆమె వివాహం చేసుకోవడం న్యాయం అని కథలో నిరూపించబడింది. సినిమా అవగానే యిద్దరూ యింటికి బయలు దేరారు. ఆకాశం దట్టమైన మబ్బులతో నిండివుంది. చిన్న చిన్న చినుకులు కూడా పడుతున్నవి. పెద్ద వర్షం వచ్చే సూచనలు కనిపించ సాగినవి. వారిల్లు ఇంకా ఒక మైలు వుంటుంది. ఇద్దరూ తొందరగా నడవసాగారు. ఆ తొందరలో అప్పుడప్పుడు ఒకరి భుజం ఒకరికి తగలసాగింది. చల్లని గాలికీ ఆ స్పర్శకూ ఆమె శరీరం పులకరించ సాగింది. ఇద్దరూ రాజగోపాలం గది చేరే సరికి కొద్దిగా వర్షంవొచ్చింది. అక్కడికి కామేశ్వరిగదికీ ఒక ఫర్లాంగు వుంటుంది. "చీకట్లో అంతదూరం ఏం వెడతారు? ఇవేళకి ఇక్కడ పడుకోండి!" అన్నాడు రాజగోపాలం.

"ఎందుకులెండి! వెడతాను." అన్నది కామేశ్వరి. పైకి అలాఅన్నదే కాని చీకట్లో వెళ్లి బెడ్డింగు పరుచుకొని దిగులుగా పడుకునేకంటే ఇక్కడే పడుకుంటే బాగుండునని అనుకొంది. "ఈ వర్షంలో ఎలా వెడతారు." అంటూ రాజగోపాలం తన గదితాళం తీశాడు. లైటు వేశాడు. కింద బెడ్డింగుపరచి తను పడుకుంటూ ఆమెను క్యాంపుకాట్ మీద పడుకోమన్నాడు. ఆమె అందుకు అంగీకరించలేదు. "మీరే క్యాంపుకాట్ మీద పడుకోండి: నేను క్రింద బెడ్డింగుమీద పడుకుంటాను" అన్నది. "అలా కాదు. మీరు అతిథులు గనక మీరే క్యాంపుకాట్ మీద పడుకోవడం న్యాయం" అని అతనంటాడు.

"మీరు మగవాళ్లుగనక సంఘంలో మొదటినుంచీ ఉన్నత స్థానం వుంది కాబట్టి మీరే అక్కడ పడుకోవాలి నేను క్రింద బెడ్డింగుమీద పడుకుంటాను" అని ఆమెవాదన. ఇద్దరి వాదనలలోనూ బలంవుంది. చాలా సేపు వాగ్వాదంజరిగిన మీదట ఏం తేలక యిద్దరూ కలిసి బెడ్డింగు మీదే పడుకున్నారు. ...ఆ రాత్రి కామేశ్వరికన్న కలలన్నీ నిజమైనై. రాత్రంతా ఏనూతన సీమల్లోనో విహరించింది. తన జీవితంలో ఎరుగని ఆనందానుభూతి ఆ రాత్రి ఆమెకు కలిగింది. మెరుపులతో ఉరుములతో ఆ రాత్రంతా బాహ్యలోకం ఘోషించింది!

* * *

ఆమె ముంగురులను సవరిస్తూ "తెల్లవారింది లేవవూ?" అన్నాడు రాజగోపాలం.

"అబద్ధం! అప్పుడే ఎక్కడ తెల్లవారింది. ఇప్పుడేకదూ పడుకున్నది." అతని కాలరు సర్దుతూఅంది.

"కాదండీ, రాత్రి పదిగంటలకు పడుకున్నాం. ఇప్పుడు ఉదయం ఆరుగంటలయింది." అన్నాడు ఆమె విశాలమైన ఫాలాన్ని తన పెదవులతో తాకుతూ.

ఆమె బద్ధకంగాలేచింది. అద్దంలో ముఖం చూసుకుంది. తన ముఖంలో సౌందర్యం ఎన్నో రెట్లు వృద్ధిపొందినట్లు కనిపించింది. రోజంతా ఆమె పరధ్యానంగానే వుంది. గతరాత్రి సంఘటనలు తీయని స్వప్నంలా క్షణ క్షణం ఆమె బుర్రలో మెరవసాగినవి బడిలో లలిత

అడిగింది, "దెయ్యం రక్కిందా ఏమిటే! బుగ్గమీద గోరునాట్లువున్నాయ్" అని.

మధురమైన రాత్రులెన్నో గడిచిపోయినవి. — బీచిలో షికార్లు — సినిమాలు — కబుర్లు — కాలం వేగంగాగడిచిపోతున్నది. రాజగోపాలం పరీక్షలు ముందు అయిపోయినవి. కామేశ్వరిపరీక్షలకు యింకా నెలరోజులు వ్యవధివుంది. రాజగోపాలం పరీక్షలైన మర్నాడు తన వూరువెళ్లి రెండురోజులలో తిరిగివస్తానని చెప్పి వెళ్ళిపోయాడు. వారంరోజులు గడిచినవి. అతనురాలేదు. ఆమె ప్రతిరోజూ అతనికోసం ఎదురు చూస్తున్నది. తన జీవితంలోని మధురమయ ఘట్టం యీ కటికతో సమాప్తి పొందుతుందేమోనని ఆమె భయం.

ఎందుచేతనో తను యిప్పుడు అందరకూ లోకువైనట్లుగా ఆమె తలపోయసాగింది. ఒకనాడు బీచిలో యిద్దరు కుర్రాళ్ళు కావాలని ఆమెను రాచుకుంటూ పోయారు. మరొకనాడు ఆమె వెడుతుంటే "రాజగోపాలం! రాజగోపాలం" అని నలుగురు కుర్రాళ్ళు తనవెనకవస్తూ తప్పట్లుకొడుతు అరిచారు. ఆమె వెనక్కి తిరిగి చూసింది. వాళ్ళు గొల్లున నవ్వారు. ఆమె కళ్లు అశ్రుపూరితాలైనవి. త్వరగా యిల్లు చేరుకొంది. ఆదారిని పోయేవాళ్లు తనగదివైపు తీక్షణంగా చూసి పోతుండేవారు. రాత్రులు కొందరు కుర్రవాళ్ళు వచ్చి "రాజగోపాలం వున్నాడా?" అని తలుపుకొట్టేవారు. ఆమె ఎంతో బాధ పడేది. తనలో తాను ఎన్నోసార్లు ఏడ్చింది. అందరికీ లోకువ కావడానికి తను చేసిన అపరాధం ఏమిటో ఆమెకు అర్థంకాలేదు!

ఒకనాడు యింటాయనవచ్చి ఏదో మాట్లాడుతూ ఆమె చెయ్యిపట్టు కున్నాడు. ఆమె ఆపెద్దమనిషికి గట్టిగా బుద్ధి చెప్పి పంపించింది. "నాబ్రతుకు చివరకు ఎంత అలుసయి పోయింది!" అని నిట్టూర్చింది. అసూయతోనూ మోసంతోనూ నిండిన ఈలోకం కంటే తన పాత వాతావరణమే ఎన్నోరెట్లు నయమని ఆమెకిప్పుడు తోచింది. వొకనాటి ఉదయం తన పెట్టె బెడ్డింగు తీసుకొని హాస్టలుకు వెళ్ళిపోయింది.

## 4

కామేశ్వరిముఖంలో పూర్వపు ఆనందం ఉత్సాహం యిప్పుడులేవు. ఎప్పుడూ దిగులుగా కనిపిస్తున్నది. ఎప్పుడూ వొంటరిగా జనంలేని ఏమూలనో కూర్చుని ఆలోచిస్తూ కాలాన్ని గడుపుతున్నది. రాజగోపాలం తన్ను మోసం చేశాడా? ఆ మధుర ఘట్టాలను ఎలా మరిచిపోగలిగాడు? ఆమెకు భవిష్యత్తు పెద్ద అఖాతంలా కనిపించసాగింది.

రెండువారాలు అతికష్టంగా గడిచినవి. యిక పరీక్షలకు వారం రోజులు వ్యవధి వున్నది. కానీయింతవరకూ ఆమె పుస్తకం తియ్యలేదు. యిక్కడకూడా తనను తనతోటి యువతులు హేళనచేయడం చూసి ఆశ్చర్యపోయింది.

లలిత ఆమెకు ఎన్నోవిధాల ధైర్యం చెప్పింది. "ఈవారం రోజులైనా కష్టపడి చదివి పరీక్ష పాసైనట్లయితే నీ





బతుకు నువ్వు హాయిగాబ్రతకవచ్చు" అని ఆమె చెప్పసాగింది. ఈసారి కామేశ్వరి తనదృష్టి పుస్తకంవైపు మరల్చింది. తప్పకుండా పరీక్ష పాసవుతానని ధైర్యం ఆమెకు వున్నది. కానీ ఆమె అదృష్టం అలాలేదు. ఆమర్నాటినుంచే పరీక్షలు. ఆ సాయంత్రానికి ఆమెకు వార్తవచ్చింది ఆమె ప్రవర్తన సరియైనది కానందువల్ల ఆమెను హాస్టలునుంచి డిస్మిస్ చేశారని. ఈవార్తను ఆమెలోని కొద్ది ఆశలూ ఆహుతైనవి. ఆమె కుములి కుమిలిఏడ్చింది. కానీ ఆమెనుచూచి కనికరించేవారెవరు?

తన బెడ్డింగు బండిలో వేసింది. లలిత కళ్ళు అశ్రుపూరితాలైనవి.

"నన్నింత బాధ పెట్టడానికి నేను చేసిన అపరాధం ఏమిటి అక్కా" గద్గదిక స్వరంతో అడిగింది కామేశ్వరి.

'కామేశ్వరీ! ఇది లోకం! ఆడది అడుగు కదిపితే హర్షించదు. ఒకసారి పొరపాటు చేస్తే జీవితాంతం వరకూ శిక్షిస్తుంది. నీవయస్సులోనే వున్న మగవాడు తప్పుచేస్తే - అతనింకా పసివాడే కనక అది పొరబాటవుతుంది. అదే ఆడది చేస్తే అపరాధం! ఇంకా నా అపరాధం ఏమిటని నెమ్మదిగా అడుగుతున్నావా కామేశ్వరీ! అసలు నువ్వు ఆడదానివై పుట్టటమే అపరాధం."


బండి యెక్కుతూ కామేశ్వరి అంది. "యిక నేను వెడతాను అక్కా! ఈ అభాగినిని మరచిపో!"

"యింటికేనా వెళ్ళడం కామేశ్వరీ?"

'అమ్మను ఏదో వుద్ధరిస్తానని బయలుదేరిన నేను ఏముఖం పెట్టుకొని అమ్మను చూస్తానక్కా! వెడతాను. ఎక్కడికంటావా? ఏమో నాకే తెలియదు. సెలవు.'

బండి టకటక చప్పుడు చేస్తూ పరుగెత్తుకు పోయింది. యిక కామేశ్వరి శేష చరిత్ర లోకానికి అవసరంలేదు.






# ఇనుప కచ్చడాలు

డాన్‌రిబ్ వ్యాసాన్ని అనుసరించి రచన "గిరి"

మానవజాతి పుట్టినప్పటినుంచీ వున్నది అనుమాన పిశాచంఅనేపీడ. ఆడదానికి మగవాడిమీద—మగవాడికి ఆడదానిమీద. పూర్వకాలం ఏమిటి, ఈకాలం ఏమిటి ఎప్పుడూ సందేహమే. మగవాడు ఆఫీసునుంచి యింటికి ఆలస్యంగావస్తే, రాత్రిపూట షికారుగా ఊరివెంబడి బయలుదేరితే, రెండవఆట సినిమా అయిన తరువాత సైముకు రాకపోతే అనుమాన దృష్టులతో చూచే అతివలు వున్నారు. పరాయి స్త్రీలతో మాట్లాడితే కళ్ళతో నిప్పులు కురిపించే కాంతలువున్నారు. తను పనిమీద వూరు విడిచివెళ్తే, పొద్దస్తమానం ఆఫీసులో కూచుంటే, యింటిదగ్గర స్వస్త్రీ ఏమి చేస్తోందో అనే ఆలోచనలలో కొట్టుకునే మగరాయళ్ళు వున్నారు. ఏమైనా స్త్రీలకంటె పురుషులనే అనుమాన పిశాచం బాగా ఆవహిస్తూ వుంటుంది. అందుకనే మగవాళ్ళు ఇంటిలో లేకపోతే ఆడవాళ్ళు బయటకు రాకూడదు. పరాయి పురుషులతో మాట్లాడకూడదు అనే కట్టడులు, గోషాలు, "పర్దానషీన్"లు ఇంకా దేశంలో ఆచారంగా మిగిలివున్నాయి. పైగా కొందరు మగవీరులకు స్త్రీజాతిఅంటేనే అపనమ్మకం. "అంగన నమ్మరాదు" అంటూ శతకపద్యాలు, సుభాషితాలు నెమరువేస్తుంటారు. వారి మాదిరి ప్రయోజకులముందు ఉపన్యాసాలు దంచుతూవుంటారు.

ఇప్పటి కాలంలోమల్లే దూరాలను అవలీలగా మింగివేసి, నెలల ప్రయాణాలు రోజులూ, రోజుల ప్రయాణాలు గంటలలో, ముగింపచేసే, విమానాలు, రైళ్ళు ఉపయోగించుకుని, సాయంత్రానికో, ఆ మర్నాటికో కొంపకు చేరుకుని, పెళ్ళాం చర్యలను తన కనుసన్నలలో తనపర్యవేక్షణ క్రింద నిర్వర్తింపచేసి, మనసును కుదుటబరచుకునే సులభోపాయాలు పూర్వకాలంలో లేవాయెను. ఊరువదిలితే తిరిగి రావడానికి నెలలు పడ్తుందో, ఏళ్ళు పడ్తుందో ఎట్లా తెలుసుకోడం? తనులేని కాలంలో, తనకు తెలియకుండా, భార్యశీలం పరాయత్తం అయితే సహించేదెట్లా? అందుచేత ఈ అపాయానికి ఉపాయం ఏమిటిరా అని తెలివిగా ఆలోచించి, తను లేకుండా తనభార్య ముఖ్యావయవాలు మరొకరికి అందకుండా వుండేటట్లుగా, మర్మావయవాలను కప్పివైచే ఇనుపబెల్టులు, కనిపెట్టి వాడడం మొదలు బెట్టారు. బెల్టుతగిలించి తాళంతీసుకుని, అవసరమైతే సీలుచేసుకుని వెళ్ళితే హాయిగా నిశ్చింతగా తన ప్రయాణాలు, తన విహారాలు ముగించుకుని, తిరిగి యింటికి చేరుకోవచ్చు.



మనదేశం సంగతి తెలియదు—బహుశావుండి వుండవచ్చు—కాని యూరపు దేశాలలో మటుకు పైబొమ్మలో చూపినమాదిరి "పతివ్రతావడ్డాణాలు"(Chastity-belts), 11వ శతాబ్దం మొదలుకొని 15వ శతాబ్దంవరకు చాలావాడుకలో వుండేవి. ఆ తర్వాత వీటివ్యాప్తి తగ్గినా ఉపయోగించడం పూర్తిగా పోలేదు. ఇప్పుడుకూడా ఎక్కడో సకృత్తుగా వీటిని వాడుతూవుంటారనడానికికూడా అవకాశంవుంది. 11, 15 శతాబ్దాలమధ్య యూరపులో మతయుద్ధాలు (Crusades) క్రైస్తవులకు, మహమ్మదీయులకు ఎక్కువగా జరుగుతూవుండేవి. యూరపులోని దేశాదేశాలనుంచి వీరపుంగవులు యోధానుయోధులు జెరూసలేం పట్టణాన్ని మహమ్మదీయులనుంచి విడిపించ

డానికి వీరావేశంతో, మతపిచ్చతో జట్లు జట్లుగా బయలుదేరి రణరంగానికి వెళ్ళేవారు. వాళ్ళకు ముఖ్యంగా పెద్దచిక్కు వచ్చిపడింది. వాళ్ళకు మల్లేనే దేశంవిడిచి వర్తక వ్యాపారాలకు ఇండియా మొదలైనదేశాలకు బయలుదేరే వర్తక శ్రేష్ఠులకు నావికులకుకూడ సమస్యవచ్చింది. తాములేక పోయినా యిల్లదగ్గిర తమ ప్రియురాండ్ర శీలం కాపాడటం ఎట్లాగా అని ఏమహాను భావుడో కనిపెట్టిన యీ వడ్డాణాలను తయారు చేయించుకొని వాటిని వాళ్ళవాళ్ళకు తగిలించి తాళంచెవి భద్రం చేసుకుని ఆతర్వాత కదిలేవాళ్ళు.

బొమ్మలో చూపిన 1 వరకం వడ్డాణం సంగతి చూద్దాం. మొలచుట్టూ అమర డానికి లోహంతో కాని దళసరి తోలుతో కాని చేయబడ్డ పటకా. నడుంలావు సన్నాల్ని బట్టి పటకా వెడల్పు మార్చడానికి అరెంజిమెంటు. స్త్రీ మర్మావయం కప్పడానికి దళసరి బలమైన రేకుతో చేయబడ్డ బిళ్ళ. తన భార్యకు తనే స్వయంగా పటకా బిగించి, కప్పకళం వేసి తాళంచెవి తనతో కూడా తీసుకు పోయేవాడు. ఈ అడ్డుబిళ్ళకు మధ్యగా చిటికెన వ్రేలు కూడా పట్టనంత సన్నగా నిలువు చీలిక వుంటుంది. ఈచీలిక గుండా అవసర విసర్జనలు చేసుకోవాలి. పైగా ఈ నిలువు చీలిక పదునైన అంపపు పళ్ళులాగా అమర్చేవారు. భర్త తిరిగి యిల్లు చేరుకునేవరకు నడుముకు పట్టీవేసే యీ యినుపచట్రం అవయవాల్ని నొక్కివేసే యీ అడ్డుబిళ్ళ వీటి బాధ తప్పక అనుభవించవలసిందే.

ఈ వడ్డాణం వాడడం మొదలు పెట్టాక యిది పూర్తిగా రక్షణ యిస్తుందా అనే అనుమానం వచ్చి వుండాలి. అరిగిపోయో అరగదీసో, పంచివేసో, అడ్డు బిళ్ళ పైకి ఎత్తివేస్తే కొంపమునిగి పోయింది అన్నమాటేగా! ఇంక ఆలోటు వుండకుండా ముందునుంచి వెనుకకు గోచీలాగా అడ్డరేకు తగిలించి వేశారు. చూ॥ బొమ్మ 3. ఇదివరకువలె మర్మావయవాన్ని కప్పే రేకుఒకటి. దానికి బందులాగా అమర్చబడిన మరియొక రేకు. ఈ రేకులో చిన్నకంత వుంటుంది. దీనిద్వారానే మలవిసర్జన చేసుకోవాలి వీలయినా అవకపోయినా. అనుమానస్తులలో మరీబాధ స్తంగా వుండేవారు వుంటారు. ఎంత "పర్ ఫెక్టు"గా వున్నప్పటికీ అనుమానమే! అటువంటి వాళ్ళే రెండవ బొమ్మలో చూపిన రీతిగా, యీ అడ్డుగోచీకి నిలువుగా బలమైన ఒక దళసరి కంతే అరెంజిమెంటు చేశారు బొమ్మలో చూపిన రీతిగా. కర్రలో కొద్దిభాగం పటకా లోపల, ఎక్కువభాగం బయిట వుంటుంది. పటకానడుముకు బిగించి. తాళం వేశేవారు. ఇంకా కర్రను బయటకు కాని లోపలికి కాని లాగివేయడానికి వీలుండదు. స్వాభావిక విసర్జనలు కూడా మెల్లిగా కష్టంమీద జరగవలసిందే. పైగా ఏమనిషీ కూడా ముందువేపు ఒకఅడుగు దూరందాటి దగ్గరకు రాడానికి వీలులేకుండా కర్రయొక్క బయటి భాగం ఒకఅడుగు వరకూ పొడుచుకుని వస్తుంది. ఇన్నివిధాలుగా అతి తెలివితో కూడిన ప్రయత్నాలు జాగ్రత్తలు తీసుకుని మరీ వదిలి పెట్టే వాళ్ళు జాగ్రత్త పరులు అప్పుడు.





ఇంతటితో ఆగిందా ఇది? కప్పతాళాలను, ఏతాళాలు బాగుచేసేవాడో మారు తాళం చెవితో వూడదీస్తే తన శ్రమ అంతా వ్యర్థమేగా! దానికి వుపాయంగా కప్పతాళాలు తీసివేసి "అక్షరాల తాళాలు" (Letter Looks) తగిలించేవాళ్ళు. తనకు ఒకడికి మాత్రమే తెలిసిన, నాలుగు అక్షరాలదో అయిదు అక్షరాలదో మాటతో కాని ఆతాళం వూడదు. ఈమాదిరి వడ్డాణాలు టర్కీదేశంలో, సుల్తానుల జనానాలలో చాలావాడుకలో వుండేవిట. ఈవిధంగా ఇనుపపటకాలతో తాళాలతో బిగించినా, ఏగాలో, ఏదెయ్యమో సోకుతుందేమోనని భయం మరికొందరికి వుండేది. అడ్డు బిళ్ళమీద, మంత్రాక్షరాలు, బీజాక్షరాలు వ్రాసి, బొమ్మలు చెక్కించి, ధూపాలు, గిపాలు వేసి, దెయ్యాలని తరిమి తృప్తిపడేవారు. ఇంకా కొందరు తాళాలకు లక్కసీళ్ళు వేసి, ముద్రలువేసి మనస్సు కుదుటపర్చుకునేవారు.

అయితే లెక్కల అంచనాలు వేసేపాఠకులకు ఒకసందేహం రావచ్చు. ఇన్ని తిప్పలు, పడి జాగ్రత్తలు తీసుకున్నా "ఫెయిల్" అయే సందర్భాలు వుండకపోవా అని. అన్నిటిలోవలెనే వీటిలోకూడా వుంటాయి. అవి చాలా తక్కువయివుండాలి. తాళాలు మారుతాళంచెవులతో తీసేవాళ్ళు. "లెటర్ లాక్స్" చాకచక్యంతో విప్పేవాళ్ళు. ఆమాదిరి "మెకానిక్"లు వుండకపోరు. బోనులో పెట్టబడినజీవాన్నే అమాంతంగా ఎత్తుకుపోయేవాళ్ళుంటే ఇకచెప్పవలసినదే వుండదు. దాచితాళాలు వేసి, బంధించడాలు వుంటాయి. వాటిని విప్పి, విడిగొట్టేప్రయత్నాల వుంటాయి. ప్రపంచమంటేనే అది!


పటకాలు, తాళాలు, కవచాలు ఏఉద్దేశంతో తయారు చేయబడ్డాయో అదే ఉద్దేశం అదే జాగ్రత్త వేరేవిధంగా మరికొన్ని జాతులవారు తీసుకుంటున్నారు. తీసుకునేవారు. అసంగతికూడా యిప్పుడు ప్రస్తావించడం అప్రస్తుతం అవదు అనుకుంటా. అబిసీనియా దేశస్తులలోను, ఆఫ్రికాజాతులలోను ఒకఆచారంవుంది. అదేమిటంటే ఆడపిల్ల పుట్టగానే తండ్రి పిల్ల మర్మావయవముపై ఉండే పైపెదవులు (Libia Majora) దారంతో కుట్టివేస్తారుట. లోపలినుంచి బయటకు రావలసిన ద్రవపదార్థాలకు మటుకు ఒకసన్నని కంత వుంచేవారుట. 1, 2 ఏళ్ళు గడిచే టప్పటికి రెండుపెదవులూ అతుక్కునిపోయి ఒకటిగా అయిపోతాయిట. పిల్లకు పెళ్లియీడు వచ్చి, అత్తవారింటికి వెళ్లడానికి సిద్ధమయినప్పుడు పిల్లతండ్రి కలసిపోయిన భాగాన్ని రెండుగా ఆపరేషన్ చేసి పంపుతాడుట. ఇంకొకరకపు ఆచారం, పూర్వం గ్రీసుదేశంలో వుండేదిట. పెళ్లి అయేవరకు పిల్లలు "హెర్క్యులీస్ ముడి" (Herculious Knot) అని పిలువబడే చిక్కుముడితో అమర్చబడిన పూలు పరికిణీలాటిది ధరించేవారుట. పెళ్ళినాటి రాత్రి వరుని కొక్కడికే ఆముడి వూడదీసే అధికారం వుందిట. పైచెప్పబడిన రెండు అలవాట్లనుంచే మధ్యయుగాలనాటి "ఇనుప కచ్చడాలు" అమలులోకి వచ్చాయి; "డెవలప్" అయాయి అంటారు ఏంగ్రహపాలజీ పరిశోధించేవారు.

ఈ శృంఖలాలు, ఈబాధలు అన్నీ మాఆడజన్మకేనా, అపనమ్మకాలకు మేమే అలుసు అయిపోవాలా, మగరాయళ్లకు నీతి వుండా? వాళ్ళను మటుకు పటకాలతో బిగించ నక్కరలేదా? అనే ప్రశ్న కొందరు స్త్రీలకు కల్గుతుంది. ఇనుపకచ్చడాలు మొగవాళ్ళకూడా తగిలించే అలవాటు వుంది. అయితే అది అతిగా ప్రవర్తించేవారికి శిక్షగా తగిలించేవారు. పైగా ఆ అలవాటు చాలా తక్కువ సందర్భాలలో వుండేది. దీనికి కారణం చాలావరకు మగవాడు బలవంతుడుగా వుండడం, అధికారం వాడిచేతుల్లో వుండడం అవవచ్చు. ఆడవాళ్ళరాజ్యంలో ఏమయేదో మనకు తెలియదు! స్వైరవిహారాలు చేస్తూ, పెద్దపెద్దవాళ్ళకు ఎసరు పెడ్తుండే పురుషపుంగవులకు ఒకశిక్ష విధించేవారుట. పురుషావయవము యొక్క పై చర్మమునకు ఒకకంతచేసి దానిగుండా ఒక కప్పతాళంకాని, లేక బరువైన పెద్ద లోహపురింగుకాని తగిలించేవారుట. ఏ విధంగా ప్రయత్నించినా ఎంతతన్నుకున్నా, అపరిమితమైన బాధతప్పితే, సంతోషానుభవం ఆ అంగానికి కల్గడం అసంభవంగా వుండేదిట.

కొన్నివందల ఏళ్ళక్రితం బాగావాడుకలోవున్న ఇనుపకచ్చడాల చరిత్ర అది. కోతులలోంచి ఉద్భవించి, కోటి సంవత్సరాలయినా, కోతిబుద్ధులు మనుష్యులకు పోలా! మొన్నమొన్నటివరకు వాడుకలో వుండే పై ఆచారాల ఛాయలు ప్రభావాలు మనుష్యులను అప్పుడే వదిలిపెట్టుతాయా! అనుమాన జాడ్యాలు, వంకరతిరిగిన బుద్ధులు వున్నంతకాలం, "ఇనుపకచ్చడాలు" రూపాంతరాలతో తయారవుతునే వుంటాయి. అసలు వడ్డాణం పెట్టుకొనే ఆచారం "ఇనుపకచ్చడం"లోంచే వొచ్చి వుండాలి.








బయల్దేరింది మొదలూ చూస్తున్నాను బసవయ్య వాలకం నాకేం అర్థంకాలేదు. తల్లీ, చెల్లెలూ, బావమరుదులూ, భార్యా మేనల్లుళ్లూ, నేనూ, తులసమ్మా, నిర్మల అనసూయా, యింతమందిమీ కలిపిఎంతో జాగ్రతగా, నేర్పుగా ప్రయాణం చేస్తున్నప్పటికీ- ఏమేమో వంకలతో, మా మంచి చెడ్డలు విచారించేందు కన్నట్లు— మాటిమాటికీ వచ్చి సౌభాగ్యం వంక తమాషాగా చూసేవాడు.

బలంగల విశాలమైన వక్షస్థలం ఖరీదైన నేలం అంచుపంచ, సిల్కులాల్చీ, బంగారు గొట్టంతో మెరిసేకలం, పలకల చేతిగడియారం, వెనక్కు దువ్విన క్రాపు, నున్నని కోలమొహం. ఏమన్నా కావాలా అని అడుగుతూ కిటికీలోంచి లోపలికి లోపలికి చూసేకళ్లూ, ఎంతో అ... గా ఉండేవి.

'మాకేం అవసరంలేదు. వెళ్ళితొరగా కాఫీ తాగి బండెక్కండి.' అనేది సూయ.

ఆ మొగుణ్ణి ఎక్కడ తినేస్తామో అన్న బాధతో, ఈర్ష్యతో మా అందరి తరఫునా వకాల్తా పుచ్చుకొని మ... గేది అనసూయ.

ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తున్నట్లు మాటలు తడబడుతున్నట్లు, సాభిప్రాయంగా ఓమారు సౌభాగ్యంవంక చూసి ఇంకా టైం వుందిలే అనుకుంటూ మెల్లిగా 'స్టాలు' వేపుకి వెళ్ళాడు.

సౌభాగ్యం తలెత్తి కొంచెం తేపు అటూఇటూ చూసి బసవయ్య బావమరి

దితో కావల్సింది తెప్పించుకొని నావంక చూసేది.

'చూశావా అనసూయ విరగబాటుతనం! ఆ మొగుణ్ణి అందరూ కొరుక్కుతింటారని ఆ ఈర్ష్య, అనసూయ ఎలా బైట పెట్టుకుంటుందో, అన్నట్లుగుంద్రని చిన్నకళ్ళు ఏదో తెలియని బాధని విచారాన్ని బైటపెడుతున్నట్లుగా కనబడేది.

తెలిసిన వాళ్ళూ ఒక పేటలోని వాళ్ళుగావడం వల్ల బసవయ్య కుటుంబంతో పాటు, బంధువులము గాక పోయినా, నేనూ- సౌభాగ్యంకూడా రామేశ్వర యాత్రకి బయలు దేరాము.

నాలానే సౌభాగ్యం కూడా ఒంటరిగానే బయలుదేరింది. సౌభాగ్యం పెనిమిటికి ఆఫీసులో శలవు దొరక్క పోవడం వల్లా, ఎన్నో సార్లు వ్యాపారం మీద దక్షిణదేశమంతా చూసి వుండడం చేతా చిన్నతనం నుంచీ బసవయ్య కుటుంబంతో పరిచయం వుండడంచేతా, ఎంతో నచ్చచెప్పి సౌభాగ్యాన్ని మాతో పంపాడు ఆయన.

'ఏమోలే పోనీ పాపం ఎవరికన్నా ఏమన్నా కావాలేమో తెప్పించుకోండమ్మా!' అనేది అనసూయ అత్త.

నాకు పట్టరానంత కోపమొచ్చేది.'మీ అబ్బాయిని మేమంతా పీక్కుతిన్నట్లు కష్టపడుతున్నట్లు మీకోడలు ఈర్ష్యగా చూస్తుంటే, మేమేం తెప్పించుకోం? ఏమని పలకరించం?' అని అందామనుకుని 'అంతా కలిసి యాత్రలికి బయల్దేరినపుడు పోట్లాడు కోవడం తగాదాలు పెంచుకోవడం, బాగుండదనే' ఉద్దేశంతోమళ్ళీ లోపలికి గుటక వేసేదాన్ని.

ఎక్కడో ఏస్టేషనులోనో బండి ఆగినప్పుడు బావమరుదులతో పాటు బసవయ్య కూడా దిగేవాడు. బావమరుదులిద్దరూ ఎంక్వైరీ ఆఫీసు వద్దకి వెళ్ళి ఏయేబండ్లు ఎక్కడెక్కడ మారాలో ఏయేస్టేషన్లనించి వెళ్తేదగ్గరో, కనుక్కుంటుంటే—ప్లాట్ ఫారంమీద బసవయ్య పచార్లుచేస్తుండేవాడు.

అయిదురోజులకింద ఇలానే రాత్రిపూట చిదంబరంనించి కుంభకోణం పోతున్నాం. సామాన్లూ, ట్రంకులూ - బెడ్డింగులూ పైనపెట్టి, ఏదో లోకాభిరామాయణం మాట్లాడు కుంటున్నాము. పిండారబోసినట్లున్న ఆవెన్నెల్లో,పొలాల మీదినుంచి వచ్చే చల్లనిగాలి, వొళ్ళంతా తాకుతూ పోతుంటే, గిలిగింతలు పెట్టినట్లుగా, ఎంతో మృదువుగా తీయని కోర్కెల్ని రేపుతూవుంది ! ఎటు చూచినా ప్రపంచమంతా నిశ్శబ్దంగా, గంభీరంగా - జుమ్మంటోంది. గట్టువెంబడిచెట్లు దూరంగా, అస్పష్టంగా మాయగా వెనక్కు పోతున్నాయి. దగ్గరగా ముందున్నవన్నీ, రొప్పుకుంటూ - ఎదురుగాలిని చీల్చుకుంటూ పోతున్న రైలువేపు, తెల్లబోతూ, ఎప్పుడూ చూడనట్లు, కొమ్మలు విరబోసుకుని వెన్నెల్లో వింతగా చూస్తున్నయ్. తెలుగు తెలియని 'అరవమేళం' మావేపు చూస్తూ తమలపాకులు నములుతూ రణగొణధ్వని చేస్తూ మాట్లాడు కుంటున్నారు.

నాలుగైదు రోజుల్నుంచీ సరిగ్గా నిద్ర లేకపోవడంచేత మగవాళ్ళు మెల్లిగా అక్కడక్కడ స్థలం చూసుకొని నిద్ర పోతున్నారు. అనసూయా, నిర్మల, తుల





సమ్మా, సౌభాగ్యం ఒక్కో బెంచీకి ఇద్దరు చొప్పున పడుకుని కునుకులు తీస్తున్నారు. కిందపడుకున్న 'మనుమల'మధ్య స్థలం చేసుకుని 'కొంచెంసేపుకూర్చోమ్మా ఓగంటసేపు నిద్రపోయి లేస్తాను' అని అనసూయ అత్తగారు నాతోచెప్పి పడుకుంది.

తెల్లగా-పాలతోడుగులా మెరుస్తున్న వెన్నెల్లో, తనకేమీ పట్టనట్లు, తెలియనట్లు శబ్దం చేసుకుంటూ, ముందుకు చొరుచుకు పోతున్న రైలుని గురించి ఆలోచిస్తూ కిటికీ ప్రక్కగా కూర్చున్నాను. మా పెట్టెలో దూరంగా సిగరెట్ పొగలు, చుట్టపొగలు, అప్పుడప్పుడు మాటలు మెల్లిగా వినబడుతున్నాయ్! పెట్టెలోని ఎలక్ట్రిక్ లైట్లు రెప్ప వేయకుండా జాగ్రత్తగా చూస్తున్నాయి.

ఎక్కణ్ణుంచో దిగివచ్చి, నాకెదురుగా ముడుచుకొని పడుకున్న సౌభాగ్యంబల్లమీద, ఆమె పక్కనేవున్న కాస్త ఖాళీస్థలంలో, కళ్ళు నులుము కుంటూ కూర్చుని 'మీరింకా నిద్రపోనే లేదా?' అన్నాడు బసవయ్య.

నల్లని వెంట్రుకలు నుదురుమీద పడి మెరుస్తో, చెంపలమీదికి జారి మిలమిలలాడుతూన్న ఎలక్ట్రిక్ లైట్ల కాంతిలో బసవయ్య తమాషాగా కనిపించాడు. బలమైన ఆచేతులవేళ్ళు సున్నితంగా మృదువుగా కళ్ళను నులుము కుంటున్నకొద్దీ, ఒక్కక్షణంసేపు ఆశ్చర్యంగాచూసి, ఆ ప్రశ్నను వేనువిననట్లుగా వూరుకున్నాను

'పాపం నిద్రపోనట్లున్నారు. అర్థరాత్రికూడా దాటింది' అన్నాడు.

కోర్కెల్ని రేకెత్తించే ఆ కళ్ళనించి చూపుల్ని తప్పించుకుని 'నాకు నిద్రరావడంలేదు. వెన్నెల్లో పొలాల్ని చూస్తూ కూచున్నాను' అన్నాను.

గాలి అంతకంతకు బాగా వస్తోంది. రైలు కొంచెం వేగంగా పోతూంది. గాలికి రేగుతున్న కాప్రువెంట్రుకల్ని వెనక్కునెడుతూ 'కొంచెంసేపు పడుకోండి. నిద్ర లేకపోతే జబ్బుచేస్తుంది' అన్నాడు.

ఎంతో మృదువుగావున్న ఆ మాటలు కలుపుగోలుతనం - చిరునవ్వులు, కళ్లల్లోని వెలుగు... తెలియకుండానే బండి ఎక్కేప్పుడూ, దిగేప్పుడూ - సామాన్లు అందించేప్పుడూ కలిగే స్పర్శానుభూతీ, ఆశగాచూసే చూపులు,— ఈఇరవై అయిదేళ్ళ జీవితంలోఒకసంవత్సరంపాటు అనుభవించిన ఆనందాన్ని మళ్ళీగుర్తుకు తెచ్చినయ్ ! ఆ ఆనందంలో జవాబుచేప్పేందుకుమాటల్ని వెతుక్కోవలసి వచ్చింది.

'ఎంతసేపని కూచుంటారు? ఓగంటసేపు నడుంవాల్చండి. నేను మేలుకుంటాను.' తనుచెప్పిన మాటల్ని నేను విననట్లు గ్రహించి మళ్ళీ చెప్పాడు.

ఎంత ఆదరణానురాగం! అందుకనే అనసూయ బసవయ్య తన హక్కన్నట్టు, తనమనిషన్నట్లు ఈర్ష్యగా మావేపు చూస్తుంది. అతను అట్లాగే అక్కడే— నాకెదురుగా ఇంకొంచెంసేపు కూర్చుని మాట్లాడితే బావుండు !

కొంచెంసేపు అలానే ఆ కళ్లల్లోకి చూస్తూ, ఏదైనాసరే మాట్లాడుతూ నాకెదురుగా కూర్చునేందుకు 'కుంభకోణం నించి మనం ఇంకా ఎక్కడికి వెళ్ళాలి?' అన్నాను మాటల్ని పెంచాలని.

'తంజావూరు.'

'తంజావూరా?'

'ఊఁ!'

'అక్కడచూడవలసినవేమున్నాయ్?'

'పెద్దబస్తీ. దుకాణాలు. శివాజీ చక్రవర్తి కింద పరిపాలించబడిన గొప్పకోటా,—ఏవోనదీ, సినిమాలు, కాఫీ హోటళ్లూ...'

నాకు నవ్వువచ్చింది. 'వెన్నెలరాత్రులు... కొబ్బరితోటలూ_భుజాలు రాచుకోవడాలు, అందంతో మెరిసే అరవ స్త్రీలు, తెలియనిభాషా, అన్నీచూడాలి కదూ! వరుసవారిగా లిస్టురాసుకున్నావా?' అన్నాను.

నవ్వాడు.

'నాకు మాత్రం ఏం తెలుసు? అన్నీ చూస్తే నేగాని చెప్పడం పడదు. చూడందే ఏం చెప్పను?' అన్నాడు.

ఏం మాట్లాడాలో, ఎలా ఆమాటల్ని పెంచాలో తోచలా. కిటికీలోంచి కొంచెంసేపు బైటికిచూసాను. చల్లనిగాలిని నెట్టుకుంటూ రైలు పోతూవుంది. కుందేటి మబ్బులతో ఆడుకుంటూ చంద్రుడు పరుగెత్తుతున్నాడు. చెంపల్ని తాకుతూ పోతున్న గాలిస్పర్శ ఎనిమిది సంవత్సరాలక్రింద జరిగిపోయిన మధుర రహస్యాల్ని వెన్నెలరాత్రుల్ని జ్ఞాపకంచేస్తూ, గిలిగింతలు పెడుతూవుంది. పెట్టెలోని జనమంతా నిద్రపోతూ, కునుకుతూ_నిద్రనింపుకున్న మైకంతో తూగుతున్నారు. ఆలోచనలతో, జ్ఞాపకాలతో వొళ్లంతా బాగా వెడెక్కినట్లుంది. చాపుకున్న కాళ్ళని దగ్గరికితీసుకొని, నాకెదురుగా_ఎవరు బొదురుగా కూర్చునేందుకు అవకాశమిచ్చినట్లు, జరిగి__సర్దుకుని, ఆ 'ఇరుకులో ఎంతసేపు కూచుంటారు. యిక్కడ కూర్చోండి' అన్నాను.

చిరునవ్వు నవ్వి 'అబ్బే! ఫర్వాలేదులెండి. మీరు పాపం నిద్రపోనేలేదు. కొంచెంసేపు పడుకోగూడదూ?'

సౌభాగ్యం చేతుల్ని, మెత్తనిబుగ్గల్ని ముట్టుకునేందుకు ఆకళ్ళూ, మనసూ మహాబాధ పడుతున్నయ్! 'ఎందుకలా చూస్తావ్. మీ ఆడాళ్లబుద్ధెప్పుడూ ఇటువంటిదే. పడుకోరాదూ?' అన్నట్లు ఆచూపులు చెప్పినయ్! ఈర్ష్యగా చూసినయ్!

నేను జవాబు ఇవ్వకుండా ఊరుకున్నాను. జరుగుతున్న పరిస్థితినీ, అతని వాలకాన్నీ — చూస్తున్నకొద్దీ, నాకు పూర్తిగామతిభ్రమ కలిగినట్లయింది. అమాయకంగా ఆశతోచూసే నాగుంద్రనికళ్లనీ పట్టుకుచ్చులా మెరిసే నల్లగా వంకీలు వంకీలుగా తిరిగిన ఉంగరాలజుట్టునీ, ఎప్పుడో ఎనిమిది సంవత్సరాలక్రితం అనుభవించిన మధురానుభూతికోసం ఎదురుచూస్తూ ఉబ్బెత్తుగా పెరిగిన వక్షాన్ని, కిటికీలోంచి దూరి గోముగా చెంపల్ని తాకుతున్న వెన్నెలనీ, జారిపోయిన పమిటనీ__మాటల్నీ, చిరునవ్వునీ, ప్రకృతి కలిగించే నాబాధనీచూస్తూ తెలుసుకునేంత సమర్థత బసవయ్యకు లేదా?

నిద్రపోతున్న సౌభాగ్యంకోసం బాధపడేకన్న, మేలుకుని_ఏదో మాట్లాడుతూ నవ్వుతున్న నావాంఛని గ్రహించి, కొంచెంసేపు దగ్గరగా కూర్చున్నా ఇంత బాధ పడేదాన్నికాదు. చేతులు పట్టుకుని దగ్గరికి లాక్కోనా! చేతులు పట్టుకుంటే





లొంగిపోతాడని ఏమిటో పెద్ద ధైర్యం కలిగింది.

గుండెలు దడదడ లాడాయి!

రోమాన్సు అన్నా, ప్రేమఅన్నా, కథల్లోచదివినంత తేలికకాదని అప్పుడు బోధపడింది.

అతని ముఖంలో, నీడలా ఏదో బాధ ద్యోతక మయింది. ఏమో చెప్పాలని ఆ పెదవులు కంపించాయి! అతనిస్థితికి బాధపడాలో, నాఅవస్థకి విచారించాలో అర్థంకాలేదు. తెల్లనివెన్నెల కళ్ళముందు వృథాగా పోతోందని దిగులు కలిగింది.

'నీబాధని, ఆవేదనని చంపుకుని ఇతరులకి సుఖాన్ని కలిగించడమే గొప్ప! ఆకలితో బాధపడేవారికి, సౌందర్యాన్నసుభవించేందుకు తహతహలాడేవారికి, దాచిపెట్టకుండా యివ్వడమే పంచిపెట్టడమే, మానవులకి గొప్పకీర్తిని కలిగిస్తుంది. విలువని చేకూరుస్తుంది. అతనిబాధకి అడ్డంగా నిలబడేకన్నముందు నీవాంఛని త్యాగం చేసుకోలేకపోతే నీవ్యక్తిత్వం దేనికి? ఆ తరువాత నీవెందుకతనికి నీకోరికను చెప్పకూడదు?' ఏమేమిటో ఆలోచిస్తూ కళ్ళు మూసుకున్నాను.

టకటకమని శబ్దం చేసుకుంటూ పరుగెత్తుతున్న రైలువేగం, కిటికీలోకి దూరుతున్న గాలిహోరూ, వినపడుతూనే వున్నయ్. ఉన్నట్లుండి కళ్ళుతెరిచాను.

సౌభాగ్యం సున్నని చెంపల్ని తన పెదిమలతోతాకి, మెల్లిగా ఆచెంపల మీదినుంచిలేస్తూ, నావేపు తృప్తిగా చూసి చిరునవ్వు నవ్వాడు.

'నాకంతా తెలుసులే' అన్నట్లు ముసిముసిగా నవ్వుతూ బసవయ్య వేపు చూసాను. బల్లమీదినుంచి లేచి విశ్రాంతి తీసుకుంటున్నట్లు హాయిగా గాలి పీల్చుకుంటున్నట్లు దూరంగా వెళ్ళి నిలుచున్నాడు. అలసట తీర్చుకున్న లోకం నిద్రమేలు కోబోతూవుంది. అక్కడక్కడ రైలుకట్ట వెంట—పాలికాపులు, రైల్వే కూలీలు నడుస్తూ కనబడుతూవున్నారు.

లోకం మీదకు వస్తున్న తూర్పురేఖ లతోపాటు మెల్లిమెల్లిగా అందరూ మేలుకున్నారు.

* * *

డబ్బువల్ల ఎన్నెన్నిపనులు చేయవచ్చో, ఏయే ప్రదేశాలు తిరగవచ్చో, ఎంతెంత సుఖాన్ని అనుభవించవచ్చో, ఏయే కోరికలు నెరవేర్చుకోవచ్చో మద్రాసు, చిదంబరం, కుంభకోణం—తంజావూర్లుచూసి, అక్కడి పరిస్థితులు, వాళ్ళ ఆచారవ్యవహారాలు, సాంప్రదాయాలు తెలుసుకునేందుకు నాకేవిధమైన ఇబ్బందీ కలగక పోయేప్పటికి, దానివిలువ నాకు బాగా అర్థమైంది.

తినడం, తిరగటం—ఆవూళ్ళో వున్న విశేషాల్ని 'విచిత్రాల్ని' మ్యూజియమ్ని చూడడం, ఆడాళ్ళందరం పిచ్చాపాటీ మాట్లాడు కోవడం, సినిమాలకి వెళ్ళడం మాకు మామూలై పోయింది!

ఫలాపేక్షలేని యాత్రా విశేషంవల్ల, క్షేత్ర దర్శనాలవల్ల, బస్తీలు చూడడంవల్ల— అనేక తరహాల మనుష్యుల్నీ, వాళ్ల భాషల్నీ, ఆచారాల్నీ ఆదేశపు స్థితిగతుల్నీ తెలుసుకునేందుకు ఈ ప్రయాణం నాకెంతో గొప్ప ఉపకారం చేసింది!

అక్కడక్కడ పుణ్యతీర్థాల్లో స్నానాలు చేసేప్పుడు, పోయిన భర్తకి పిండాలు వదలమని అనసూయ అత్తగారూ తులసమ్మా, స్వతంత్రించి నాతో చెప్పినప్పటికీ, నమ్మకం లేని పిండప్రదానాల్ని చేసేందుకు నామనసు వెనక్కులాగేది.

బసవయ్యతో పాటు అందరూ నామెండి తవానికి గుసగుసలాడుకునేవారు నన్ను కాదన్నట్లు తప్పుకు తిరిగేదాన్ని.

ఆ సాయంకాలం అందరం మస్తాబై మీనాక్షి దేవాలయంలోకి వెళ్లాము. పొద్దున్నే 'మధుర'కి మేము వచ్చి మునిసిపల్ సత్రంలో పెద్ద గదులు రెండు తీసుకుని, సామానులు, ట్రంకులూ సర్దుకుని, బడలికవల్ల నాలుగంటల వరకూ హాయిగా నిద్రపోయాము.

గుడిలోని ఎలక్ట్రిక్ లైట్ల వెలుతుర్లో నవనాగరీకంలోని ఫ్యాషనలతో తయారైన నాదేహ సౌందర్యం, చేతులనునూ, ఉంగరాలు తిరిగి మెరుస్తున్న నల్లని వెంట్రుకలూ, తెలియని బాధతో అమాయకంగా చూసే కళ్ళూ, దేవాలయం గోడలకి, స్తంభాలకి తగిలించిన పెద్దపెద్ద అద్దాల్లో మెరుస్తూ ప్రతిఫలిస్తున్నయ్.

నా సౌందర్యం నన్నే ఎంతో మురిపించింది. బావమరుదులతో మాట్లాడుతూ, భార్యని 'పూలు' తీసుకోమని హెచ్చరిస్తున్న బసవయ్యవంక చూసాను. కండలు తిరిగిన ఆదేహసౌందర్యం, నేలంపంచెలోనించీ,సిల్కులాల్చీలోంచీ బైటికి తొంగి చూస్తూంది.

బసవయ్యలాంటి అపురూపమైన అందగాడూ, స్త్రీలలో ఇట్టే కోరికల్ని రేకెత్తించే యువకుడూ, కనపడడమే కష్టం! ఎక్కడో ఏపుణ్యానో అటువంటి ఆకర్షణగల మగవాడు కనబడి ఆడదాని జన్మని వెలిగించి,జీవితాన్నంతా మధురాతి మధురంగా, గొప్పగా చేయడం దుర్లభం!

అగొప్పతనం ఆఅదృష్టం కలగడం వల్లే అనసూయ తనను తాను మరిచిపోయి, ఆఅందాల రాసిని ఎత్తుకుపోతా రనే దిగులుతో ఈర్ష్యగా నలుగురివేపూ చూసేది.

ప్రేమతో నిండిన పక్క చూపులతో చిరునవ్వు నవ్వుతున్న కొద్దీ, మనను స్వాధీనం తప్పి తిరగబడి అతని దగ్గరికి పరుగెత్తేది.

తలవెనక చక్రాకారంగా వున్న 'ఆర్కు' లైటు కాంతిలో 'మీనాక్షి దేవి' మెరిసి పోతూవుంది. మెడలోని పూలదండలూ, మైసూర్ గంధపుధూపం గుడిలోని గంటల మోతా, దూరంగా మోగుతున్న నాబత్కానా బ్రాహ్మణుల మంత్రోచ్చరణలూ, ముత్తైదుల తల్లోని కమ్మని గులాబీ, సంపంగి పూల వాసనలతోపాటు, కొత్తబట్టల తాలూకు వింతవాసనా అనురాగంతో కూడుకున్న అమ్మవారి నిశ్చలమైన చూపూ, ప్రేమపూర్వకమైన చిరునవ్వూ, ఎలక్ట్రిక్ లైట్ల కాంతిలో నొసట మెరుస్తున్న రత్నాల తిలకం, భక్తి ప్రపత్తులతోపూజ చేస్తున్న జనం...ఎంతో గొప్పగావుంది! చూస్తున్నకొద్దీ దేవి అభయమిస్తున్నట్లుంది. నన్ను నేనే మరిచిపోయాను.

'అంతా వెళుతున్నారమ్మా రా!'అని తట్టింది సౌభాగ్యం.





ఎక్కడెక్కడో తిరుగుతున్న భావనా ప్రపంచంలోంచి మేలుకున్నాను. అన్నీ మామూలే! గుడి, ఎలక్ట్రిక్ లైట్లు, వెళ్ళేవాళ్ల గోలా ప్రసాదం కోసం చిన్నపిల్లల ఏడుపులు చుట్టుకున్నయ్.

* * *

అందరితోపాటు వాళ్లవెనక మెల్లిగా నడుస్తున్నాను. నాపక్కనే సిగరెట్ కాలుస్తూ, ఏదో ఆలోచిస్తూ బసవయ్య వస్తున్నాడు. ఆ బావమరుదు లిద్దరూ భార్యలకి, పిల్లలకి, ఏమేమిటో దూరంగా ఉన్న కొట్లదగ్గర కొంటున్నారు. అనసూయ, నిర్మల బసవయ్య చెల్లెళ్లూ, తల్లీ తులసమ్మా, బట్టల్నిగురించి—మధురలో చవకగా దొరికే వస్తువుల్నిగురించి మాట్లాడుకుంటూ ముందు పోతున్నారు.

సౌభాగ్యం ఏదో ఆలోచిస్తూ మెల్లిగా వెళ్తూంది. నావేపు ఒకసారి కృతజ్ఞతతో చూసి, బసవయ్య ఆమెపక్కగావెళ్ళి మాట్లాడేందుకు ప్రయత్నించాడు. చూసీ చూడనట్లు, వినీ విననట్లు, ఏదో ఆలోచిస్తున్నట్లు వాళ్లవెనక నడిచాను. "ఇవాళ తప్పదు."

"అవతల సునందవస్తోంది. మన మాటలు వింటుందేమో ?"

ఒక్క క్షణంసేపు ఆశ్చర్యపోయాను. ఏమీ తెలియనట్లు, సంగనాచిలా నటిస్తున్న సౌభాగ్యం కళ్లు నాముందు బైటపడింది. అందుకనే ఆడవాళ్లని గురించి, వాళ్ళనటననుగురించి, ఆమాటల్ని గురించి, ఆలోచించి తప్పకనే సామర్థ్యం పెద్దపెద్ద కబుర్లు చెప్పే ఈవిజ్ఞానవంతులకూ, మన స్త్రీత్వ వేత్తలకుకూడా, వుండవనేసత్యం రుజువైంది.

"ఫర్వాలేదు, సునందఏమీచేయదు."

"ఏమో ?"

"నేచెబుతున్నాగా. రాత్రికి లేపు తావుకదూ ?"

తమాషాగా బసవయ్యవేపుచూసి నవ్వింది. ఆ కళ్లకాంతికి బసవయ్య ముగ్ధుడై పోయాడు. రోడ్డుమీద జనం వుండడంచేత పూరుకున్నాడుగాని లేకుంటే ఆచేతుల్లో సౌభాగ్యం నలిగిపోయేదే !

బసవయ్యకళ్ళు ఎరుపెక్కి ఉధృతంగా చూసాయి!

ఈరాత్రికి తప్పకుండా సౌభాగ్యం బసవయ్య హృదయంలో నిద్రపోతుంది! ధైర్యమూ, సాహసమూ, తెలివితేటలూ వుండటంచేత సౌభాగ్యం ఆనందాన్ని అనుభవిస్తోంది! ఇద్దరమూ ఒకే ఈడులో వున్నా, ఆమె ఉత్సాహాన్ని సంతోషాన్నీ నాలుగువేపులనించీ పొగుచేసుకుంటుంది. కోర్కెలూ,వాంఛలూ, తృష్ణా ఎంతగొప్పగా మనసులో తిరుగుతున్నా అనేవాళ్ళు అడిగేవాళ్ళు లేకపోయినా —ఆకలి అయినపుడు, కోరిక కలిగినపుడు, దొంగతనం చేసయినా కడుపు నింపుకోవడం — వాంఛ తీర్చుకోవడం ఉత్తమమని తెలుసుకోనికూడా, నిరర్థకమైన జీవితానికి అలవాటు పడిపోయాను.

మెల్లిగాదగ్గి నవ్వాను.

ఏదో చెబుతున్నదల్లా ఉలిక్కిపడి తలెత్తి నావేపుచూసి—చూడనట్లు గబగబా అడుగులు వేసుకుంటూ ముందుకు వెళ్ళిపోయింది.

"ఏమిటి సునందా?" అన్నాడు బసవయ్య. ఎంతగర్వంవుందిక అంతంలో!

"ఏం లేదు."

ఎందుకో, ఏమో, నావేపు జాలిగా, బాధగాచూస్తూ నేను తెలుసుకున్నట్లు గ్రహించాడులావుంది. "నాగురించన్నా ఈసంగతిమనసులోదాయాలి." అన్నాడు.

ఆకంఠంలోంచి బైటికివచ్చిన బొంగురుపోయిన మాటలు నామనసుని ఆక్రమించి అతడంటే విపరీతమైన జాలినీ ఎన్నడూ కలిగనంత ప్రేమనూ కలిగించినయ్! ఓ క్షణంసేపు చిన్నప్పటి మాఆటలు, కొట్టుకోవడాలు, గిచ్చుకోవడాలు, చదువులు, పంతాలు, అన్నీ గుర్తుకువచ్చినయ్. కులస్తులం కానందువల్ల మాఇద్దరి వివాహం ఆగిపోయింది కానీ మాపెద్దలకు అభ్యుదయ భావాలున్నట్లయితే అనసూయ స్థానంలో నేనుండేదాన్ని! ఆహక్కు నాకు ఏర్పడేది! వెనక్కు దువ్విన నల్లని క్రాపు బంగారు తీగల్లాగా సన్నని ఆవేళ్ళూ మెరుపులాంటి కాంతిగల ఆకళ్ళూ నాహృదయాన్ని చుట్టుకున్నాయ్.

'మిమ్మల్నిద్దర్నీ బాధపెట్టేంత నీచానికి దిగనులే.'

వూపిరి పీల్చుకున్నట్లు, హృదయంలోని బాధ తొలిగినట్లు, కృతజ్ఞతా పూర్వకమైన కళ్ళతో నావేపు చూస్తూ చిరునవ్వునవ్వాడు.

* * *

భోజనాలు ముగించుకుని పడుకునేప్పటికి పదిగంటలు దాటింది. సత్రంలోని యాత్రికులందరూ పక్కలు పరుచుకుని, ఏవేవో మాట్లాడుకుంటూ పడుకున్నారు.

బయల్దేరింది లగాయతు బసవయ్య సౌభాగ్యంవేపు చూసే చూపు, ఆమాటలు-రైల్లో ఎవరూచూడడంలేదని, ఆచెంపల్ని ముద్దుపెట్టుకోవడం - సౌభాగ్యాన్నీ, అప్పుడప్పుడు నన్నూ రాచుకు తిరగడం,- మరిచిపోయిన అనుభూతిని జ్ఞాపకంచేస్తూ, హృదయాన్ని ఉద్రేకపరిచినయ్.

ఎంతసేపు పడుకున్నా నిద్ర పట్టనేలేదు. ఎన్నెన్నో నిద్రరాని ఆలోచనలతో అలానే పక్కమీద దొర్లాను. పెద్దలైట్లు ఆర్పి, చిన్నలైటును ఎప్పుడు వేశాడో నాఆలోచనలలో గుర్తించనేలేదు. సౌభాగ్యం పక్కమీద వుందో, లేదో, చూసి మళ్ళీ పడుకున్నాను.

గడియారం పన్నెండు గంటలూ కొట్టింది. యాత్రికులతోపాటు, మా వాళ్లు కూడా అందరూ గురకలు తీస్తున్నారు. గోడమూలల్లో, స్తంభాల పక్కపక్కల దాక్కున్న నీడల్ని, చీకట్లని తరమలేక చిన్నలైటు గుడ్డిగా చూస్తోంది.

సత్రమంతా దిగులుగా, గుబులుగా, నిశ్శబ్దంగా వుంది. ఆలోచనలు హృదయాన్ని ఉద్రేకపరుస్తున్నయ్.

కొమ్మ ఆధారంతో లత ఎందుకని పాకుతుందో,

వెన్నెలలో మనస్సెందుకు ఉద్రిక్త పడుతుందో,

అందమైన గులాబిని, కమ్మని సువాసనల నిచ్చే సంపంగిని, చేతుల్లోకి తీసుకునేందుకు ఎందుకని ఆతురతపడతామో,

భూదేవి వస్తువుల్ని తనవేపుకు ఎందుకని ఆకర్షిస్తుందో,

ఆ కారణాలతోనే, సౌభాగ్యాన్ని బసవయ్యాలను చూస్తూ నిద్రపోతూన్న కోర్కె ఒక్కసారి విజృంభించింది. ఏం చేద్దామన్నా, ఏం చేయాలన్నా అంతులేని ఆలోచనలు ఒకదారికూడా తీసుకు పోలేక పోతున్నయ్.

మెల్లిగా లేచి - తొట్రుపడుతున్న కాళ్ళతో, బసవయ్య పక్క వద్దకి వెళ్ళి, మెల్లిగా కాలు గీకాను.

చప్పున లేచి కూర్చున్నాడు. చీకట్లో స్తంబం పక్కన నిలుచుని, ముసుగు సవరించుకుంటూ, మాట్లాడవద్దని సైగచేసాను.

బనీనులోంచి బైటికి తొంగిచూసే ఎత్తయినఛాతీ, సున్నని బలమైనచేతులూ, చక్కని కళ్ళూ, సౌభాగ్యంకోసం వేగిరపడుతున్నైలా వుంది; పక్కమీదినుంచి మెల్లిగా లేచాడు. మొట్టమొదటిరాత్రి అనుభవంలోని ఆనందం, మళ్ళీ ఈజీవితానికి పూర్వుల పుణ్యంవల్ల కొట్టుకు వచ్చిందేమో, ఇంతచక్కని మధురతమ క్షణం,- ఈ నిర్భాగ్యురాలి జీవితంలో వుంటుందని అనుకోలేదు.

తల వొంచుకుని అడుగుల్లో అడుగులు వేసుకుంటూ, మెల్లిగా మాసామాసుల గదిలోకి వెళ్ళాను.

చీకట్లో తడుముకుంటూ, గదిలో అడుగుపెట్టేప్పటికి, తలుపులు వేసాను. నడుంచుట్టూ చేయిపోనిచ్చి దగ్గరకు లాక్కుంటూ, రెండోచేత్తో నాముఖాన్ని దగ్గరికి తీసుకుని, రేకలురాలిపోతాయేమోనని, పువ్వును సున్నితంగా, మృదువుగా, ఆశగా వాసనచూసినట్లు నాబుగ్గలమీద ముద్దుపెట్టుకున్నాడు.

నాహృదయం విచ్చుకుంది. ఆనందంతో శరీరం పొంగిపోయింది. కలేమోనని, చెడిపోతుంమోనని, ఈసుఖం యిక రాదేమోనని, హృదయానికి గట్టిగా అదుముకున్నాను.

కళ్ళుబాగా తెరిచిచూసి 'సునందా?' అన్నాడు.

కొన్ని క్షణాలపాటు ఏమీ తెలియక అర్థంగాక 'అవును నేనే! ఎందుకీ సంశయం?' అన్నాను.

నా ఉచ్ఛ్వాస నిశ్వాసాలు, అతని హృదయాన్నీ, చేతుల్నీ తొందర పెట్టినయ్. నాబాధనీ, ఆశనీ, కోర్కెనీ అర్థంచేసుకుని, కలల్ని నిజంచేసేట్లు బలమైన ఆచేతివేళ్ళు మెల్లిగా బాడీలేని జాకెట్‌లోకి పాకాయి.

మధురమైన కోర్కెలకి, ఆడదాని వాంఛలకి, ఆశలకి, మూల రహస్యం తెలుసుకున్నట్లు, చేతివేళ్ళు రొమ్ముల్ని తాకుతున్నకొద్దీ, ఉద్రేక పడుతున్నట్లు ఆ హృదయానికి అదుముకుంటూ, మీదికి వొంగి చెంపల్ని తనపెదిమలతో స్పర్శిస్తున్నకొద్దీ, గిలిగింతలు పెడుతున్నట్లు నన్ను నేను మరిచిపోయి వూగిపోయాను.



# స్వప్న సీమ

రచన :- గిరీంద్ర శేఖర్‌బోస్

ఈ విశదీకరణపద్ధతి కల అర్థాన్ని కొంతవరకూ దాచి వేస్తుంది. ఇదేకాక ఇతర పద్ధతులు కూడా వ్యక్తావస్థ తాకిడిని తట్టుకునేందుకు స్వప్నార్థాన్ని వేరువేరు దారుల్లోకి లాక్కువెళ్ళేందుకు ప్రయత్నిస్తవి. ఏవస్తువును గూర్చి ఒకవ్యక్తి ఉద్రేకాన్ని పొందుతాడో ఆ ఉద్రేకం ఆవస్తువునుంచి దూసుకొని ఇంకోవస్తువు మీద కేంద్రీకరించబడవచ్చు. ఉదాహరణకు నిజంగా భయపడవలసిన వస్తువుకానీ, సంఘటనకానీ, లేకపోయినా స్వప్నసంఘటనల్లో ఒకవ్యక్తి భయపడ్డాడంటే- దాని అర్థం, ఆభయం యీ ప్రత్యేక వస్తువుకు, లేక సందర్భానికి సంబంధించింది మాత్రం కాదు, దానికి సంబంధించిందో దానినుంచి విడివడి ఇంకోదానికి వొచ్చి అతుక్కుంది. దీనివల్ల ఒకలాభం కూడా వుంది. ఒకవస్తువును, వ్యక్తిని, లేకసంఘటనను గూర్చిన భయం ఉండదు. కనుక అది స్వప్నంలోకి వొచ్చేందుకు అవ్యక్తావస్థలో కూడా సహాయపడుతుంది.

స్వప్నంలో ఒకేవస్తువు అనేక వస్తురూపాల్లో కనిపిస్తుందనేది విశదీకరణపద్ధతివల్ల తెలుస్తుంది. ఉదాహరణకు స్వప్నంలో గడ్డం వున్న ఒకకుంటి వాడు కనిపించాడనుకుందాం. యీవ్యక్తి ఇద్దరు వ్యక్తులకు- ఒకకుంటివాణ్ణీ, ఒకగడ్డంవున్న వ్యక్తినీ సూచించవొచ్చు. దీన్నే కుదింపు పద్ధతి (Condensation) అన్నారు. దీనివల్ల కొద్ది సంఘటనలో పెద్దవిషయాన్ని ఇమిడ్చే అవకాశం ఏర్పడుతోంది. ఇదేవిధంగా ఒకేసంఘటన అనేక సంఘటనల సారాంశమై ఉండొచ్చు, అన్ని సంఘటనలూ వరసగా స్వప్నంలో కనిపిస్తే ఏఫలితాలు వొస్తవో- యీవొక్క సంఘటన అదే ఫలితాన్ని తీసుకొని రాగలుగుతుంది.

ఉదాహరణకు వొక స్నేహితుణ్ణి చూడాలనీ అతనితో ఏదో అవసరంగా మాట్లాడాలనీ అనుకుంటూండగా ఆ స్నేహితుడు స్వప్నంలో కనపించాడనుకుందాం ఇక్కడ స్నేహితుడు కనుక అతన్ని చూడాలని ఉండటం వొకకోర్కె, అతనితో





అత్యవసర విషయాన్ని మాట్లాడటం ఇంకో కోర్కె-- యీరెండూ కలిసి వొకే స్వప్నంలో వొకేవ్యక్తి కనిపించటంలో తీరినవి.

స్వప్నంలో మన ఊహలకు వొకవిధమైన దృశ్యీకరణ వుంది. సినిమాలో లాగు బొమ్మల్లో, దృశ్యాల్లో సంఘటనల్ని చూస్తాం. వ్యక్తావస్థలో కూడా మన కొన్ని ఊహలు యీరకమైన దృశ్యీకరణ పద్ధతిని అవలంబిస్తవి.

ఉదాహరణకు—మన విరోధితో పోట్లాడుతూన్నట్టు ఊహించుకొని, మనదే పైచెయ్యగా, అతన్ని బాగినట్టు తలుచుకొని—దీని కంతకూ ఒకదృశ్య ప్రాధాన్యతను ఇచ్చి తృప్తిపడటం. కొన్ని ఉద్రేకాలూ, ఫీలింగ్సూ—వీటిని దృశ్యీకరణ చేయటం కష్టం. ఒక వ్యక్తిమీదవుండే 'ద్వేషం' ఉన్నది ఉన్నట్టుగా వ్యక్తపరచలేం. కనుక ద్వేషించిన వ్యక్తి స్వప్నంలో అధోగతిపాలు కావటం, ఎంతో బాధపడటం మొదలైనవాటికి గురికావటంవల్ల మన ద్వేషాగ్ని కొంతవరకూ చల్లారుతుంది. ఇదేవిధంగా 'న్యాయం' ఒకత్రాసువల్ల సూచించబడవొచ్చు. కారణము, దాని ఫలితము, ఆ పరిస్థితికి వొచ్చేందుకు కావలసిన పరిసరాలూ—మొదలైనవి ఒకదాని తరువాత ఒకటిగా బొమ్మలుగా చూడబడుతవి.

గతించినవీ, ముందు రాబొయ్యేవికూడా స్వప్నంలో ప్రస్తుతం జరిగేవిగానే కనిపిస్తవి. విరుద్ధంగా జరిగే సంఘటనలు, లేక విరుద్ధభావాలు స్వప్నంలో సరైన రూపంలో కనిపించేందుకు వీల్లేదు. ఒకపనిని చేయకపోవటం, దాన్ని చేయటంవలెనే చూడబడుతుంది. కనుక కొన్ని స్వప్నాలకు సరిగ్గా విరుద్ధమైన అర్థాలు ఉండొచ్చు. ఇలాటి పరిస్థితుల్లో అతిసూక్ష్మ పరీక్ష అత్యవసరం.

స్వప్నంలో కనిపించే అనేక ప్రతిమలను జాగ్రత్తగా ఆలోచిస్తే ఒక 'లింక్' వుండి తీరుతుంది. కలగన్నవ్యక్తి దాపరికం లేకుండా తనకు కనిపించిన దృశ్యాలను వర్ణించేముందు, ఇతర విషయాల్నికూడా విశదీకరించ వలసివుంటుంది. లేనిపక్షంలో స్వప్నంయొక్క నిగూఢార్థాలు బైటపడేఅవకాశం ఉండదు. వ్యక్తావస్థకోసం భయపడి అవ్యక్తావస్థలోని ఏదో కోర్కె అత్యంత నిగూఢంగా దాక్కునేందుకు వీలైనంతగా ఉండిపోతుంది. అలాటి సమయంలో దాన్ని కనుక్కోవాలంటే తగినంతగా విశదీకరించవలసి వుంటుంది.

ఇద్దరు వ్యక్తులు ఒకే వ్యక్తిరూపంలో కనిపించటం జరుగుతూ వుంటుంది. ఇక్కడ మనం వొకటి చెప్పుకోవొచ్చు: ఇద్దరి గుణగుణాలకు వారు ప్రతినిధులనొచ్చు. అగుణగణాలుకూడా సామాన్యంగా రెండువిరుద్ధభావాలను స్ఫురింపజేస్తవి మనలోని పశుత్వాన్ని ప్రదర్శించేభాగం వొకటీ, మన సద్గుణాల్ని ప్రదర్శించేభాగం రెండు. మొదటిది అవ్యక్తావస్థలో ఉండిపోయి, రెండోదాన్ని బైటికి పంపుతూ వుంటుంది. యీఅవ్యక్తావస్థలోని, మార్పు బైటినుంచి వొచ్చిందనటంకన్న మనలోని

పశుత్వానికి ఆటపట్టని చెప్పవొచ్చు. వ్యక్తావస్థలో కలిగేవినుగూ, ఈర్ష్యా, కోపం మొదలైన భావాలు తోచినప్పుడు మాత్రం అవ్యక్తావస్థలో ఏదో కోర్కె— సాంఘికంగానూ, నైతికంగానూ విరుద్ధమైనది బైటపడ్డదని గ్రహించవొచ్చు.

ఎలాటికోర్కెలు స్వప్నంలో తీరుతవి? వీటిని మూడు భాగాలుగా విభజించవొచ్చు.

1. దాదాపు వ్యక్తావస్థలో మనకు తెలుస్తునేవుండి ఫలించేందుకు తగిన పరిస్థితులూ, వీలూలేనికోర్కె. ఉదాహరణకు : ఒకగ్రంథాన్ని రాద్దామనే కోర్కెవుండి, అంతవరకూ మొదలుపెట్టే సామర్థ్యతా, తీరుబడీలేనివ్యక్తి తాలూకు కోర్కె.

2. దాదాపు వ్యక్తావస్థలో కోర్కెఉండి, దానికి మనస్సు ఏదోవొక ఆటంకాన్ని మాటిమాటికీ కల్పిస్తుండటం. ఉదాహరణకు: ఇంగ్లోకికి సంబంధించిన వస్తువును కోరటం. ఇలాటిది ఒక విశిష్టరూపం దాల్చగానే ఒక పెద్దనైతిక, సాంఘిక ఆటంకం దాన్ని అటకాయిస్తుంటుంది.

3. కేవలం అవ్యక్తావస్థలోనే ఉండిపోయ్యే కోర్కెలు. వీటినే అణిగిన కోర్కెలుగా మనం భావించవొచ్చు.

పైవాటిలో మొదటిరెంటినీ తేలిగ్గా పట్టుకోవచ్చు. మూడోదాన్ని మాత్రం విశదీకరణ పద్ధతిద్వారానే పట్టుకోవలసి వుంటుంది. నిజానికి అవ్యక్తావస్థలో అణిగిమణిగిన కోర్కెలే సామాన్యంగా, కలల్లో ప్రత్యక్షమౌతవి.

ఇవిగాక మన భౌతికవాంఛలు—ఆకలి, కామం, దాహం మొదలైనవి. ఒక ఊహామాత్రంగా స్వప్నంలో ఫలించేందుకు ప్రయత్నిస్తవి. ప్రతిరోజూ చేయవలసిన పనిలోకానీ, గడిపిన కాలంలోకానీ ఏదోవొక అసంతృప్తీ, అసంపూర్ణతా ఉండి తీరుతుంది. యీరకమైన అసంతృప్తి తీరనికోరిక రూపంలో ఉండిపోయి, స్వప్నంలో తీరేందుకు ప్రయత్నిస్తుంది. కనుకనే సామాన్యంగా స్వప్నం మన నిత్యజీవితంలోని ఏదోవొక ఘట్టంతో ప్రారంభమౌతుంది. కొంతమంది మన తత్వవేత్తలు—నిత్యజీవిత సంఘటనలే స్వప్నాలకు కారణమని వాదిస్తారుకాని, అంతకన్న ఎక్కువగానూ, బలంగానూ హృదయంలో అణిగివున్న తీరనికోరికలే కారణమని ఖచ్చితంగా చెప్పగలం. మంచీ, చెడూవున్న అనేక కోర్కెలు స్వప్నంలో ప్రత్యక్షమౌతవనే సత్యాన్ని సాధారణంగా ఏ స్వప్నంలోనైనా మనం గ్రహించగలం. ఐతే స్వప్నం తగిన విధంగా విశదీకరించబడితేనేకాని కొత్తవాళ్లు ఈసత్యాన్ని చప్పున ఒప్పుకోరు.

కొంతమంది మన తత్వవేత్తలు ఇలా అభిప్రాయ పడుతున్నారు. అవ్యక్తావస్థలో దాక్కొనే కోర్కెలు సామాన్యంగా నీతిబాహ్యమైనవీ, సంఘ నిషిద్ధమైనవీ ఐవుంటవి. యెక్కువ నిషేధాలూ, నిబంధనలూ వ్యక్తుల లైంగిక జీవనంమీద మోపబడిఉన్నవి. అందుకని అణిగినకోర్కె అనగానే మనకు—అది లైంగికవాంఛ అనే





భావం వెంటనే స్ఫురిస్తుంది. లైంగికవాంఛ అనగానే సంభోగం అనే అభిప్రాయం కూడా మనకు కలగకమానదు. ఐతే లైంగికవాంఛకు ఇంకా పెద్దవృత్తంవుంది. ఇది అర్థంకానిదే హృదయంలో అణిగినకోర్కె అనేది అర్థంకాదు! సంభోగవాంఛ—ఆకలివలెనే శారీరకమైన అవసరం; ఇది సజీవపదార్థ లక్షణం కనుక, చాలా ప్రకృతి సహజమైంది.

చాలామంది అభిప్రాయం ఏమిటంటే—యుక్తవయస్సు వొస్తేనేకాని యీ లైంగికవాంఛ మానవుడికి కలగదని. దీనికిముందు బాల్యదశలో ఇలాటిచిహ్నామే కనిపించదని మరికొంతమంది నమ్మకం. ఐతే ఫ్రాయిడ్, అతనిశిష్యులూ నమ్మేదేమిటంటే—సజీవ పదార్థలక్షణమైన యీ లైంగికవాంఛ మానవుడు పుట్టిన నాటినుంచీ ప్రదర్శిస్తూనే వుంటాడు.—కాని, అది వేరొక రూపంలో మాత్రమే!

యీ లైంగికవాంఛ అనేక రూపాంతరాల్లో వుంటుంది. సామాన్యమైన వాంఛకన్న వక్రమార్గాల్లోకివెళ్లే వాంఛలుకూడా యీ తరగతికే చెందుతవి. కనుకనే ఫ్రాయిడ్ యీ లైంగికవాంఛను మూడు ముఖ్యభాగాలుగా పేర్కొన్నాడు—వాంఛను తెలుసుకోవటం వాంఛను తీర్చుకోవటం, దేనిద్వారా తీర్చుకోవటం—వివరంగా చెప్పాలంటే—

1. వాంఛను తెలుసుకోవటం : వాంఛ కలిగినవ్యక్తిమీద ఒకవిధమైన ప్రేమ లేదా ఆపేక్ష ఉండటం—తనవాంఛను తీర్చుకునే నిధానాన్నిగూర్చి ఆలోచించటం.

2. వాంఛను తీర్చుకోవటం : ఊహలో కాకుండా భౌతికంగా రకరకాల క్రియాకాండతో (ఇదికేవలం వ్యక్తిగత అభిరుచులమీదా, సంస్కారంమీదా, కొన్ని కొన్ని మూఢనమ్మకాలమీదా ఆధారపడి వుంటుంది.) తీర్చుకోవటం.

3. దేనిద్వారా తీర్చుకోవటం : ఏవస్తువు, పదార్థం లేక వ్యక్తి మొదలైనవాటిలో దేనిద్వారా తనవాంఛను తీర్చుకోవలసి వుంటుదో అదీ—మొదటి రెంటికీ ఇది 'కర్మ' లాటిదని చెప్పవొచ్చు.

సాధారణమైన లైంగికవాంఛ ఐతే—వారిద్దరి మధ్యా కలిగే వాంఛను పైవాటిల్లో మొదటిదానిగానూ (దాన్నే పరిణయం అంటూంటాం) వారికోర్కెను మగవ్యక్తి ఆడవ్యక్తిద్వారా వాంఛను తీర్చుకోవటమూ అవుతుంది. ఐతే అంతటా సాధారణతతో వుంటుందని నిశ్చయంగా చెప్పటం కష్టం.

ఉదాహరణకు : ఒక మగవ్యక్తికి, ఇంకో మగవ్యక్తికి, సంబంధించిన ఒక వస్తువుమీద లేదా ఒక 'గుణం'మీద ఎంతో ఆపేక్షఉండొచ్చు. నిత్యజీవితంలో ఇది స్నేహంగానూ మంచితనంగానూ కనిపిస్తుంది. లేదా మంచిని మెచ్చుకోవటంగానూ ఉండొచ్చు, లేదా బాధలు పడేవ్యక్తికి చూపే జాలీ, కరుణ ఐ వుండొచ్చు. కొంత

వరకూ ఇవన్నీ ప్రమాదంలేనివే. ఇదే పెంపొందిన కొద్దీ వారిద్దరి స్నేహమూ వొక కొత్తపథాన్ని అనుసరించవొచ్చు. మానసికమైన మైత్రిఏదో శారీర వాంఛగా మారినా మారవొచ్చు.

ఇలాటి కేసులో మొదటిది—అంటే లైంగిక వాంఛ కలగటంవరకూ మార్పు లేనిది. రెండోదీ, మూడోదీ మాత్రం పూర్తిగా మారినవి. కనుక ఒకేజాతికి చెందిన ఇద్దరి స్నేహంలో ఇలాటిదాన్ని మనం కొంతవరకూ అనుమానించగల అవకాశం వుంది; ఎందుకనంటే అత్యుత్తమమైత్రినుంచీ, అతినీచమైన సంబంధంవరకూ తరగతుల వారీగా ప్రవర్తించే అనేకమంది వ్యక్తులు మన నిత్యజీవితంలోనే దొరుకుతారు. యీ మార్పుకు మధ్యలో ఏదో ఇంకో కారణంకూడా ఉండి వుంటుంది. ఇదే విధంగా తల్లికీ, కొడుక్కూ మధ్యవున్న ప్రేమ అత్యున్నతమైనదిగానూ, లైంగిక సంబంధంవున్న స్త్రీ పురుషులమధ్యవుండే అపేక్షను పశువాంఛగానూ మనం విడదీస్తున్నాం. ఇలాటి రెండింటినీ రెండు ధృవాలుగా మనం తీసుకుంటే యీమధ్యలో వున్న రకరకాల ప్రణయతత్వాలూ మనకు తేలిగ్గా అర్థమాతవి.

ఐతే ప్రస్తుతం మనలోచాలామంది ఉపయోగించేమాట 'ప్రేమ'. ఏరకం ప్రేమకైనా అదేపదం కావటంలో పెద్దచిక్కు వుంది. ఎందుకనంటే—ప్రేమ అన్నంత మాత్రాన అందులో లైంగికవాంఛ ఉండితీరవలసిన అవసరంవుందా? అలా అనేందుకు వీలులేదుకదా !

జీవితారంభంలో తల్లిదండ్రులమీద ఏర్పడే ప్రేమ— జీవిత మధ్యంలో లైంగికమైనదిగా మారుతుంది. అందుకనే కొంతమంది మన స్తత్వవేత్తలు—చిన్న తనంలోని ప్రేమకుకూడా ఒకవిధమైన లైంగిక ప్రాధాన్యత వున్నదని అభిప్రాయ పడుతున్నారు. ఇదే విధంగా పవిత్రమైన మైత్రికి (జాతిభేదం లేకుండా)కూడా ఒకరకమైన లైంగిక ప్రాధాన్యత వున్నదని కొంతమంది నమ్మకం. దీన్నే వారు యీవిధంగా చెప్తారు. మైత్రి, స్నేహం, దగ్గరిసంబంధం మొదలైనవన్నీ—లైంగికమైన ఈప్రేమకు వేర్వేరురూపాలు. రక్తసంబంధమున్న బంధువుల్లో చాలా పోలికలు గుణగణాల్లోనూ, రూపంలోనూకూడా వంశపారంపర్యా వొచ్చేవి ఎన్నోవుంటవి. అసాధారణమైన లైంగిక వాంఛలు కొద్దిగానో గొప్పగానో ప్రతిమానవప్రాణికీ ఉంటవి. కాని అవి ప్రభుత్వనిబంధనలకూ, సాంఘిక ఆంక్షలకూ కట్టుబడి, తీరేందుకు వీల్లేక పోవటంవల్ల అవ్యక్తావస్థలోనే అణిగిఉంటవి. కనుకనే లైంగికమైన అసాధారణతలను తెలుసుకోనిదే సెక్సును సంబంధించిన స్వప్నాలు అర్థంకావు. ఆ వక్రమార్గాలుఇవి;

1. **Autoeroticism** : వ్యక్తి ఫలానా వ్యక్తినికానీ, వస్తువునుకానీ అనుభవించటంవల్ల కాకుండా—అసలు దీన్నిగూర్చి ఆలోచనలేకుండానే కామతృప్తిని ఆశించటం. ఎవరినీ మనస్సులో తలుచుకోకుండా హస్తప్రయోగాది కార్యాలవల్ల కలిగే కామతృప్తి ఇలాటిదే !





2. **Narcissism** : తనను చూసి తానే కామించుకోవటం !

3. **Homosexuality** : స్వజాతి వ్యక్తివలన కలిగే కామతృప్తి. దీన్ని అనుభవించే వ్యక్తి—అనుభవించటంవల్లకానీ, అనుభవించబడటంవల్లకానీ తన ఉద్రేకాన్ని తీర్చుకుంటాడు.

4. **Sadism** : కామతృప్తికోసం...తాను ప్రేమించిన వస్తువును లేక వ్యక్తిని అమితంగాబాధించటం !

5. **Masochism** : తాను బాధించ బడటంవల్ల కలిగే కామతృప్తి.

6. **Exhibitionism**: తన శారీరాన్నికానీ, ఒక భాగాన్నికానీ ప్రేమించిన వ్యక్తికి నగ్నంగా ప్రదర్శించటంద్వారా కలిగే కామతృప్తి.

7. **Observationism** : తాను ప్రేమించిన వ్యక్తిని చూస్తూ పొందే కామతృప్తి !

8. **Incest** : రక్త సంబంధంవున్న దగ్గరి బంధువుద్వారా తీర్చుకునేవాంఛ !


9. **Enoism** పురుషుడు తాను స్త్రీ కావాలనీ, లేక స్త్రీ తాను పురుషుడు కావాలనే కోర్కె.

10. **Fetishism** : ప్రాణహీనమైన ఏదో వొక వస్తువుద్వారా కలిగే కామతృప్తి.

11. **Beastiality** : స్వజాతిలేక ఇంకో జంతువుద్వారా కలిగేకామతృప్తి.

సాధారణ మానవులందరిలోనూ యీపైన చెప్పిన వక్రమార్గాల్లో ఏవో కొన్ని అవ్యక్తావస్థలో ఏదో వొక రూపాన ఉండనే ఉంటవి. కనుక వీటిల్లో ఏదోవొకటి స్వప్నంలో ఊహామాత్రంగా తృప్తిని పొందుతుంది. ఇక్కడ చెప్పినవికాక, ఇంకా ఎన్నో రకాల వక్రమార్గాలు ఉన్నవి. సంఘం వాటిని నిషేధించటంవల్ల వాటికి వ్యక్తావస్థలో తావులేదు. విరుద్ధజాతి వ్యక్తిని ప్రేమించటంలోకూడా నిబంధనలు లేకపోలేదు—ఉదాహరణకు : ఇతరవ్యక్తి భార్యను ప్రేమించటం ! ఇలాటి కోర్కెలకు కూడా స్వప్నంలో చోటు దొరుకుతుంది.

[ఇంకా వుంది]




చంద్రునులో ముఖ్యాంశాలైన మంచు సుధ, కరిగి సోనలై, వాకలై, విస్తారంగా ప్రవహించునట్లు రోదసినంతా ఆవరించిన చల్లని పులకరించే వెన్నెల...ఆ వెన్నెల వెదజల్లిన అనిర్వచనీయ సౌందర్యాన్ని సమ్మోహిత మైనట్లు, నిశ్చలంగా నిశ్శబ్దంగా వున్న విశ్వం...ప్రకృతి ఆసౌందర్యానికి ముగ్ధవై వుచ్ఛ్వాస నిశ్వాసాలనే బిగబట్టి ఆనందిస్తోందా? ... యెక్కడినుంచో, యెక్కడికో, తీయనితావులు అందీ అందకుండా ప్ర యా ణ ం చేస్తున్నాయి...చంద్రుడు తనచల్లని కరాలతో నిద్రలో మధుర స్వప్నాలు కంటున్న కంటున్నవారిని జో కొడుతున్నాడు... కానీ యీ వెన్నెల మూలంగా నిద్ర పోతూవున్న ప్రేమ స్మృతులు మేల్కాంటున్నాయి... ... ...

... ... "శకుంతలను నీమీద మనసు నిలిచిందిబాబూ!" అన్నది ఆమె...అదే విధంగా నాప్రేమను శకుంతల కామె వ్యక్తపరిచివుండవచ్చు...ఆమెతోడ్పాటే లేకుంటే మాకథ వొకఅడుగు కూడా ముందుకవేసేది గాదేమో ... శకుంతల నాగదిముందు వున్నయింట్లో దిగినప్పట్నుంచీ ఆవిడిమీదే లక్ష్యమైంది నామనసు...చూపులుమాత్రం కలిసేవి అప్పుడప్పుడు...నే వుంటున్నగది యజమానురాలు నామీదున్న వాత్సల్యం చొప్పున నాకు ప్రోద్బలమిచ్చింది. శకుంతల రాకపోకలు సాగుతున్నాయి యీ యింటికి ...చొరవ చెయ్యలేక పోయాం యిద్దరమూను...అంతా ఆమెపుణ్యమే. ఆపున్నమ రేయిగాక పోయినా పైరెండవరోజున కల్పించింది అవకాశం. యీనాడు అదే రోజు. అందుకే...ఆరోజున ఆముగ్ధత్వం యెలా మరిచిపోవడం?...ప్రౌఢత్వంకన్న ముగ్ధత్వంలో యెంత మాధుర్యమున్నదీ! ...అన్నీ అమాయకపు కబుర్లే...ఐనా





శకుంతలలో సౌందర్యపిపాస వుండడం నా అదృష్టమేమో...

"యీ వెన్నెల సౌందర్యం యెంత అపూర్వమో చూశావా రావూ? అసహ్యమైన, అంద వికారమైన వస్తువులుకూడా వెన్నెల పూసిన వెండిపూతకు తళతళలాడుతునాయ్! ప్రాణంలేని వస్తువులే వెన్నెల భావంవల్ల సౌందర్యం ధరిస్తుంటే యిక సచేతన వస్తువుల్లో మార్పురాదూ? ...యీ సువాసనలు, యీ నిర్మలత్వం మందే అదృష్టం!"

ఆసౌందర్యమూర్తి భావాలు సుందరమైనవని యెం తో ఆనందించాను. శకుంతలేగాదు ... నేనేగాదు... ఎవ్వరూ యీ కౌముది ప్రభావంనుంచి తప్పించుకోలేరు...మౌనంగా నేనూ శకుంతలా చెట్టాపట్టాలు వేసుకుని నడుస్తుంటే ఆ తోటలోని దృశ్యం చూస్తుంటే మాహృదయాలు ఆనందంతో నిండిపోయాయి... అన్నిటికన్న కొబ్బరిచెట్ల ఆకులు యెలా తళతళ మెరిసిపోతవి వెన్నెల్లో!...అలా చేతుల కందని ఆ చంద్ర కాంతినంతా పొదివి పుచ్చుకుని... అనుభ విద్దామని నాలుగు చేతులూ ఆరాటపడ్డాయి... నాలో వొకకోరిక ఆసమయంలో గంతులు వేసింది...శకుంతల చెవిలో వూదాను...కాదన్నది... కోపగించి నట్టుగా నటించింది...బతిమాలింది. నేను పట్టుపట్టాను...వెన్నెల్లో, వెన్నెలను మించిన కాంతితో శకుంతల శరీరం మెరిసిపోయింది...యక్ష కన్య లో కూడా ఆ దేహసౌష్ఠవం వుంటుందా? ...ఆ గుండ్రని భుజాలు...సన్నని నడుం, మత్తెక్కించే వొంపులు...నగ్న సౌందర్యం నాచేతులకు దొరికినందువల్ల ప్రపంచంలో అందరికంటె గొప్పవాణ్ణి! వూహించగలవా, ఆ అందాన్ని...? "మాసొత్తు" అంటూ నాచేతులు ఆ అనాచ్ఛాదిత అందాన్ని పెనవేసినై......

......యీ అనంతమైన వెన్నెల్లో, అంతటా ప్రశాంతత ఆవరించివున్న ఆసమయంలో, అందరూ సుషుప్తావస్థలోవున్న యీవేళలో, యేకాంతంగా కూచుని, ఆ అలభ్యసౌందర్యానికి తన్మయం చెంది వున్న నా ఆత్మ శరీరాన్నుంచి విడలించుకుని బయటపడి, రెక్కలు కట్టుకుని చంద్రకిరణాల వెంట పైకెగిరి, స్వర్గపు టంచులవరకూ విహారం చేద్దామని గిజగిజలాడుతోంది. నాలోక్షణక్షణం వుత్పన్నమై వూహించలేని వేగంతో, వుధృతంగా పరుగెడుతుంటే వాటిని పట్టుకుని చాలని పదజాలంలో యిరికించలేను. యీఆనందోద్రేకాన్ని అనుభవించలేనివారికి అవి వ్యర్థంగాతోచవచ్చు...సౌందర్యం అనుభవించ నోచుకోగల రసాత్మ వుండడం సౌభాగ్యంగాదూ?... కళాకారుడు వినిపించే మధురాలాపన సౌందర్యం...ఆ ఆలాపన వినాలంటే నీలో నిశితత్వం, వివేకం, కల్పనా చతురత వుండాలి...

సౌందర్యానికీ శృంగారానికీ వున్న చుట్టరికంవల్లనేగామాలు సౌందర్యానుభూతి కలిగిన వెంటనే శృంగారం జ్ఞప్తికి వస్తుంది...శృంగారం వొక నిషిద్ధ వస్తువుగా తలిచే వారినీ, శృంగారమంటే కేవలం కామతృప్తికి పర్యాయ పదమని భావించే వాళ్ళనీ, వెన్నెలస్రవంతితడప లేదు...ఆ సౌందర్యానికి వాళ్ళుజడులు.

...అక్కణ్ణుంచి, ఆ బురదలోంచి, పైకెగరలేరు...గత ప్రణయ గాథల్ని మనసు-యీలోకాన్ని అక్షణంలో మరిచిన మనసు-పునశ్చరిస్తోంది......

......శకుంతల కూడా యిలాగే అనేది... "అందరూ సౌందర్యాన్ని అనుభవించలేరు. ఆందాన్నానందించగల వాళ్ళు కొద్దిమందే! అదీవొకవిశేషమే!" అవును...అందులో అబద్ధంలేదు. నిజంగా యెక్కడ సంపాదించింది శకుంతల యీ సంస్కారం అని ఆశ్చర్యపడేవాణ్ణి. ...చలం పుస్తకాలు చదివిందా ?... భోగంపడుచుకా హృదయ సౌందర్య మెక్కడిదని నాబూర్జువా అహంకారం లోన గొణిగేది...వెన్నెల రాత్రిన ప్రారంభమైన ప్రణయం సాగింది ముందుకు...శకుంతల తల్లి చూచీ చూడనట్టు వుండడం మరీ విచిత్రం... యింటావిడ దగ్గర కొచ్చినట్టు రావడం... ఆరాక కోసమే యెదురుచూస్తున్న నాచేతుల్లోకి వాలిపోవడం...రోజులు యెంతత్వరగా దొర్లిపోయాయో! పరీక్షలు, కాలేజీ, అన్నీ మరిచిపోయాను ఆమైకంలో... ముఖ్యంగా దీపావళిరోజు మరిచిపోలేను ...యిద్దరం రూం ముందు నిల్చుని నవ్వుతూ, అల్లరిచేస్తూ, బాణాసంచా కాలుస్తోంటే, మాప్రణయానికి దోహదమిచ్చినట్టు ఇంటి యజమాను రాలెంత ముచ్చట పడింది...! ముచ్చటపడి మనసారా దీవించింది మాప్రేమ కాటంకం కలగ రాదని...

నేతెచ్చే పుస్తకాలు, పత్రికలు, ఒక్కదాన్నీ వదిలేదుకాదు శకుంతల... నేకాలేజీకెళ్ళినవేళల్లో అవే ఆవిడ సహచరులు ...రాత్రుల్లో ఆ కథలు, రాజకీయాలు గురించి వాదనలతో కాలమే మరిచేవాళ్లం...తర్కంలో గట్టిచెయ్యే... సినిమాలంటే పిచ్చిసరదా... నాగదిలో "ఆర్డర్" యేమాత్రం చెడినా సహించేది గాదు...నేనేగాక, నాకు చెందిన ప్రతి వస్తువుమీదా తీరని మమకారం, శకుంతలకు...

"మగవాళ్లంతా యింతే! ఆడాళ్ల కన్పిస్తేచాలు యెక్కడలేని నిర్లక్ష్యం, బద్ధకం తెచ్చుకుంటారు...గది యెప్పుడూ అలా చిందరవందరగా వుంచుతా రెందుకు?... నీకు కావాల్సిన విషయాలమీద కూడా శ్రద్ధవుండదేం" అనిమందలించేది అప్పుడప్పుడు...నిజమే... మగవాళ్లకు ఆడవారికున్న శుభ్రత, వోర్పు, అబ్బవు ...అందుకే జ్యోత్స్నలోని నిర్మలత్వానికీ, అందమైన స్త్రీలకూ అంత సామీప్యం...అయితే వెన్నెలకు సొగసు శకుంతల చేకూరుస్తుందో, వెన్నెల శకుంతలకు చేకూరుస్తుందో చెప్పలేను...

వెన్నెల కాంతి పులుముకుని ఆఖరికి మోడుకూడా ఆదోవిధమైన సొంపును పొందాయి... చెట్లనీడలు గంభీరంగా, విడుపై, బాటలమీద వింతనగిషీలు చెక్కుతున్నాయి. మిలమిలలాడే పచ్చని ఆకులుచూస్తుంటే కదల బుద్ధిగాదు... దాని రంగు అలేఖ్యంగా వున్నది... తెలుపు, నీలిమ కలిసివున్న రంగు అవధులు లేకుండా అనంతంగా ఆకాశమంతటా వ్యాపించివుంది. ఆ నిశ్చలత్వంలో నడుస్తూముందుకు సాగిపోతూవుంటే, పంచమస్వరంలో పాడే కోయిలకంఠం, సితార్ నుంచి వచ్చే మధురస్వరాలు





వొకదానిలోంచి వొకటి విడదీయ వీలులేకుండా సమ్మేళనమైనప్పుడు పుట్టిన గాన వాహినిలోంచి కదిలివచ్చే అలలమీదుగా పరవశత్వంతో, వూహాజగత్తులో తేలిపోయినట్లుగా వుంది... మనసు మాటిమాటికీ వెనక్కి అడుగులు వేస్తోంది... జీవితచరిత్ర పుటల్ని క్రమంతప్పించి గజిబిజిగా తిరగవేస్తోంది................

......నాకప్పుడు యెనిమిదేళ్ళుంటాయేమో... ఆఅమ్మాయి. పేరువూర్తిగా మరిచి పోయాను... "నువ్వెంత బాగున్నావ్?" అంటూ చిన్నారి చేతుల్లో నన్ను బంధించి, గిర్రున తిరిగేది ఆనందంతో. యెవరూ లేనప్పుడు జూసి...

పన్నెండేళ్ళప్పుడు......వొక్కన్నే మంచమ్మీద కూర్చుని చదువుకుంటో వుంటే, రుక్మిణి (ఆ అరవ అమ్మాయి పేరదే అని నమ్మకం) నన్నానుకుని కూచుని, కావాలని నామీద పడుతూ, కేరింతాలు కొట్టేది......లైటుకాంతిలో వొకో సమయాన ఆశతో, దీక్షతో, చూసేది నాముఖాన్ని...నాకర్థమయేలా గాదు......వొకటి రెండు సంవత్సరాది తర్వాత అనుకుంటాను నేను, యింకా యిద్దరు ముగ్గురు స్నేహితులు పోస్టుమాస్టరు యింటికివెళ్లే వాళ్లం...వాళ్ళ అబ్బాయికీ మాకు జోస్తీవుండటంవల్ల... అతడి అక్కయ్య బొద్దుగా వుండేది... చెప్పుకోదగిన అందంగాదు...స్నేహితులెవరూలేని సమయాన నాసరసనకూర్చుని "నువ్వెంత ముద్దొస్తావూ? నిన్ను చూస్తుంటే..." అంటూ కళ్ళతో కోరిక తెలియ పరుస్తూ బుగ్గలు స్పృశిస్తే, నాలో భయం, ఆనందం ముప్పిరిగొనేవి...

యెందు కిలాంటి విషయాలు అంతగా హృదయంలో నాటుకుని వుంటాయి? బాల్యంలోని విషయాలన్నీ జ్ఞాపకముండవు...కొన్నికొన్ని సంఘటనలుమాత్రం అలాగే నిలిచిపోతవి...ఐనా వీటన్నిటినీ మించినది శకుంతల స్మృతి...మనసు పదే అఘట్టానికి సంబంధించిన పుటల్నే తిరగవేస్తోంది.

శకుంతలకీ సంఘటనలు కొన్ని తెలియపరిచాను. అల్లరిపనిచేసిన కుర్రవాడిని మందలించే మేష్టారి ముఖవాలికలతో, "అమ్మదొంగా! గ్రంథసాంగుడివే! చాలా వుందే చరిత్ర! యివన్నీ బాల్యక్రీడలా?" అని తెల్లని సున్నితమైన వేళ్ళతో నా బుగ్గగిల్లి కిలకిలమని నవ్వేది...యెన్నడూ వాళ్ళమీద అసూయ ప్రకటించలేదు. నిజంగా దేవతే అనాలి. శకుంతల, నా మధ్యజరిగే ప్రేమకలాపాలు గ్రహించిన ఆవిడపిన్నమ్మ నన్ను పొందాలని చాలా ప్రయత్నించింది ... యింటి యజమానురాలి ద్వారా చూచాయగాకొంత వెలిబుచ్చింది. నేను యీసడించాను. పట్టలేక చివరి కెదటబడి అడిగిందిగూడాను. "మీకు శకుంతలే గావాలేం? ... నేను అక్కర్లేదా?" అని... నేను... "అవును తే!" అని నిరంగీకారం సూచించాను. యేవేవో సూటిపోటి మాటలన్నది. నే నాలకించ లేదు. అప్పటికీ ఆవిడ పట్టు వదల్లేదు. వొకరోజురాత్రి హఠాత్తుగా నారూములోకి వచ్చింది...నాకు యేమీ తోచలేదు...యింటావిడకూడా లేదు... యిక లొంగవలసిందేనా?...యెందుకంటే ఆసమయంలో యెవరూ తప్పించుకోలేరు. ఐతే తప్పించుకున్నాను. దేవతలా

ఆమెరావడంమూలాన. ఔను మరి తెలిసి తెలిసి యెవరూ ఊబిలోకి దిగరు ... ఆవిడకున్న సుఖవ్యాధులు !!! నేనూ, శకుంతల, యిద్దరం మంచమెక్క_వలిసేది.

యికమళ్ళీ ఆవిడ నాజోలికి రాలేదు. "బ్రతికాం దేవుడా!" అనుకొని సంతోషించాను ఆమె విరగడైందని...

పరీక్షలు దగ్గరకివస్తున్నయ్. లోలోన మనసులో వినవస్తున్నయ్ మందలింపులు ..."యీ ప్రణయం పరీక్ష కంతరాయమ"ని...సందిగ్ధమే ! యేమైనాసరే నని శకుంతల ప్రేమనుమాత్రం వొదలలేదు. అలాచేయడం నాశక్తి కతీతం...ఐనా రానేవచ్చింది. అవాంతరం ... శకుంతల వుంటున్న యింటివాళ్ళకు, శకుంతల తల్లికి పేచీవచ్చింది. నన్నూ, శకుంతలనూ వేరు పరచడానికే వచ్చింది ఆపేచీ ... యిల్లు వదిలారు వాళ్లు...శకుంతల యెంతబాధ పడిందో నానుంచి విడిపోవటానికి ... రాత్రీ, పగలు, మనసు మధన పడింది. శకుంతలకోసం ... ఆవిడచక్కలు, ఆవిడ తీయనిపలుకులు, వొక్క_టొక్క_టే జ్ఞాపకానికొచ్చి, హృదయాన్ని తీవ్రంగా గాయపరచేవి. యెంతమరచిపోదామన్నా నాకది అసంభవంగా తోచింది. కుమిలిపోయేవాణ్ణి ఆ వియోగబాధతో...పరీక్ష లెవరికెక్కా_వాలి నా శకుంతల నాదగ్గర లేనప్పుడు...? యెలావెళ్ళను వాళ్ళున్న యింటికి...? అభిమానాన్ని చంపుకొని, మనోవ్యధ భరించలేక చివరికివెళ్లాను...

అందరూ ముక్తసరిగా మాట్లాడేరు... ఆముఖభావం గోరుచుట్టుపై రోకటిపోటయింది. శకుంతల యేమని మాట్లాడగలదు? ...కళ్ళతో తనవ్యధనంతా వెళ్ళబోసింది. నేను వచ్చేస్తుంటే చెప్పింది రుద్ధకంఠంతో "యిక మనప్రేమను విచ్ఛిత్తే!...నన్ను మరిచిపో!" అని...నాకు దూరమైపోయింది...యెందుకుఅంటే చెప్పలేని కారణాలు.

యిక నాకాదేవత అలభ్యం...గతమంతా మరచిపోగలగడం సాధ్యమేనా? ...అందుకని ఆపూరు వెళ్ళినప్పుడల్లా నాకాళ్లు అప్రయత్నంగా అవీధిదారి తీస్తాయి...కళ్లు ఆతురతతో వెదుకుతాయి యే అనిర్వచనీయ సౌందర్యరాశి కోసమో...వృధా...యికవృధా!

మిత్రుడు రాజు అంటూంటాడు. "పోస్టాఫీసు వీధివేపు వెళ్తున్నావా?" అని నవ్వుతో...అతని కర్థమవుతుందా యిదంతా?...

పౌర్ణమివెళ్లిన రెండోరోజంటే అందుకేభయం. ఆప్రణయ స్మృతులన్నీ పొంగి వస్తాయి...నడుస్తున్నాను మౌనంగా... యెక్క_డికెళ్లానో వూహలేదు...నడుస్తున్నాను...అంతే...వుజ్వలంగా, మహోజ్వలంగా వెలిగేవెన్నెల...ఆద్యంతాలు లేని అపారమైన వెన్నెల ... దానిలో ఐక్యమవాలని నేనూ...

* * *





# సంసారము..సెక్స్

ఆ ధా రం:

**మేరీ కార్మెకెల్ స్టూప్సు**

ర చ న:

**"భరణి"**

ఇదేకాకుండా, పురుషుని స్ఖలనములోనుండి, స్త్రీ తీసుకునే రసాయినాలు ఆమెకు లేకుండా పోతాయి. ఇవి స్త్రీ శరీరాన్ని అంతా కదలికచేసేంత శక్తిగలవి. ఇందులో వున్న రసాయినాలు ఆమెశరీరాన్ని అంతటా పాకేవిగా వుంటాయని శాస్త్రజ్ఞులు ఋజువుచేసేరు.

ఈ విధమైన రతి (Coitus Interruptus) పురుషునికి హానికల్గిస్తుందన్న బాధ ఉంది. అది అనుకున్నంత హాని కల్గించకపోయినా, కొంతమందిలో అది నిర్వీర్యతకి, నపుంసకత్వానికి దారి తీస్తుందన్న ఆలోచన ఉంది. సంతానం కోరకు భయపడేవాడు, అంక్షల్ని అమలుజరుపుకోలేక బాధపడేవాడు, పూర్ణతృప్తి కలిగేందుకు దిన్నిసహాయకారిగా ఉంచుకోలేనివాడు, దీన్ని ఆచరణలో పెట్టడం తెలివి తక్కువ. ఆచరణ అయినా నియమంగా, మితంగా ఉండాలికాని, నిరంతరమూ అయితే నపుంసకుడే అవడానికి దారితీస్తుంది.

"మనస్సు కేంద్రీకత లేనిదే, ఏ విధమైన రతికేళిలోను ఆనందం, తృప్తిలేదు అని మరువకూడదు. ఈ భౌతికంగా ఉబికే మానసిక కోర్కె_లు, క్షణిక ఉన్మత్తత అంక్షలోనే పూర్ణసుఖం పొందుతాయి" అని డాక్టరు శాల్బీ అన్నాడు.

"సంసారంలో జీవితాంతం ప్రవేశించినపుడు స్త్రీ పురుషులు ఒకరినొకరు విపులంగా సెక్సు, సంబంధంగా నిర్ణయానికి రావడం ముఖ్యం. దానివల్లనే విముఖత, బాధ అన్నది నివారణ అవుతాయి జీవితంలో" అని ఫోరల్ చెప్పేడు.

ఇవి రెండూకూడా స్త్రీ పురుషులకు వేదవాక్యాలే అనవచ్చు. ఈవిషయాల్లో సిగ్గు న్యూనత పడవలసింది ఏమీలేదేమో! వివాహం అయిన తర్వాత ముక్కుకు సూటిగా చెప్పుకోవడంలో చాలా విచ్ఛేదాలు తగ్గించుకోవచ్చు. దీనివలన ఎడ పెడలుతగ్గి, పిల్లల విషయంలో ఓనిర్ణయానికికూడా రావటానికి ఉపకరిస్తుంది.

మానవుల్లో అనేక విధాలైన ప్రకృతి కలవారు ఉన్నారు. సెక్సు సంబంధంలో ఒక్కొక్కరికి వారి వారి దృక్పథం వుంటుంది. సంసారంలో ప్రవేశించిన తర్వాత ఆదర్శం అయేందుకు, స్త్రీ పురుషుని, పురుషుడు స్త్రీని కనిపెట్టడం, తెచ్చుకోవడంలో తప్పులేదు. అది వారి ఆనందంకోరికే.

సెంట్ పాల్ అన్నట్లుగా..."ప్రేమఅన్నది ప్రియురాలికిహానిచెయ్యదేమో!"

# "నిద్ర"

జీవితంలో నిద్రంత సుఖమైనది మరొకటి లేదేమో. నిద్రలేక పోవడంఅన్నది మానవులు ప్రకృతి సిద్ధాంతాలను ఉల్లఘించడంవల్లో, నిత్యజీవితంలో వచ్చే కల్లోలాలవల్లో కలుగుతుంది. దీన్నిగురించి చాలామంది శాస్త్రజ్ఞులు పరిశోధన చేశారు. అయినా సృష్టికార్యం, నిద్ర వీట్లకి ఉన్న సంబంధం ఏమిటిఅన్నది, చాలాతక్కువగా పరిశీలించ బడింది.

ఏ మనుష్యుడైనా తనకోర్కెలు విస్తరించి, అవి తృప్తి పడకుండా, నిరంతరం బాధపెట్టేటట్లు ఉంటే, అతను విశ్రాంతి, నిద్రలేకుండా ఉండడం కలదు. అది స్త్రీ సంబంధమే అయితే, ప్రశాంతత లేకుండా, చిరాకుగా వుండడం సహజం.

సృష్టికార్యం సంపూర్ణతృప్తిలో ఆఖరవగానే, పురుషుని శరీరం, నరాలు తృప్తిపడి, వెంటనే నిద్రపోయేట్టుగా చేస్తుంది. అతను చిన్నపిల్లవానిలా ప్రశాంతంగా నిద్రపోతాడు. జీవితంలో వచ్చిన దుఃఖం, విచారం, కష్టం, సుఖం అన్నీకూడా మైమరచి పోతాడు. ఈనిద్ర ఒక్క అలసిపోయిన శరీరానికి, తిరిగి బలాన్ని కల్గ చేయడమే కాకుండా, పురుషుడు మేలుకొన్నతర్వాత, శరీరం అంతా నూత్న శక్తులచే, ఆహ్లాదంగా, తేలిగ్గా వుందన్న భావనకల్గ చేస్తుంది.

స్త్రీకూడా తృప్తిచెందితే, ఆమె పురుషునిలాగే గాఢనిద్ర పొందుతుంది. ఇప్పటి పరిస్థితులుచూస్తే, చాలభాగం స్త్రీలు నిద్రరాకనే బాధపడుతున్నారు అనడం అతిశయోక్తి కాదేమో! పక్కగా పురుషుడు తన మైకంలో నిద్రపోతుంటేచూస్తూ, అతని చర్యలకు తాము బాధపడుతూ, మెలకువగా వుంటారు. అతను తనస్వర్గంలో వీరిసంగతే మర్చిపోతాడు, తన ఆంక్షల్లో ఆమెకుకూడా పాలువుందన్న భావనలేక.

"చాలమంది వివాహమైన స్త్రీలు నాతో ఇలా అన్నారు; 'సృష్టికార్యం అయినతర్వాత, మాకు అశాంతికల్గుతుంది. దానివల్ల కొన్ని ఘంటలో, రాత్రంతానో బాధపడుతూనే వుంటాం' ఇది నిజంగా పురుషుడు, ఆమెకు తృప్తి అయ్యేవరకూ





ఉండలేక పోవడం వల్లనే జరుగుతోంది. దీనివల్లనే నిద్రలేమి కల్గుతోంది. దాంతో నరాల నిస్సత్తువ కల్గుతోంది." అని స్టాప్సు వ్రాసింది.

నిజంగా నిద్రఅనేది చాలా విచిత్రశక్తి. అదిరావడం, రాకపోవడంకూడా చిత్రంగానే వుంటాయి. లేమి అన్నది భార్యాభర్తల్లో ఓవిధమైన అన్యోన్యత లేక పోవడంవల్లే వొస్తుంది. అల్లా అని స్త్రీలు నిద్రపోరు అనికాదు. వారు బాగానే, ఈరతిలేకుండానే నిద్రపోగలరు. చాలసార్లు, ఈరతికార్యం సగంలోనే పురుషుడు పూర్తిచెయ్యడంవల్ల జరుగుతోంది అని తెలుస్తుంది.

యువతుల్లో, ఈలేమి అన్నది చాలాతక్కువ—ఎందుకనంటే సృష్టికార్యం అన్న అసంతృప్తిలో ఉండరు కనుక. అయితే వీళ్ళల్లో ప్రియులు ఉన్నవారు లేక పోలేరు. వాళ్ళుదీనికి గురి అవడం, ఆ కలయిక పొందలేక, ప్రియుని ఎడల ఉన్న మోహంవల్లనే నిద్రరాక బాధపడతారు. సంసార స్త్రీ భర్తఎదురుగావున్నా యువతిలా కదలించబడదు; దానికికారణం తృప్తి అసంతృప్తి సృష్టికార్యంమీద ఆధారపడి వుంటుంది కనుక.

ఇలా మేలుకొనివున్న రాత్రులలో పక్కనే గాఢనిద్రలోవున్న భర్తని చూస్తూ సింహావలోకనం చేసుకుంటుంది. స్త్రీ తన జీవితంలోని మధురతలు ఆమెకి శాంతినియ్యలేవు. రతివల్ల ఆనందం ఉత్సాహం నిద్రకూడా తన భర్తవే కాని తనకు లేవుఅని వూహిస్తుంది. తను యంత్రంగా సౌఖ్యంకోరకు ఉపయోగింప బడుతున్నది అనుకుని చింతించి తన అసహాయత తనలోనే అనుకుంటుంది.

కొంతమంది హృదయాల్లోని కోర్కెలు, ఆశలు, మనసారా మాట్లాడాలి భర్తతో అనుకునేవారు ఉన్నారు. కాని భర్త చూపించే అనాదరణకు క్షణంక్రింద చూపిన మోహానికీ ప్రస్తుతధోరణికీ తేడాచూస్తూనే విలపిస్తున్నారు ఎంత నీచంగా పురుషుడు తన నుపయోగించుకుంటున్నాడో అని; వివాహము దాని పవిత్రతకు తన పశువాంఛ తృప్తిఅయిన తర్వాత ఎంతవిముఖత చూపుతున్నాడో అని ద్వేషించడం మొదలు పెడతారు. దీనివల్ల కోపం ద్వేషం రగులుకొని మానసికంగా పాడైపోవడం జరుగుతోంది.

ఇటే సంవత్సరాలు గడిచేసరికి ఆమె ఆరోగ్యంచెడి, బలహీనం నరాలనిస్సత్తువల్లో భర్తనే దూరంగా వుంచుతుంది. ఆమె స్వతంత్ర విచారణలేకుండా, ప్రతిదానికీ భర్తనే దూషిస్తూ అతనిమీద నిందను మోపుతుంది. ఇది భర్త భౌతికధర్మాలను గుర్తించలేకనే అవవచ్చు.

అతను కామతృప్తిపొందటం, నిద్రలో కొంతబలాన్ని సంపాదించడంతో ఆమె దృక్పథంలో దేన్నీ పరీక్షగా చూసి గ్రహించటం ఉండదు. ఆమె సౌఖ్యాల్నికూడా ఆలోచించదు. మొదట్లో ఆమెచూపే విముఖత అర్థంకాక, నరాలనిస్సత్తువ, అని బలానికి, రక్తం బాగా పట్టేందుకు మందులు ఇవ్వబోతాడు.

అతనే విద్యాధికుడు అయి ఆలోచిస్తే, తప్పు తెలిసి, ముందు జాగ్రత్తపడ్డం జరుగుతుంది. దాంతో అయినా పూర్తిగా మార్చరాదు. స్వదృష్టిలోనే ఇద్దరూ కలసే రతి సమయాల్ని తనకు తప్పదనే దృష్టిలో ఒక మితపగచడంలో వూహకుంటాడు. నిజానికి అతని రతిసమయాలు ఆమెతో కలియనే కలియవు. దీంతో పరిస్థితులు విషమిస్తాయి. అతను వేరువేరు పక్కలు అమర్చడంతో, సంసారంలో కావలసిన ప్రియ లాలింపులు జరగవు. అది ముఖ్యంఅని గుర్తించడు. దాంతో ఏదో చేసేము సుఖంకోసం అనుకొని ఇద్దర్నీ మరింతదూరంగా చెయ్యడంతో పూర్తి అవుతుంది.

"శరీరంలో ఉన్న ఇతరఅవయవాలకు రతిక్రియకు చాలదగ్గరసంబంధం వుంది" మర్మావయవాలు బహిర్గతం చేసేరసాయిన ద్రవ్యాలవల్ల, ఆఇతర అవయవాలకు బలం చేకూరుతోంది. స్రవించే ద్రవాలు బహిర్గతంకాకుండా కొన్ని అంతర్గతంగానే ఉంటాయి. అవి రక్తంలోకి పీల్చబడి శరీరావయవాలకు బలం పోస్తూ వుంటాయి. ఇటువంటి వాటినే 'హార్మోన్సు' (Hormones) అని స్టార్లింగు అన్నాడు. ఇవి చేసే పనులే చాలావిచిత్రంగావుంటాయి. సృష్టిక్రియకోర్కె కలిగినప్పుడు మెదడులోఉన్న 'థైరాయిడ్ గ్లాండ్' (Thyroid gland) ఉబకడం, గర్భంలో శిశువు వున్నప్పుడు రొమ్ముల్లోకి పాలు వచ్చేట్లు చేయడం ఉదాహరణలు.

ప్రతి యువతీ, యువకుడుకూడా సృష్టికార్యపు రసాయిన ద్రవ్యాలవల్ల వెనువెంటనే ఇతర అవయవాలకు, శరీరంలో మారుమూలవున్న అవయవాలకు ఉత్తేజం పోయడం జరుగుతోందని గుర్తించాలి.

"సృష్టికార్య సమయంలో స్త్రీ బహిర్గతంగా ద్రవాన్ని విడుస్తుంది; అది శోణితము (mncus) ఇంతవరకూ, యోనిలో ఏఇతర రసాయినాలు విడవబడుతున్నాయో శాస్త్రజ్ఞులకి తెలియకపోయినా, రతివల్ల మానసికంగా. భౌతికంగాతృప్తి ఆనందం రగుల్తుతోందనితెలుస్తోంది. పురుషుడు బాహిర్గతంగా అంతర్గతంగా కూడా రసాయిన గ్రంథులవల్ల, ద్రవాన్ని వొదులుతాడు. ఈ బాహిర్గత అన్నది, కోర్కె రేకెత్తినపుడే వస్తుంది. అంతర్గతంగా ఉన్నవి అనేకరకాలుగా ఉండి శరీరాన్ని వివిధవిభాల్లో సంతృప్తి నివ్వడానికి ప్రయత్నిస్తాయి. స్త్రీలో పురుషునివలె, బహిర్గత గ్రంథులువున్నాయి. ఆ మెలోకూడా ఈఅంతర్గతగ్రంథులు, పూర్ణరతి (Orgasm) వస్తేనేకాని పైకి ద్రవస్రావము చెయ్యలేవు. అందుకే ఆ మెను రేకెత్తించుట అన్నది పెట్టినారు." స్టూప్సు వ్రాసింది.

మనం చాలా సన్నివేశాలు చూచేము. స్త్రీలు, ఇటువంటి తృప్తిలేకుండానే పిల్లల్ని కని, నరాల బలహీనతల్లో బాధపడడం, నీరసంగా, ఎప్పుడూ ఆరోగ్యంలేక, ఎదుంకాఅన్నట్లు జీవించడం, నిద్రలేమిఅన్నది అందరిలోనూ అలవాటైన ముక్కగా తయారైంది. [ఇంకా వుంది.]



జ్ఞాపకం ఉంచుకోండి
సెప్టెంబర్ 15-వ తారీకు

# అభిసారిక

మొదటి సప్లిమెంట్ సంచిక
వెలువడుతుంది
★
ఆకర్షణీయమైన ముఖచిత్రం 32 పేజీలు.

వెల 4 అణాలే!
★
పాఠకుల ప్రశ్నలెన్నిటికో సచిత్రంగా జవాబులు. ఎందరి అనుభవాలో ఇందులో ఇముడ్చబడినవి.
★
నేడే మీ ప్రతికై ఆర్డరు చేయుండి. విడికాపీకి 4 అణాల స్టాంపులు పంపుచేయాలి. ఏజెంట్లు ఇప్పుడే తమకు కావలసిన కాపీలకు ఆర్డరు చేస్తూ పైకం పంపాలి.

చందాదార్లకు యీ సప్లిమెంట్ ఉచితం

సంవత్సర చందా రూ **5-8-0**

6 నెలలకు „ రూ **3-0-0**

లేనిచోట్ల వెంటనే డిపాజిట్ కట్టగల సమర్థులైన ఏజెంట్లు కావాలి!
★
వివరాలకు ; అభిసారిక కార్యాలయం, తెనాలి.

ప్రతి యువతీ, యువకుడూ చదువవలసిన పుస్తకం

హేవలాక్ ఎల్లీస్ రచన ★ 'క్రాంతినాథ్' అనువాదం

# "సిగ్గు"

మనం ఎందుకు సిగ్గుపడాలి? సిగ్గువల్ల కలిగే మంచిచెడ్డలేమిటి? శారీరకంగానూ, మానసికంగానూ కలిగే పరిణామాలేమిటి? నాగరికతకూ, సిగ్గుకూ సంబంధం వుందా? స్త్రీలు ఎక్కువ సిగ్గును ఎందుకు కనబరచాలి?

యింకా యిలాటి లక్ష ప్రశ్నలకు జవాబులు యీ పుస్తకంలో వున్నవి. నేడే మీ ప్రతికై త్వరపడండి.

**విడి ప్రతి ఒక రూపాయి మాత్రమే!**

**'అభిసారిక' ఏజెంట్లదగ్గర దొరుకుతవి. లేదా నేడే ఆర్డరుచేయండి.**

★

## 'అభిసారిక' కార్యాలయం, తెనాలి



అన్ని విధములైన స్త్రీ పురుష

సెక్సులోపాలకు

సెగ సవాయి...కు

శుక్లనష్టము

హస్తప్రయోగము

స్త్రీల ప్రత్యేక వ్యాధులకు

రెజువినేషన్

పెంద్దలైనవాటికి

**'మెడికో' మచిలీపట్నం**

ఉత్తరాలు రహస్యంగా ఉంచబడును.



బవర్ యాంప్లిఫయర్,

బవర్ స్పీకరు,

స్టెప్ డౌన్ ట్రాన్సుఫార్మర్,

అండ్ డి. సి. ఫాన్లు,

డ్రామాకర్టెన్లు, సైడింగులు

మొదలగు సామానులు

అమ్మకమునకు

సిద్ధముగా ఉన్నవి,

వివరములకు :

**రత్నా టాకీస్, తెనాలి**



Edited and Published by Dhanikonda Hanumantha Rao at Abhisarika Office Tenali, & Printed by *him* at Nalanda Press, Tenali